10-07Pg1exHMNWJQE_10-07Pg1exHMNWJQE.qxd 09/Jul/26 11:31 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-7-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 160 పేజీలు: 12 వెల: 6.50

**ఆ ఉత్పత్తులకు సుంకాల్లేవ్**
మోడీ పర్యటనకు ముందు న్యూజిలాండ్ ప్రకటన 9లో

**ఖమేనీకి జన నీరాజనం**
అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

# భారత్-ఆస్ట్రేలియా స్నేహానికి భారతీయ సమాజమే బలమైన స్తంభం

- 'మెల్‌బోర్న్ మీట్స్ మోడీ'లో ప్రధాని మోడీ
- ఇరు దేశాల సంబంధాలను క్రికెట్‌తో పోలిక
- వన్డే మ్యాచ్‌లా సమావేశాల అజెండా
- టి20లా ఇండియా-ఆసీస్ నిర్ణయాలు
- టెస్ట్ మ్యాచ్‌లా ఇరుదేశాల భాగస్వామ్యం
- భారతీయ మిత్రుడు అల్బనీస్ అంటూ ప్రశంసలు
- ఆస్ట్రేలియా ప్రధానితో మోడీ ద్వైపాక్షిక చర్చలు
- అణు ఇంధనం నుంచి రక్షణ వరకు కీలక ఒప్పందాలు
- భారత్‌కు యురేనియం సరఫరాకు మార్గం సుగమం
- స్వదేశానికి చేరిన మూడు ప్రాచీన పురావస్తువులు


'మెల్‌బోర్న్ మీట్స్ మోడీ'లో ప్రవాసభారతీయులకు ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ అభివాదం

**మెల్‌బోర్న్, జులై 9:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మెల్‌బోర్న్‌లో అఖండ స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోడీ' కార్యక్రమంలో ప్రధాని మోడీ భారత్- ఆస్ట్రేలియా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాలోని భారతీయ సమాజం రెండు దేశాల మధ్య స్నేహ బంధానికి ముఖ్యమైన శక్తిగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. భారత్- ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు కేవలం ప్రభుత్వాల మధ్యమాత్రమే కాకుండా ప్రజల మధ్య అనుబంధంతో మరింత బలపడుతున్నాయని మోడీ వ్యాఖ్యలు స్పష్టం చేశాయి.

మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 30 వేల మంది హాజరయ్యారు. ప్రవాస భారతీయుల ఉత్సాహం, మద్దతు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాని మోడీ తన ప్రసంగంలో భారతీయ సమాజాన్ని భారత్-ఆస్ట్రేలియా స్నేహానికి 'బలమైన స్తంభాలలో ఒకటి'గా అభివర్ణించారు. 'మెల్‌బోర్న్‌లోని భారతీయ సమాజం మధ్య ఉండటం ఎంతో ఉత్సాహంగా ఉంది. వారి శక్తి, ఉత్సాహం సాటిలేనివి. వారు భారత్‌ఆస్ట్రేలియా స్నేహానికి కీలకమైన బలమైన స్తంభాలు' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రసంగంలో ప్రధాని మోడీ క్రికెట్‌ను కూడా ప్రస్తావిస్తూ భారత్- ఆస్ట్రేలియా సంబంధాలను క్రీడతో పోల్చారు. మెల్‌బోర్న్‌వంటి క్రీడానగరంలో క్రికెట్ గురించి మాట్లాడకుండా ఉండటం సాధ్యంకాదని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. క్రికెట్ రెండు దేశాల మధ్య ఒక 'దౌత్య భాష'గా మారిందని చెప్పారు. భారత్- ఆస్ట్రేలియా భాగస్వామ్యాన్ని క్రికెట్ ఫార్మాట్లతో పోల్చిన ప్రధాని, 'మన సమావేశాల అజెండా వన్డే మ్యాచ్‌లా స్పష్టంగా ఉంటుంది. నిర్ణయాలు టి20లా వేగంగా ఉంటాయి. మన భాగస్వామ్యం టెస్ట్ మ్యాచ్‌లా దీర్ఘకాలికంగా, బలంగా ఉంటుంది' అని అన్నారు. ఈ వ్యాఖ్యలకు ప్రేక్షకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. భారత్- ఆస్ట్రేలియా సంబంధాలు గత కొన్నేళ్లలో మరింత బలపడుతున్నాయని ప్రధానమంత్రి >>2

# ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

- 2027 మార్చికి 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు
- వైసిపి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నల్లచట్టమే
- పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫొటోల పిచ్చిని రాజముద్రతో తుడిచేశాం
- పురాణాల్ని దూషించి, పాకిస్తాన్‌ను సమర్ధించిన రావణ్‌కు వైసిపి ఆర్థిక సాయం
- ఓట్ల కోసం తండ్రి సమాధికి పూజలు చేస్తూ, బతికి ఉన్న తల్లికి ఆస్తి ఇవ్వక క్షోభ పెడుతున్నారు
- బనగానపల్లె సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు


గురువారం బనగానపల్లె ప్రజా వేదికలో పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి జనార్దన్ రెడ్డి

**నంద్యాల, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సిఎం స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ "గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలి అయ్యాయి. నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కిందచేర్చారు. వివాదాలుసృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్ల చట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జటిలం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశాం. భూ వివాదాల పరిష్కారానికి ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. గత పాలకులు ప్రజల భూమిపత్రాలపైన, సర్వేరాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు. ఆ ఫోటోల పిచ్చిని తుడిచేసేందుకు రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నాం. కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేస్తాం. ఎపిని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. ఆటో >>2


సౌత్ కొరియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

# నాలెడ్జ్ ఎకానమీగా ఎపి

## దక్షిణ కొరియా సహకారమందించాలి

- 10జిడబ్ల్యు డేటా సెంటర్ మౌలిక సదుపాయాల్లో భాగస్వామ్యం వహించండి
- స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చేయూత అందించండి
- యువతను ఫ్యూచర్ స్కిల్ వర్క్ ఫోర్స్‌గా మార్చేందుకు సహకరించండి
- సౌత్ కొరియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఉప మంత్రి కామ్చాన్ కాంగ్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు సౌత్‌కొరియా సహకారంఅందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. గురువారంఆయన దక్షిణ కొరియాలో ఐదవ రోజు పర్యటనలో భాగంగా సౌత్ కొరియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఉప మంత్రి కామ్చాన్ కాంగ్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ యువతను భవిష్యత్తుకు సిద్ధమయ్యే డీప్ టెక్ వర్క్‌ఫోర్స్‌గా తయారుచేయడానికి కొరియా విశ్వవిద్యాలయాలు సహకారం అందించాలనికోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 2029నాటికి 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యానికి మద్దతుగా ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, పాదరక్షల >>2

# హస్త కళాకారులకు ఆరోగ్య పరీక్షలు



- సంప్రదాయ కళాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- కళను కాపాడాలంటే ముందు కళాకారుడిని కాపాడాలి
- 'ఎక్స్' వేదికగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సంప్రదాయ కళలను పరిరక్షించడం అంటే వాటిని ప్రోత్సహించడం మాత్రమే కాదని, వాటిని జీవనాధారంగా చేసుకున్న కళాకారుల ఆరోగ్యం, సంక్షేమాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. హస్త కళాకారులకు తానిచ్చిన వాగ్దానాన్ని అనుసరించి క్షేత్రస్థాయిలో కళాకారుల కోసం ఆరోగ్య శిబిరాల నిర్వహణ ప్రారంభించినట్లు వివరించారు. ఇటీవల విజయవాడలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో మాట్లాడిన సమయంలో వారు ఎదుర్కొంటున్న వృత్తి సంబంధిత ఆరోగ్య సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. గురువారం 'ఎక్స్' వేదికగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. హస్తకళా మహోత్సవం సందర్భంగా హస్తకళాకారులు, చేనేత కార్మికులతో ఆత్మీయంగా మమేకమయ్యే అవకాశం లభించిందన్నారు. వారి అసాధారణనైపుణ్యం, అపారమైన ఓర్పు, వృత్తి పట్ల ఉన్న అంకితభావం ఎంతో ఆకట్టుకు >>2

**నేడు ముంబయికి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్** 2లో



# గోదావరి పరవళ్లు

- పోశమ్మ తల్లి గర్భ గుడిని తాకిన వరద నీరు
- దర్శనాలు తాత్కాలికంగా నిలుపుదల

**దేవీపట్నం జులై 9 ప్రభాత వార్త:** గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షలకు గోదావరి నదిలోకి వరద నీరు వచ్చి చేరటంతో గొందూరు గండి పోశమ్మ ఆలయం వద్ద క్రమేపి వరద నీటి మట్టం పెరుగుతూ వస్తుంది. నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆలయ ప్రాంగణంలోనికి భారీగా వరద నీరు చేరింది. ఇదిలా ఉంటే ఇంకా గోదావరి పెరగవచ్చు అని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. గతంలో ఆలయ శిఖరాలను వరద నీరు తాకిన వైనాలు ఉన్నాయి. భక్తుల రక్షణ, భద్రత దృష్యా అమ్మవారి దర్శనాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది వరద ఉధృతి తగ్గి, నీరు పూర్తిగా తగ్గుముఖం పట్టిన తర్వాతే తిరిగి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఆలయ వర్గాలు స్పష్టం చేశాయి. దర్శనాలు పునఃప్రారంభమయ్యే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఆలయ వర్గాలు తెలిపాయి. అప్పటివరకు భక్తులెవరూ పోశమ్మ తల్లి ఆలయానికి రావద్దని ఆలయ చైర్మన్ ఎమ్. శ్రీనివాస రెడ్డి, మరియు కార్యనిర్వాహణాధికారి ఉమ్మడి ప్రకటనలో భక్తులకు సూచించారు.

ప్రస్తుతం గోదావరి నది ప్రమాదకర స్థాయిల్లో, అతి వేగంగా ప్రవహిస్తోంది. కావున స్థానికులు, భక్తులు, పర్యాటకులు ఎవరూ కూడా గోదావరి నది ఒడ్డుకు గానీ, నది పరివాహక ప్రాంతాల్లోకి గానీ వెళ్లకూడదని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా నది వద్ద నిలబడి ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు దిగడం వంటి పనులు ప్రాణాంతకమని. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని ఆలయ కమిటీ కోరింది.

**నిధులు మంజూరు అయినా నీళ్ల పాలేనా?**

పోలవరం నిర్వాసితులు గ్రామాలు ఖాళీ చేసి దాదాపు ఐదేళ్లు కావస్తుంది. అప్పటి నుంచి ఏటా గోదావరి కి వరద వస్తే తల్లి పోశమ్మ నీట మునగవల్సిందే. భక్తులు మొర విన్న ప్రభుత్వంలో పెద్దలు అమ్మవారి ఆలయ పునః నిర్మాణానికి రూ 207కోట్లు రూపాయలు మంజూరు చేస్తూ ప్రకటన కూడా చేశారు. టెండర్లో జాప్యమో గోదావరికి వరదలు సంభవిస్తే పనులకు ఆటంకం ఏర్పడుతుందని భావించారో ఆలయ నిర్మాణం కాస్త ప్రతిపాదన లోనే ఆగిపోయింది.

గిరిజనుల ఆడపడుచు గా ప్రసిద్ధి చెందిన పోశమ్మ ఆలయం పునః నిర్మాణం పై ఆలస్యం జరగటం పై గిరిజనులు మండి పడుతున్నారు. నిధులు మంజూరు అయి నాలుగు నెలలు కావస్తున్నా భక్తుల్లో పలు విమర్శలు వస్తున్నాయి. త్వరితగతిన ఆలయ పునః నిర్మాణం >>2




**షుగర్ పేషెంట్లకు శుభవార్త**

# 'అవిక్లీ' వచ్చేసింది

- వారానికో ఇంజెక్షన్ తీసుకుంటే చాలు
- భారత్ మార్కెట్‌ల్లోకి మెడిసిన్ విడుదల

**కొపెన్ హ్యాగన్,జులై 9:** మధుమేహం చికిత్సలో కీలక ముందడుగు పడింది. ప్రపంచంలోనే వారానికి ఒక్కసారి తీసుకునే బేసల్ ఇన్సులిన్‌ను భారత్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. డెన్మార్క్‌కు చెందిన ఔషధ సంస్థ నోవో నార్డిస్క్ 'అవిక్లీ' పేరుతో ఈ ఇన్సులిన్‌ను విడుదల చేసింది. టైప్1, టైప్2 మధుమేహంతో బాధపడే వారికి ఇది ఉపయోగపడనుంది. సాధారణంగా ఇన్సులిన్ తీసుకునే రోగులు రోజూ ఒకసారి లేదా అంతకంటే ఎక్కువసార్లు ఇంజెక్షన్ తీసుకోవాల్సి వస్తుంది. కొత్తగా వచ్చిన అవిక్లీతో వారానికి ఒక్కసారి ఇంజెక్షన్ తీసుకుంటే సరిపోతుంది. దీంతో ఏడాదికి 365 ఇంజెక్షన్ల స్థానంలో కేవలం >>2


గురువారం ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై నిర్వహించిన సెమినార్‌లో ప్రసంగిస్తున్న మంత్రి నాదెండ్ల

# రైతుల సమస్యలన్నీ ప్రణాళికతో పరిష్కరిస్తున్నాం

- రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు
- ఈ ఖరీఫ్ నుంచి పిపి బ్యాగుల వాడకం
- 48 గంటల్లోగా ధాన్యం రవాణా సొమ్ము జమ
- ఎపి పౌర సరఫరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం
- 10 శాతం నూకల బియ్యం దేశ వ్యాప్తంగా ప్రజాపంపిణీలో అమలుకు కేంద్రం సన్నద్ధం
- మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే యేడాదిలో ఖరీఫ్, రబీలో కలిపి రికార్డు స్థాయిలో 74 లక్షల మెటల్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11.50లక్షల రైతుల వద్ద నుంచి ఈ ధాన్యాన్ని విజయవంతంగా కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొన్న డబ్బులను 24 గంటల్లోపే రైతుల ఖాతాలో జమ చేశామని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు గోతాల సమస్య తీర్చేలా సరికొత్త సంస్కరణలు తీసుకువస్తామన్నారు. అలాగే ఎల్‌నినో ప్రభావంపై ఈ నెలాఖరుకు అంచనా వస్తుందని, దాని అనుగుణంగా తదుపరి ప్రణాళికలు సిద్ధం చేస్తామని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల >>2

# సుప్రీం చెంతకు సాయికృష్ణ కేసు

- సిఐ నాగరాజు కస్టడీలో షరతులు తొలగించాలని సిట్ పిటిషన్

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో నిందితుడు సస్పెండయిన సిఐ నాగరాజు కస్టడీలో షరతుల అంశంపై సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కృష్ణలంక సిఐ నాగరాజును ఇప్పటికే సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపిన ఎపి ప్రభుత్వం నియమించిన సిట్‌కు ఆయన కస్టడీ విషయంలో మాత్రం హైకోర్టులో అనుకున్న రీతిలో తీర్పు రాలేదు. నాగ >>2

# 'పవర్'లో రాజీలేదు

- నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి
- ఎల్ నినోతో తగ్గనున్న జలవిద్యుత్ ఉత్పత్తి
- పటిష్టంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్వహించాలి
- అధికారులకు ఇంధనశాఖ స్పెషల్ సిఎస్ విజయానంద్

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా తీర్చడంతో పాటు, ఆలస్యమైన నైరుతి రుతుపవనాలు, సాధారణం కంటే గణనీయంగా తక్కువగా నమోదైన వర్షపాతం నేపథ్యంలో వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యుత్ సంస్థలను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యతఅని విజయానంద్ పునరుద్ఘాటించారు. సమర్థవంతమైన వనరుల నిర్వహణ, అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గరిష్ఠంగా వినియోగించడం, >>2

10-07pg2exHMNWJQE_10-07pg2exHMNWJQE.qxd 09/Jul/26 11:25 PM Page 1





వెనెజులాలోని లాగ్వైరాలో అమెరికా మానవతా సహాయాన్ని అందుకుంటున్న భూకంప బాధితులు

# ప్రణాళికతో పరిష్కరిస్తున్నాం

>> ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తవడంపై పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు, రైస్ మిల్లర్లతో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో వినూత్న సంస్కరణలను అమలు చేసిందన్నారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తోందని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలోనే అత్యుత్తమ ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో అధికారులు బాగా పని చేశారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలో 74 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిందని వివరించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులు 24 గంటల్లోనే చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్న భోజన పథకానికి నాణ్యమైన బీపీటీ బియ్యం అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న 10 శాతం బ్రోకెన్ రైస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ప్రతి ధాన్యం బస్తాకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి,ట్రాక్,ట్రేస్ విధానం ద్వారా రైతు నుంచి ఫెయిర్ ప్రైస్ షాప్ వరకు పూర్తి వివరాలు తెలుసుకునే వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. వాట్సాప్ ద్వారా రైతులు ధాన్యం విక్రయించుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు.గన్నీ బ్యాగులు, గోదాములు, రవాణా, తేమ శాతం వంటి అంశాల్లో పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకున్నామని నాదెండ్ల తెలిపారు. రవాణా జాప్యాన్ని నివారించేందుకు ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులను కూడా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లు, స్కానర్లతో లారీల కదలికలను పర్యవేక్షించే వ్యవస్థ అమలు చేస్తున్నామని చెప్పారు. తేమ కొలిచే మాయిశ్చర్ మీటర్లు అన్ని చోట్లా ఒకే కంపెనీ, ఒకే మోడల్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ సీజన్‌లో వరి ఉత్పత్తి సుమారు 15 శాతం తగ్గే అవకాశం ఉందని ప్రాథమిక అంచనాలు ఉన్నాయన్నారు. రైతులకు ముందస్తు అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు అందించి సమస్యలను అధిగమించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

**దేశం మెచ్చిన సంస్కరణలు**

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. కేంద్ర ప్రభుత్వం సైతం రాష్ట్ర సంస్కరణలను అభినందించి దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు నిర్ణయించడం మనం సాధించిన అతి పెద్ద విజయం. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు అందించే బియ్యం(పీడీఎస్) లో 10 శాతం మాత్రమే నూకలు (బ్రోకెన్ రైస్) వచ్చేలా, బియ్యం నాణ్యంగా ఉండేలా రాష్ట్రం తీసుకున్న నిర్ణయం కేంద్రాన్ని ఆకర్షించింది. దీనివల్ల ప్రజా పంపిణీలో అందిస్తున్న బియ్యం నాణ్యత పెరిగి, వాడకం అధికం అవుతుంది. గతంలో 25 శాతం నూకలు వచ్చే బియ్యం పంపిణీ జరిగేది. దీంతో విరిగిపోయిన బియ్యం ప్రజలు తినేందుకు, తీసుకునేందుకు ఇష్టపడేవారు కాదు. ఫలితంగా బియ్యం పక్కదారి పట్టేవి. అయితే రాష్ట్రంలో తీసుకొచ్చిన 10 శాతం నూకలు ఉండే బియ్యం విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇటీవల కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అడిగిన వెంటనే కేంద్రం అందిస్తున్న సాయం కూడా పౌర సరఫరాల శాఖ సేవలను మరింత మెరుగుపరుస్తోందన్నారు.

# 'పవర్'లో రాజీలేదు

>> థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్వహణను పటిష్ఠంగా అమలు చేయడం, అన్ని విద్యుత్ సంస్థల మధ్య సమన్వయంతో పనిచేయడం ద్వారా ప్రస్తుత పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించగలమనే పూర్తి విశ్వాసాన్ని విజయానంద్ వ్యక్తం చేశారు. ఏపిజెన్‌కో ఇంచార్జ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, ఏపిజెన్‌కో డైరెక్టర్లు ఎం.సుజయ్ కుమార్, పి.అశోక్ కుమార్ రెడ్డి, వి.ఉషా, ఏపిసిపిడిసిఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో హైడల్ విద్యుత్ ఉత్పత్తిపై నైరుతి రుతుపవనాల మందగమనంతో పాటు తక్కువ వర్షపాతం తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది ఇదే కాలంలో రోజుకు 25 నుంచి 30 మిలియన్ యూనిట్ల వరకు హైడల్ విద్యుత్ ఉత్పత్తి జరగగా, ప్రస్తుతం జలాశయాలకు తగినంత నీటి ప్రవాహం లేకపోవడంతో అది రోజుకు కేవలం 5 నుంచి 6 మిలియన్ యూనిట్లకు మాత్రమే పరిమితమైందన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (సిఇఎ) అన్ని రాష్ట్రాలకు ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసిందని, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని విద్యుత్ సంస్థలు వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత వివేకంతో వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉండే పీక్ అవర్స్‌లో మాత్రమే హైడల్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీనివల్ల నీటి నిల్వలను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు విద్యుత్ వ్యవస్థ స్థిరత్వాన్ని కూడా కాపాడవచ్చన్నారు. హైడల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గనున్న నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమవుతుందని ఆయన స్పష్టం చేశారు. వార్షిక మరమ్మతులు (ఓవర్‌హాల్) జరుగుతున్న యూనిట్లు మినహా మిగిలిన అన్ని థర్మల్ యూనిట్లను పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని ఎపిజెన్‌కోను ఆదేశించారు. ప్లాంట్ అవైలబిలిటీ ఫ్యాక్టర్, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ముందస్తు నిర్వహణ చర్యల ద్వారా ఆకస్మిక అంతరాయాలను తగ్గించి, గరిష్ఠ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వల పరిస్థితిని కూడా సమీక్షించిన విజయానంద్, ప్రతి విద్యుత్ కేంద్రంలో కనీసం పది రోజుల అవసరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఎల్లప్పుడూ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ల కింద బొగ్గు సరఫరా, రైల్వే రేకుల కేటాయింపు, రైలుసముద్ర రవాణా సమన్వయం, పోర్టుల ద్వారా సరఫరా తదితర అంశాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం తలెత్తకుండా చూడాలని సూచించారు.

**ఎఇఇ నియామకాలు పూర్తిగా మెరిట్ ఆధారంగానే:**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థల్లో ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఇఇ) పోస్టుల భర్తీకి సంబంధించి 25.06.2026న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా, మెరిట్ ఆధారంగానే నిర్వహించబడుతుందని ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (విజిలెన్స్ హెచ్‌ఆర్‌డి) సూర్యసాయి ప్రవీణ్ చంద్, స్పష్టం చేశారు. ఈ నియామకాలకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు సుమారు 23 వేల దరఖాస్తులు అందాయని తెలిపారు.

# ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

>> వారసత్వ ఆస్తుల్ని సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తున్నాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వెల్లి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం. జోన్ నియోజకవర్గంలో ఉన్న 2074 ఎకరాల వక్ఫ్ భూముల్ని కూడా 22Aలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22A జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం" అని సిఎం అన్నారు.

**వారు రాసింది రక్త చరిత్ర మాది అభివృద్ధి సంకల్పం**

"రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల్ని పరిష్కరించటంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తున్నాం. రాయలసీమ ముఖ చిత్రాన్ని మారుస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్నా డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. రాయలసీమలో తయారైన ఎన్ ఫీల్డ్ బుల్లెట్లు దేశమంతా తిరుగుతాయి. రూ.40 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా మారుతుంది. నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది. నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్‌లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే జలధార కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. నంద్యాల జిల్లాలో 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్ డ్యాముల నిర్మించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు. వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే నీటి భద్రత సాధ్యం అవుతుంది. రాయలసీమలో వారు రక్త చరిత్ర రాస్తే మేం అభివృద్ధి సంకల్పం చేస్తున్నాం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. ప్రజలకు అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు, సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా పనితీరు మెరుగు పర్చుకుంటున్నాం. ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించటమే ప్రభుత్వ లక్ష్యం. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తున్నాను. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నాం. ఎవరు అఘాయిత్యానికి పాల్పడినా అదే వారికి చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో అత్యుత్తమ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి మెరుగైన విద్య, జీవన ప్రమాణాలు అందించాలని ఆలోచన చేస్తున్నాం" అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**హే రామ్ అంటూ రావణుడికి సమర్థనా?**

"కుట్రలు కుతంత్రాలతో కులం, మతం, ప్రాంతం, వర్గాలతో సమాజాన్ని విడగొట్టాలని గొడ్డలి పార్టీ ప్రయత్నం చేస్తోంది. గంజాయి బ్యాచ్‌ను, బ్లేడ్ బ్యాచ్‌లను, రౌడీయిజాన్ని వైసిపి ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో విధ్వంసం చేస్తోంది. అంతర్వేది రథం దగ్ధం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల చోరీ, రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం చేసినా గత పాలకులు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత పాలకులు తిరుపతి వెంకన్న ప్రసాదాన్ని కల్తీ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. ఇలాంటి ఘోరాలు చాలా చేశారు. ఇలాంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం. రెండు రోజుల క్రితం ఆదోనిలో శివాలయంలోని దీపంలో ఓ దుర్మార్గుడు సిగరెట్ వెలిగించి అపచారం చేశాడు. వెంటనే కేసు పెట్టి నిందితుడ్ని అరెస్టు చేశాం. మత విద్వేషాలు రగిలించేలా ఎవరు దుశ్చర్యకు పాల్పడినా కూటమి ప్రభుత్వం క్షమించదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. రావణ్ అనే వ్యక్తి పురాణాల్ని దూషిస్తాడు, మన రాముడిని, సీతపై నీచంగా మాట్లాడతాడు. తీవ్రవాదాన్ని, పాకిస్తాన్ ను సమర్థిస్తాడు. అలాంటి వారికి గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం అందిస్తుంది. ఎంతటి బరితెగింపు ఇది. ప్రజలు దీనిని గుర్తించాలి. వారి పోకడలు ఏమిటో తెలుసుకోవాలి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తినే దూషిస్తున్న వారికి సామాన్య ప్రజలు ఏం లెక్క. తిరుమలకు వెళ్లి డిక్లరేషన్ ఇమ్మంటే వాటిని తిరస్కరించి అపచారం చేశారు. నేను చర్చికి వెళ్లినా, మసీదుకు వెళ్లినా అక్కడి మతాచారాలను గౌరవిస్తాను. హే రామ్ అంటూ రావణుడ్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులను ఏమనాలో తెలీడం లేదు. కాలజ్ఞానం రాసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కూడా ఇలాంటి వింతలు విచిత్రాలు జరుగుతాయని చెప్పారు. మతవిద్వేషాలు ఎవరు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా చూస్తూ ఊరుకోం. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి వైసిపికి చెందిన వాడే అని తెలిసి తోక ముడిచారు. ఓట్లు కోసం తండ్రికి పూజలు చేస్తున్నాడు. బ్రతికి ఉన్న తల్లికి మాత్రం ఆస్తి ఇవ్వకుండా క్షోభ పెడుతున్నాడు. ఇలాంటి వ్యక్తులు మన సమాజానికి అవసరమా. తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తులు మనకు ఎందుకు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అనంతరం బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సిఎం చంద్రబాబు పరిశీలించారు. వెదురుతో తయారు చేసిన ఆభరణాలను సిఎం ఆసక్తిగా పరిశీలించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ పేరిట మార్కెటింగ్ చేయాలని సిఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎన్.ఎం.డి. ఫరూఖ్, బిసి జనార్దన్ రెడ్డి, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, బుడ్డా రాజశేఖరరెడ్డి, గౌరు చరితారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,తదితరులు పాల్గొన్నారు.

# 'అవిక్లీ' వచ్చేసింది

>> 52 వేసుకుంటే చాలు. రోజూ సూది తీసుకోవాలనే భయంతో చాలామంది ఇన్సులిన్‌ను ఆలస్యంగా ప్రారంభిస్తుంటారని, ఈ సమస్యకు కొత్త చికిత్స ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. భారత్‌లో ప్రస్తుతం దాదాపు 10.1 కోట్లమంది మధుమేహంతో బాధపడుతున్నారు. మరో 13.6 కోట్ల మందిలో ప్రీ డయాబెటిస్ లక్షణాలు ఉన్నాయి. తొమ్మిది లక్షల మందికిపైగా టైప్1 మధుమేహ రోగులు ఉన్నారు. టైప్ 2 మధుమేహంతో బాధపడేవారిలో కూడా కొంతమందికి ఇన్సులిన్ తప్పనిసరిగా అవసరం అవుతోంది. ఈ ఇన్సులిన్‌ను ఫ్లెక్స్‌టచ్ పెన్ ద్వారా వారానికి ఒక్కసారి తీసుకోవాలి. ఇలా తక్కువసార్లు ఇంజెక్షన్ తీసుకోవాల్సి రావడంతో చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగించే అవకాశం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే సామర్థ్యంలో ఇది రోజూ తీసుకునే ఇన్సులిన్‌తో పోలిస్తే మెరుగైన ఫలితాలు ఇచ్చినట్లు క్లినికల్ పరీక్షల్లో తేలిందని కంపెనీ వెల్లడించింది. భద్రత విషయంలో కూడా ఇదే స్థాయి ఫలితాలు నమోదయ్యాయని తెలిపింది.

# సాయికృష్ణ కేసు

>> రాజును కృష్ణలంక స్టేషన్‌లో విచారించడానికి అనుమతిస్తూనే రిమాండ్‌నుంచి అతన్ని కస్టడీకి తరలించే సందర్భంలో వీడియో తీయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో సిఐ నాగరాజు కస్టడీపై వారు ఇప్పుడు సుప్రీంకోర్టులో అప్పీల్‌కు సిట్ సిద్ధపడింది. దీంతో సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు ఈ కేసులో కీలకంగా కానున్నది. పాత నేరస్తుడు గాదె సాయి కృష్ణను లాకప్‌డెత్ చేసి, శవాన్ని సైతం కాల్చేశారని ఆరోపణలు వచ్చాయి. కృష్ణలంక సిఐ నాగరాజు ఈ కేసులో ప్రధాననిందితుడిగా ఉన్నారు. అయితే ఆయన్ను తొలుత అరెస్టు చేయని ప్రభుత్వం.. ఆ తర్వాత తీవ్ర విమర్శలు రావడంతో అరెస్టు చేయక తప్పలేదు. ఆ తర్వాత సిట్ అధికారులు నాగరాజును కస్టడీకి ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు సీఐ నాగరాజును కస్టడీలో విచారించే విషయంలో పలు షరతులు పెట్టింది. విచారణ మొత్తాన్ని ఆడియో, వీడియో రికార్డు చేయాలని సిట్‌ను ఆదేశించింది. అలాగే విచారణ సమయంలో నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. నాగరాజును ఒక రోజు కృష్ణ లంక పీఎస్‌లో, మిగిలిన రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లోనే విచారించాలని ఆదేశించింది.

## వారం - వర్జ్యం

10-07-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పునర్వసు కార్తె
దశమి ఉ.8.16, ఏకాదశి తె.5.22
భరణి మ.1.11
వర్జ్యం : రా.12.06-రా.1.33
దు.ఉ.8.17-ఉ.9.09,
(2) మ.12.38-మ.1.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారాఫలం

**మేషం:** మీ మాట దురుసుతనం వల్ల మిత్రులు సైతం శత్రువులుగా మారే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి.

**వృషభం:** పాతబాకీలు వసూలై ఆర్థిక అవసరాలు తీరుతాయి. అన్యభాషలను అభ్యసించారు. తద్వారా లాభపడతారు.

**మిథునం:** మొండి వ్యవహారాలను కాలానికి వదిలి వేస్తారు. చికాకు కలిగించే పరిస్థితులకు దూరంగా పారిపోకుండా వుంటారు.

**కర్కాటకం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం:** అంతర్గతంగా వేదాంత ధరణి అలవరచుకుంటారు. ప్రతికూల వాతావరణాన్ని కూడా కృషితో అనుకూలంగా మలచుకుంటారు.

**కన్య :** వలుకుబడి ఉన్నవారితో పరిచయాలు ఏర్పడుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**తుల :** చేపట్టిన పనులలో అనేకమైన వాటిని విజయవంతంగా పూర్తి చేస్తారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. దేవాలయాల సందర్శనం.

**ధనుస్సు:** గతము కన్నా వృద్ధి బాగుంటుంది. అనేకాంశాలు అనుకూలంగా వుంటాయి. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మకరం:** ఎదుటివారి సంభాషణలలోని నిజా నిజాలను గుర్తెరిగి తదనుకూలంగా నడుచుకుంటారు. వాహన సౌఖ్యం.

**కుంభం:** భాగస్వామ్య పెట్టుబడులలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగినది. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు.

**మీనం:** మీ పరోక్షంలో జరుగుతున్న అన్ని పనులను కూడా గమనిస్తూ కఠినంగా వ్యవహరిస్తారు. వస్త్రలాభం కలదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బనగానపల్లె ప్రజావేదిక సభవద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి జనార్దన్

# నాలెడ్జ్ ఎకానమీగా ఎపి

>> తయారీ, నౌకా నిర్మాణ రంగాల్లో కొరియా నైపుణ్య సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

**ఉమ్మడి పరిశోధనలకు సహకారం అందించాలి:**

స్టూడెంట్/ ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు, కరిక్యులమ్ డెవలప్ మెంట్ కోసం ఆంధ్రప్రదేశ్ - కొరియా విశ్వవిద్యాలయాలను అనుసంధానించాలి. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం, ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థలు, ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లీన్‌టెక్, హెల్త్‌టెక్ రంగాలలో సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై పరస్పరం సహకరించుకోవాలి. 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్' అనే ఎపి దార్శనికతను ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఆర్‌టిఐహెచ్, యూనివర్సిటీలు - సౌత్ కొరియా పరిశోధనా సంస్థలు, ఆవిష్కరణల కేంద్రాల (మాగోక్ సైన్స్ పార్క్, నానో ఫ్యాబ్ సెంటర్ వంటివి) నడుమ ఉమ్మడి పరిశోధన, అభివృద్ధికి సహకారం అందించండి.

**ఎపిలో కొరియా పారిశ్రామిక పార్క్ ఏర్పాటుచేయండి:**

ఆంధ్రప్రదేశ్‌లోని కొరియా కంపెనీల కోసం ప్రత్యేకంగా ఒక కొరియా పారిశ్రామిక పార్క్‌ను ఏర్పాటు చేయండి. ఇందుకు అవసరమైన భూమిని ఎపిఐఐసి ల్యాండ్ బ్యాంకు ద్వారా అందిస్తాం. ప్లగ్ అండ్ ప్లే మౌలిక సదుపాయాలు, ప్రత్యేక సింగిల్‌విండో క్లియరెన్స్ యంత్రాంగం, ఆర్థిక ప్రోత్సాహకాలు, విద్యుత్, నీరు, లాజిస్టిక్స్ కనెక్టివిటీ వంటి పటిష్టమైన, ప్రత్యేక విధాన ప్యాకేజీతో పాటు, పూర్తిస్థాయి సౌకర్యాల కోసం ఒక కొరియాడెస్క్‌ను ఎపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే 10జిడబ్ల్యు సామర్థ్యం గల డేటాసెంటర్ ప్రాజెక్టులను అమలు చేయడానికి అవసరమైన ఇంధన మౌలిక సదుపాయాల ప్రణాళికలు, నియంత్రణ విధానాలను రూపకల్పనలో సహకరించేలా రిపబ్లిక్ ఆఫ్ కొరియా ప్రభుత్వంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కోరుతున్నామన్నారు.

**గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం:**

ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే సుమారు 14 జిడబ్ల్యు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2030 నాటికి 160 జిడబ్ల్యు సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భారతదేశ 500 జిడబ్ల్యు జాతీయ లక్ష్యంలో సుమారు 32కి సమానం. సోలార్, పవన శక్తి, గ్రీన్ హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ విద్యుత్ ఉత్పత్తి తయారీ రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు ఎస్‌కె ఎనర్జీ, ఎల్‌జి ఎనర్జీ, హన్వాహ వంటి కొరియా సంస్థలకు ఆహ్వానం పలుకుతున్నాం. సౌత్ కొరియాప్రాంతం /ఆగ్నేయాసియాలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన లాజిస్టిక్స్, జలరవాణా, నౌకా నిర్మాణ కేంద్రంగా తీర్చిదిద్దడమే మాధ్యేయం, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు మౌలిక సదుపాయాలు, సుస్థిరాభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన కొరియా వ్యూహాత్మక ప్రణాళిక సహకారాన్ని కోరుకుంటున్నామన్నారు.

# హస్త కళాకారులకు ఆరోగ్య పరీక్షలు

>> న్నాయన్నారు. యేళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కళాకారులు వెన్ను, మెడ, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తమ చేతుల మీద మోస్తున్న కళాకారుల ఆరోగ్యాన్ని కాపాడటం కూటమి ప్రభుత్వ బాధ్యత అని బలీయంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు. కళాకారుల సమస్యలను తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి రాష్ట్రంలోని వివిధ హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సిఎం వెల్లడించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారీ కళాకారులు, పశ్చిమ గోదావరి జిల్లాలోని సీతారాంపురం క్రోషే లేస్ కళాకారుల కోసం నిన్న(జులై 8న) వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు పవన్ చెప్పారు. గురువారం ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి బొమ్మల కళాకారులు, కాకినాడ జిల్లాలోని ఉప్పాడ చేనేత కార్మికులు, కడప జిల్లాలోని మాధవరం చేనేత కార్మికులు, అనంతపురం జిల్లాలోని యాడికి చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 10న విజయనగరం జిల్లాలోని బొబ్బిలి వీణ కళాకారులు, అనకాపల్లి జిల్లాలోని ఎటికొప్పాక కళాకారులు, ఏలూరు జిల్లాలోని హ్యాండ్ నాటెడ్ వూలెన్ పైల్ కార్పెట్ కళాకారులు, మదనపల్లె చేనేత కార్మికుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే, జులై 11న సత్యసాయి జిల్లాలోని ధర్మవరం చేనేతకార్మికులు, శ్రీకాకుళం జిల్లాలోని బుడితి ఇత్తడి కళాకారులు, కృష్ణా జిల్లాలోని పెడన బ్లాక్ కలంకారీ కళాకారులు, తిరుపతి జిల్లాలోని చెక్క శిల్ప కళాకారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎపిలోని మరిన్ని హస్తకళా, చేనేత కళాకారుల క్లస్టర్లలో ఇదే తరహాలో వైద్య శిబిరాలను దశలవారీగా కొనసాగిస్తామని పవన్ చెప్పారు. ఈ శిబిరాల ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన చోట నిపుణుల వైద్య సేవలు, నిర్ధారణ పరీక్షలు, తదుపరి చికిత్సకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి హస్తకళాకారుడు, ప్రతి చేనేత కార్మికుడు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళను గౌరవించడం అంటే కళాకారుడి శ్రమను గౌరవించడం. కళాకారుడి శ్రమను గౌరవించడం అంటే ఆయన ఆరోగ్యాన్ని కాపాడటం. కళాకారులు ఆరోగ్యంగా ఉంటేనే మన సంప్రదాయాలు, వారసత్వం భావితరాలకు సజీవంగా నిలుస్తాయి. కళను కాపాడాలంటే ముందు కళాకారుడిని కాపాడాలి అని 'ఎక్స్'లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# నేడు ముంబయికి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** రెండు భుజాల దగ్గర ఉన్న సమస్య రీత్యా శస్త్ర చికిత్స నిమిత్తం పవన్ కల్యాణ్ శుక్రవారం ముంబైకి వెళ్లనున్నారు. శస్త్రచికిత్స అనంతరం సుమారు 30 రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇటీవల పవన్ తన సతీమణి అన్నా కొణిదెలతో కలిసి ముంబాయి వెళ్లారు.అక్కడి ప్రముఖ కోకిలాబెన్ ఆస్పత్రిలో ఆయన తన భూజాలకు సంబంధించిన సమస్యలకు పరీక్షల చేయించుకున్నారు. అక్కడి వైద్యులు ఆయనకు అత్యవసర శస్త్రచికిత్సను సూచించారు.వాస్తవానికి వైద్యులు అదే రోజు శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేసారు.దాంతో ఆయన ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తరువాత శస్త్రచికిత్స చేయించుకుంటానని అక్కడి వైద్యులకు తెలిపారు.వారి సూచనలతో ఆయన రాష్ట్రానికి చేరుకుని వివిధ కార్యక్రమాలను పూర్తి చేసారు.పంచాయతీరాజ్ పరిధిలో చేపట్టిన సంస్కరణలు ,అటవీశాఖలో హనుమాన్ ప్రాజెక్ అమలు, గంజాయి సాగు నిర్మూలన, కలప స్మగ్లింగ్ నియంత్రణ తదితరంశాలపై అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో పార్టీ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు వీలుగా పలు సమావేశాలు నిర్వహించారు.క్షేత్రస్థాయి నుంచి వివిధ స్థాయిల నాయకులకు దిశానిర్దేశం చేసారు. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గాల వారీగా కార్యకలాపాల వేగవంతం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుని కార్యచరణ బాధ్యతలను మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు, శాసనమండలి చీఫ్ విప్ పిడుగు హరిప్రసాద్ తదితరులకు అప్పగించారు.శస్త్ర చికిత్స అనంతరం ఆయన వైద్యుల సూచనలకు అనుగుణంగా వ్యవహరించనున్నారు.

# గోదావరి పరవళ్లు

>> చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**ఆదరణ తగ్గి ఆదాయం కోల్పోయి**

గొందూరు గిరిజనుల ఆడపడచుగా బహు ప్రాచుర్యం పొందిన పోశమ్మ తల్లికి రాష్ట్రం నలు మూలల భక్తులు కూడా ఎక్కువే. గమనించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ 1991లో తన ఆధీనంలోకి తీసుకుంది. అప్పటి నుంచి ఆలయ చైర్మన్, ఆలయ మేనేజర్‌ను నియమిస్తూ ఆలయమును అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదాయం పెంచుకుంటూ తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంది. పోలవరం ప్రాజెక్టుతో గోదావరి బ్యాక్ వాటర్ కారణంగా భక్తుల్లో ఆదరణ తగ్గి వివిధ రూపాల్లో ఆదాయాన్ని గణనీయంగా పెంచుకున్న అమ్మవారు ప్రాజెక్టుతో ఆదాయాన్నికోల్పోయింది. మరలా అమ్మవారికి పూర్వవైభవంరావాలని భక్తులు కోరుకుంటున్నారు.

# బిజెపిలో చేరిన టిఎంసి మాజీ రాజ్యసభ ఎంపీలు

**కోల్‌కత్తా,జులై 9:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి మరో షాక్ తగిలింది. తృణమూల్ కాంగ్రెస్ మాజీ రాజ్యసభ సభ్యులు సుష్మితా దేవ్, సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాశ్ చిక్ బరైక్ గురువారం కోల్‌కతాలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ పరాజయం అనంతరం ఈ ముగ్గురు రాజ్యసభ సభ్యులు పార్టీకి రాజీనామా చేశారు. వారి అనుభవం రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తుందని సమిక్ భట్టాచార్య పేర్కొన్నారు. ఈ పరిణామంపై టీఎంసీ సీనియర్ నేత సౌగత రాయ్ స్పందిస్తూ వారు ముందే బీజేపీ వైపు ఉన్నారు. రాజ్యసభ అవకాశం కోసం పార్టీ మారారు. దీంతో టీఎంసీకి ఎలాంటి నష్టం లేదు. బీజేపీకి కూడా పెద్దగా లాభం ఉండదని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు.

# భారతీయ సమాజమే బలమైన స్తంభం

>> నరేంద్ర మోడీ అన్నారు. 2014లో 28యేళ్ల తర్వాత ఆస్ట్రేలియాలో పర్యటించిన తొలి భారత ప్రధానమంత్రి తానేనని గుర్తుచేసుకున్న మోడీ, తన తాజా పర్యటనను 12 యేళ్లలో 'హ్యాట్రిక్' పర్యటనగా అభివర్ణించారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయో ఈ తరచు పర్యటనలు సూచిస్తున్నాయని అన్నారు. భారత్, ఆస్ట్రేలియాలను దగ్గర చేయడంలో తన పాత్ర కంటే ప్రవాస భారతీయుల పాత్ర మరింత గొప్పదని ప్రధాని మోడీ ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సమాజం తమ కృషి, సేవల ద్వారా భారతదేశ ప్రతిష్టను పెంచుతోందని అన్నారు.

ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌కు మోడీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అల్బనీస్‌ను 'భారతదేశానికి మంచి మిత్రుడు'గా అభివర్ణించారు. ఆయనతో కలిసి ఈకార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చిందని అన్నారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం నుంచి మెల్‌బోర్న్‌లోని ప్రసిద్ధ క్రికెట్ వేదిక వరకు ఇద్దరు నాయకులు కలిసి ఎన్నో గుర్తుండిపోయే క్షణాలను పంచుకున్నారని ప్రధాని పేర్కొన్నారు. భారతీయ సమాజాన్ని ఉద్దేశించి అల్బనీస్ చేసిన ప్రసంగాన్ని కూడా ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రస్తావిస్తూ, ఉగ్రవాద శిబిరాలపై భారతదేశం జరిపిన దాడుల ప్రభావం దాని సరిహద్దులకు ఆవల కూడా చాలా దూరం వరకు వ్యాపించిందని అన్నారు. ఉగ్రవాద శిబిరాలలో జరిగిన పేలుళ్ల 'ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించాయని', ఉగ్రవాదంపై దృఢంగా వ్యవహరించడానికి, తన జాతీయ భద్రతను కాపాడటానికి భారతదేశానికి ఉన్న సంకల్పాన్ని ఇది స్పష్టం చేస్తుందని ఆయన అన్నారు.

దేశం ఒక అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా స్థిరంగా పయనిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ప్రతి విజయం మరింత పెద్ద ఆశయాలకు దారితీస్తుందని, ఆధునిక భారతదేశం 'మరింత ఎదగండి, మరింత సాధించండి' అనే నినాదాన్ని విశ్వసిస్తుందని ఆయన అన్నారు.

భారతదేశాన్ని 140 కోట్ల ఆకాంక్షల దేశంగా అభివర్ణిస్తూ, దేశ ప్రజల కలలు, సంకల్పమే దేశ పురోగతికి చోదకశక్తిగా ఉందని మోడీ అన్నారు.

అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. జాతీయ భద్రత, ఆర్థికాభివృద్ధి పరస్పర అనుసంధానమైన అంశాలని పేర్కొన్న ఆయన, గత విజయాలతో సంతృప్తి చెందకుండా మరింత ఉన్నత లక్ష్యాలతో భారత్ ముందుకు సాగుతోందని చెప్పారు. 'మరింత అభివృద్ధి చెందండి.. మరింత సాధించండి' అనే దృక్పథంతో దేశం కొత్త పారిశ్రామిక పునాదిని నిర్మిస్తోందని ప్రధాని తెలిపారు. చిప్స్ నుంచి ఓడల వరకు విస్తరించిన ఆధునిక తయారీ పర్యావరణ వ్యవస్థను భారత్ రూపొందిస్తోందని, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడానికి వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు.

10-7Pg3FG_10-7Pg3FG.qxd 09/Jul/26 11:46 PM Page 1



# ఎపిలో ఇంటిగ్రేటెడ్ ఇవి, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని విస్తరించండి

## సౌత్ కొరియా విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్‌హే సిసిలియా చుంగ్‌తో మంత్రి లోకేష్ భేటీ



విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్‌హే సిసిలియా చుంగ్‌తో మంత్రి లోకేష్ భేటీ. సిసిలియా చుంగ్‌కు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ పలు కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఐదవ రోజు పర్యటనలో భాగంగా సియోల్‌లో కియా మోటార్స్ ఉన్నత స్థాయి బృందంతో మంత్రి సమావేశమయ్యారు. కియా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఆపరేషన్స్) టే హన్‌లీ, ఇతర ఉన్నతస్థాయి బృందంతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సియోల్‌లో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, కియా మోటార్స్ ప్రత్యేకంగా డిజైన్ చేసిన పిబివి వాహనాలతో సహా ఇంటిగ్రేటెడ్ ఇవి, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి, ఎపిలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రపంచ మార్కెట్లకు సేవలందించడానికి విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సికెడి అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి. ఇ-జిఎం పి ప్లాట్‌ఫామ్ కాంపోనెంట్లు, బ్యాటరీ సిస్టమ్‌లు, ఇవి ఛార్జింగ్ ఎలక్ట్రానిక్స్ కోసం ఒక ఇవి కాంపోనెంట్ల తయారీ కేంద్రాన్ని స్థాపించండి. పవర్‌ట్రెయిన్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, వెహికల్ హోమోలోగేషన్ కోసం ఒక ఇజీ పవర్‌ట్రెయిన్ టెస్టింగ్ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. కియా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఆపరేషన్స్) టే హన్ లీ మాట్లాడుతూ కియా మోటార్స్ ప్రయాణీకుల, వాణిజ్య, వినోద వాహనాల తయారీతోపాటు 'ప్లాన్ ఎస్', ప్లాట్‌ఫామ్ బియాండ్ వెహికల్ ఇనీషియేటివ్, ఇవి, అటానమస్ మొబిలిటీని అభివృద్ధి చేస్తోందని తెలిపారు. మాతృసంస్థ హ్యుందయ్ మోటార్స్ తర్వాత దక్షిణ కొరియాలో రెండో అతిపెద్ద ఆటోమొబైల్ సంస్థగా కియా మోటార్స్ అవతరించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజిక్ ప్లానింగ్) యూయ్ చల్ జియోంగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఆపరేషన్స్) సాంగ్ ఉన్ చో, వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజిక్ ఆపరేషన్స్) హీ సామ్ కిమ్, వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఆపరేషన్స్) టే కున్ యాంగ్, కియా ఇండియా సీనియర్ లీగల్ అడ్వయిజర్ జుంగో యాన్ , ప్రిన్సిపల్ అడ్వయిజర్ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**కొరియన్ పెట్టుబడిదారులకు నమ్మకమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్:** సౌత్ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్‌హే సిసిలియా చుంగ్‌తో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న 3ఎస్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుంది. భారత్‌లో ఆంధ్రప్రదేశ్ ను అత్యంత స్థిరమైన, నమ్మకమైన కేంద్రంగా చేసుకునేలా పరిశ్రమదారులను ప్రోత్సహించాలని కోరారు. ఎపిలో అందించే పన్నురాయితీలు, తక్కువధరకే భూమి, సబ్సిడీలు పరిశ్రమదారులకు మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో తూర్పుతీరంలో సురక్షితమైన, నమ్మకమైన, స్నేహపూర్వక ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుంది. దీనివల్ల ప్రపంచ సప్లయ్ చైన్ నష్టాలను కూడా తగ్గించడానికి ఆస్కారం ఏర్పడుతుంది. కేవలం భారీ పరిశ్రమలేకాకుండా గ్రీన్ ఎనర్జీ, వినియోగ వస్తువులు, మోడరన్ రిటైల్, టూరిజం, అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొరియన్ పెట్టుబడులకు ఎపి స్వాగతం పలుకుతోంది. ఫ్యాక్టరీల ప్రారంభానికి ముందే కొరియన్ వర్క్ స్టాండర్డ్స్, లాంగ్వేజ్, కల్చర్ పై స్థానిక యువతను సిద్ధం చేసేందుకు దక్షిణ కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీలను ఏర్పాటుచేసేందుకు ఆంధ్రప్రదేశ్ విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖలు సంసిద్ధంగా ఉన్నాయి. ఎపిలో కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలి అని లోకేశ్ కోరారు.

భారత్- కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుబంధంగా ప్రత్యేకమైన ఆంధ్రప్రదేశ్- కొరియా ఇన్వెస్ట్ మెంట్ డెస్క్, ఇరు ప్రాంతాల నడుమ వార్షిక ఆర్థిక భాగస్వామ్య చర్చలకు చొరవ చూపండి. శాశ్వత వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, విశాఖపట్నం - బుసాన్/ ఇంచియాన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీల్లో కొరియన్ లాంగ్వేజ్ సెంటర్లు, డైరెక్ట్ ఎయిర్ కనెక్టివిటీకి చొరవ చూపాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. సౌత్ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉప మంత్రి యుయ్‌హే సిసిలియా చుంగ్‌ను సమావేశానంతరం మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.

**ఎపిలో డిస్ ప్లే పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి:** సెమీకండక్టర్స్, ఒఎల్ఇడి, పెరోవ్‌స్కైట్ డిపాజిషన్ పరికరాల తయారీలో పేరెన్నికగన్న సునిక్ సిస్టమ్ కో లిమిటెడ్ (సౌత్ కొరియా) సిఇఒ ఎస్.డబ్ల్యు. చుంగ్, సంస్థ ఉన్నతస్థాయి బృందంతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ డిస్ ప్లే పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎపిలో యూనిట్ ఏర్పాటుకు ముందుకు వస్తే జాయింట్ వెంచర్ కోసం సహకారం అందిస్తాం. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0తోపాటు ఎపి సెమీ కండక్టర్, డిస్ ప్లే ఫ్యాబ్ పాలసీ కింద ప్రోత్సాహకాలు అందిస్తాం. 'సెమీకాన్ టెక్' పై నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడానికి, ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయాలని కోరారు.

సునిక్ సిస్టమ్స్ సిఇఒ ఎస్.డబ్ల్యు. చుంగ్ మాట్లాడుతూ మూడు విభాగాలలో వాక్యూమ్ థిన్‌ఫిల్మ్ డిపోజిషన్ పరికరాలను తాము తయారు చేస్తున్నట్లు చెప్పారు. తమ ఉత్పత్తుల్లో ఒఎల్ఇడి డిస్‌ప్లే ఎవాపరేషన్ (ఎఎంఒఎల్ఇడి, ఎల్ఇడిఒఎస్, 8.6జెన్), స్పుటర్ / సివిడి / ఎచర్ / థిన్‌ఫిల్మ్ ఎన్‌క్యాప్సులేషన్ ప్రాసెస్ మాడ్యూల్స్, పెరోవ్‌స్కైట్ సోలార్, డిస్‌ప్లే డిపోజిషన్ పరికరాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఎపిలో తమ సంస్థ ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సునిక్ సిస్టమ్స్ సేల్స్ వైస్ ప్రెసిడెంట్ జెహెచ్ లీ, సేల్స్ జనరల్ మేనేజర్ హెచ్.వై. చో, సిఎస్‌సిఒ కెసి మ్యూన్, మీడియా ఇన్ఫోకామ్ సిఇఒ సెవోన్ చో, క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ సిటిఒ డాక్టర్ రమణారావు మాగంటి పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



### ఆణివార ఆస్థానానికి ఆలయం ముస్తాబు

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆణివార ఆస్థానం పురస్కరించుకుని తిరుమలలో ఆలయం పరిసరాలు, ఆలయ మహాద్వారం గేట్ తదితర వాటిని ప్రకృతి సిద్ధమైన రసాయనాలతో శుద్ధిచేస్తున్నారు. ప్రతి ఏటా ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలకు ముందు తిరుమలలో ఆలయం పూర్తిగా ఇలా గేట్లను, ఇనుపచువ్వలను శుభ్రం చేస్తారు. నాలుగు మాఢవీధులను అందంగా తీర్చిదిద్దుతారు. రంగవల్లులు వేసి భక్తులను ఆకట్టుకునేలా చేస్తారు. గురువారం ఆలయం మహాద్వారం గేట్లను కార్మికులు రసాయనాలతో శుద్దిచేయడం జరిగింది. దీనివల్ల తుప్పుపట్టి నల్లగా మారిన అవన్నీ తళతళ మెరుస్తాయి.

### రూ.13.90 కోట్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల విడుదల

#### టిటిడి పాలకమండలికి ఉద్యోగుల ధన్యవాదాలు

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 13.90 కోట్ల రూపాయలు మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌ల విడుదల కానుంది. ఇందుకు టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని టిటిడి స్టాఫ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (సిఐటీయూ) హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లు విడుదలకు సానుకూలంగా పరిశీలించి, ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకి, ఇఒ ముద్దాడ రవిచంద్రకి యునైటెడ్ ఫ్రంట్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో అమలులో ఉన్న 3 లక్షల రూపాయలు రీయింబర్స్‌మెంట్ పరిమితి కారణంగా నిలిచిపోయిన సుమారు 13.90 కోట్ల రూపాయలు క్లెయిమ్‌లను విడుదల చేయాలని తీసుకున్న నిర్ణయంతో ఐదువేలమందికి పైగా శాశ్వత ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు నేరుగా లబ్ధి పొందనున్నారు. త్వరలోనే ఈ మొత్తాలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుండటం ఎంతో సంతోషకరమన్నారు. అదేగాక మూడు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు అయ్యే అదనపు వైద్య ఖర్చులను కార్యనిర్వహణాధికారి (ఇఒ) ఆమోదంతో, ఐదులక్షలకు మించిన వైద్య ఖర్చులను టిటిడి ట్రస్టు బోర్డు ఆమోదంతో రీయింబర్స్ చేయాలని తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు మరింత బలాన్నిస్తుందన్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల సంక్షేమ దిశగా తీసుకున్న అత్యంత కీలకమైన చర్యగా భావిస్తున్నారు. ఛైర్మన్ బి.ఆర్. నాయుడు నాయకత్వంలో దాదాపు 8 వేల మంది ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యతో పాటు ఇతర సంక్షేమ సమస్యలు కూడా త్వరితగతిన పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమం, భద్రత, గౌరవప్రదమైన జీవనానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో టిటిడి యాజమాన్యం ఇదే సానుకూల వైఖరిని కొనసాగించాలని స్టాఫ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (సిఐటీయూ) ఆకాంక్షించింది.



# అలిపిరి వద్ద భక్తులకు విసుగుపుట్టిస్తున్న రాజకీయ ఫ్లెక్సీలు

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ఎంతో భక్తిభావంతో పవిత్రంగా తిరుమలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా స్వాగతం ఉండాల్సింది పోయి వికారం పుట్టించేలా పలు రకాల ఫ్లెక్సీలు, బ్యానర్లు మయంగా మారింది. ఈ ప్రాంతం పూర్తిగా టిటిడి ఆధ్వర్యంలో ఉన్నా పట్టించుకుని పవిత్రతను కాపాడాల్సిన అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. దీంతో ప్రతిరోజూ ఏదో ఒక రకంగా అలిపిరి గరుడ విగ్రహం పరిసరాల్లో చుట్టూ రాజకీయ నేతల ఫ్లెక్సీలు, ఉద్యోగుల ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలుస్తున్నాయి. వీటిని 24గంటల్లో తొలగించాల్సిన నగరపాలకసంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం, టిటిడి పారిశుధ్యవిభాగం పట్టించుకోవడంలేదు. ఈ కారణంగా తిరుమలకు భక్తిభావంతో, ఆధ్యాత్మికతతో వస్తున్న భక్తులకు ఈ ఫ్లెక్సీలు వికారం కలిగిస్తున్నాయి. తిరుమల అంటేనే ఒక పవిత్రతకు, ఆధ్యాత్మికతకు నిదర్శనం, అందునా తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి వద్ద ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా చూడాలి. అయితే ఇందుకు భిన్నంగా రాజకీయ నేతల ఫ్లెక్సీలు, స్వాగతాలు, పుట్టినరోజు శుభాకాంక్షలు, పదవుల అభినందనలు, ఇతరత్రా మంచిచెడు కార్యక్రమాలకు సంబంధించిన బ్యానర్లు, ఫ్లెక్సీలు అలిపిరి గరుడవిగ్రహం కూడలి ఇరువైపులా దర్శనమిస్తున్నాయి. రోజూ తిరుమలకు వచ్చే యాత్రికులు, ఉద్యోగులు, తిరుపతికి దిగే యాత్రికులు వీటిని చూసి ఇదేమి చోద్యమంటూ అసహనం వెలిబుస్తున్నారు. ఎంతో పవిత్రంగా దేవుని దర్శనానికి వస్తే ఇలాంటివి కనిపిస్తుండటంపై భక్తులు నోరుమెదుపుతున్నారు. అలిపిరి ప్రాంతం ఆధ్యాత్మికతకు కేంద్రం,. అలాంటి చోట్ల పలు రకాలుగా అపవిత్రం చేసినా టిటిడి అధికారులు కనీసం స్పందించకపోవడం దేనికి నిదర్శనమనేది అర్థంకావడంలేదు. పైగా కొన్ని ముఖ్యకూడళ్లలో ఫ్లెక్సీలు.,బ్యానర్లు నిషేధం.అలాంటిది అలిపిరిలో భారీగా ఏర్పాటుచేసినా చర్యలు మాత్రం తీసుకోలేకపోతుండటం విచారకరం.యాత్రికులకు మనోభావాలు దెబ్బతినకుండా చూడటంలో టిటిడి ఇకనైనా మేల్కొనాలని భక్తులు కోరుతున్నారు.

# ఆ ముగ్గురి ఘటనల వెనుక వైసిపి

## రావణ్, శ్రవణ్, సుగాలి ప్రీతిలపై అంత ప్రేమెందుకో?: జనసేన నేత కిరణ్‌రాయల్



**తిరుపతి,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** రావణ్, శ్రవణ్, సుగాలి ప్రీతి ఘటనల వెనుక వైసిపి నాటకాలు ఆడుతోందని, సుగాలి ప్రీతి ఘటనను వెలుగులోకి తీసుకువచ్చిందే పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ పేర్కొన్నారు. ఇప్పటికే వైసిపి ప్రజలను పక్కదారిపట్టించేలా వ్యవహరిస్తోందని, లేనిపోనివి తెరపైకి తీసుకువచ్చి తప్పిదాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.గురువారం మీడియాతో మాట్లాడారు. వైసిపి నేతల ట్రాప్ లో పార్వతమ్మ పడిపోయిందని, వైసిపి నాయకుల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. జగన్ 2 అంటే కులాల మధ్య చిచ్చు పెట్టడం, హిందూమతంపై దాడి చేయడమే టార్గెట్‌చేసుకున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ 2పేరుతో రావణ్, శ్రావణ్ లను ప్రభుత్వ పెద్దలపై రెచ్చగొట్టడమే పనిగా ఉన్నారన్నారు. వైసిపి నేతలకు మరో పనిలేకుండా కావాలనే సుగాలి ప్రీతి అంశాన్ని తెరపైకి తీసుకువస్తున్నారని ఆయన మండిపడ్డారు. సుగాలి ప్రీతి తల్లి పార్వతమ్మ పవన్ కళ్యాణ్ పై ఫిర్యాదు చేయడమేంటని,రావణ్ వైసిపికి సంబంధం లేదని ఎలా చెబుతారు సిగ్గుండాలని అన్నారు. ఈ వ్యక్తి ఎవరు అన్ని ఫోటోలు ఇతనే ఉన్నాడు ఇప్పుడు చెప్పండని కిరణ్ డిమాండ్ చేశారు. ఎవరికి ఏం సంబంధమని, సుగాలి ప్రీతి కోసం కర్నూలుకి ఆ రోజు లక్షలాదిమంది వచ్చినప్పుడు మేము కూడా చాలామంది కాళ్లు చేతులు విరుచుకొని హాస్పిటల్ లో ఉన్నామన్నారు. ఆరోజు కూడా మేము బాధపడలేదని ,ఈరోజు వైసిపి చేస్తున్న నాటకాలతో బాధపడతున్నామన్నారు.



### నిర్దేశిత గడువులోగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పూర్తి కావాలి

#### తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్సవాలు

#### టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నందున అధికార యంత్రాంగం ఇప్పటినుండే సంసిద్ధత కావాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. ఏడుకొండలస్వామి ఉత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు ప్రతి రోజూ ఉదయం 8గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దవుతాయన్నారు. విజిలెన్స్, పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, రోడ్ మ్యాప్‌లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీవారికి సెప్టెంబర్, అక్టోబర్‌లో జరిగే బ్రహ్మోత్సవాలపై తిరుమలలో పద్మావతి అతిథిగృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో గురువారం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తిరుపతి జెఇఒ డాక్టర్ ఎ.శరత్,సివిఎస్ఒ మురళీకృష్ణ,ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలిసి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే ఏర్పాట్లపై విభాగాల వారీగా సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించనుంది. సాధారణంగా సెప్టెంబర్ మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారు చేస్తారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 15వతేదీ నుండి 23వరకు ,తిరిగి అక్టోబర్ 11నుండి 20వతేదీ వరకు బ్రహ్మాండనాయకుడి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 14వతేదీ సాయంత్రం అంకురార్పణం, 15న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారం పడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఇఒ ఆదేశించారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు తెలిపారు. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన

# జంట హత్యల కేసులో తెగని ఉత్కంఠత

## కుటుంబతగాదాలే కారణంగా దర్యాప్తు

**తిరుపతి,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతి-తిరుచానూరు మార్గంలోని పద్మావతికల్యాణమండపాల సముదాయంలో జరిగిన జంట హత్యల కేసులో తెగని ఉత్కంఠత సాగుతోంది. ఈ భహత్యకు కుటుంబతగాదాలే కారణంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భార్యాభర్తల వివాదంతో మొదలైన గొడవ చివరకు మధ్యవర్తులను లక్ష్యంగా చేసుకుని పెళ్ళికి హాజరైన వ్యక్తులను పతకం ప్రకారం దారుణంగా దాడిచేసి హతమార్చడం సంచలనంగా మారింది. ప్రశాంత తిరుపతిలో ఒక్కసారిగా రాత్రివేళ ఎవరూ ఊహించని రీతిలో టిటిడికి చెందిన పద్మావతి కల్యాణమడపాల ప్రాంగణంలో ఈ హత్య జరగడం ఘటన సంచలనం సృష్టించింది. పెళ్ళికి హాజరైనట్లు వచ్చి పక్కా పథకం ప్రకారమే ఒక మహిళతోపాటు నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేయడం అక్కడికక్కడే ఘటనాస్థలిలో తిరుపతి జీవకోనకి చెందిన మునిరత్నం యాదవ్(50) ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఇదే ఘటనలో తీవ్రరక్తపుమడుగులో పడి ఆస్పత్రికి తరలించే సమయంలో తిరుపతి సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన మణికంత (41) కూడా మృతిచెందడం ఆందోళనకరంగా మారింది. ఈ ఘటనపై రాత్రికిరాత్రే తిరుపతి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు పాల్పడిన నిందితులు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం జంగాపల్లికి చెందిన సునీల్‌గా గుర్తించారు. గురువారం పోలీసుల ప్రాథమిక విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పెళ్లి వ్యవహారంలో తలెత్తిన వివాదమే ఈ దారుణ హత్యలకు కారణమైందని భావిస్తున్నారు. తిరుమలలో కార్మికురాలుగా పనిచేసే సంపూర్ణమ్మ కుమార్తెను సునీల్ వివాహం చేసుకున్నాడు. భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో సునీల్ భార్యను విడిచి దూరంగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన ఓ వివాహానికి సునీల్ వస్తున్నాడని తెలుసుకున్న సంపూర్ణమ్మ అక్కడికి చేరుకుంది. వివాహానికి మధ్యవర్తులుగా వ్యవహరించిన మునిరత్నం, మణికంఠలను పిలిపించి ఈ విషయమై నిలదీసింది. ఒక్కసారిగా అక్కడ తీవ్రస్థాయి లోవాగ్వాదం చోటుచేసుకుంది. తనను నిలదీశారని సునీల్ తండ్రికి సమాచారమివ్వడంతో సునీల్ తండ్రి, తమ్ముడు, అక్కతో పాటు మరో యువకుడు కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. పెళ్లి మండపం నుంచి బయటకు వచ్చిన మునిరత్నం, మణికంఠలపై ముందస్తు ప్రణాళిక ప్రకారం కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి నిందితులు పరారయ్యారు. పోలీసులు సునీల్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. హత్యకు దారితీసిన పూర్తి కారణాలపై తిరుపతి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



# జిల్లా పరిషత్ సమావేశానికి కూటమి నేతలు హాజరుకాకపోవడం విచారకరం

## సమస్యలపై గళమెత్తిన చిన్న శ్రీను

**విజయనగరం, జులై 9 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమ న్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల సముద్రంలో గల్లంతైన మత్స్యకారులకు జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సభలో సభ్యులతో కలిసి రెండు నిమిషాల మౌనం పాటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి తగిన సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా ప్రజా సమస్యలపై జరిగిన చర్చలో చిన్న శ్రీను మాట్లాడుతూ, జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న అత్యంత ముఖ్యమైన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి కూటమి ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడం బాధాకరమని అన్నారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన బాధ్యత ఉన్న ప్రజాప్రతినిధులు సమావేశాలకు దూరంగా ఉండటం సరైన విధానం కాదని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎరువులు, విత్తనాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగునీటి సమస్యల కారణంగా పలు ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందక ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులు పడుతున్న ఇబ్బందులను సమావేశంలో ప్రస్తావించారు.అదేవిధంగా రెండేళ్లుగా హౌసింగ్, సామాజిక భద్రతా పెన్షన్ల కోసం వేలాది మంది లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారని, ఉపాధి హామీ పథకం అమలులో చోటు చేసుకుంటున్న పలు అవకతవకలపై కూడా సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారని తెలిపారు. జిల్లా రైతాంగం, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణచర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంవీడి ప్రజలకు మెరుగైనసేవలు అందించాలని చిన్న శ్రీను సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి, మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) ఈ.నాగలక్ష్మి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జిల్లా పరిషత్ సభ్యులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు.

# సనాతన ధర్మంపై దాడులను సహించబోం

## మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జులై 9, ప్రభాతవార్త:** హిందూ మతం, సనాతన ధర్మం, భారతీయ సంస్కృతిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఖిఎక్స్‌ఖి వేదికగా ఆయన స్పందిస్తూ పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.రావణ్, ప్రకాశ్ రాజ్ వంటి వారు ఎక్కడి నుంచి వస్తున్నారని, వారికి మద్దతు ఇస్తున్నది ఎవరు, వారు ఏ సంస్కృతికి వారసులని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై ఆలోచించాలని పిలుపునిచ్చారు.భారతీయ సంస్కృతి, హిందూ మతం, దేవతలు, దేశంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేసినా వాటిని తీవ్రంగా పరిగణించాలని, అలాంటి వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టాలను సవరించి కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. బలవంతపు, ప్రలోభపూరిత మత మార్పిడులను ప్రోత్సహించడం, భారతీయ సంస్కృతిపై దాడి చేయడం కొందరికి అలవాటుగా మారిందని ఆరోపించిన విజయసాయిరెడ్డి, ఇలాంటి చర్యలను మతపరమైన ఉగ్రవాదంగా పరిగణించాలని అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రావణ్, ప్రకాశ్ రాజ్‌లను సమర్థించడం హిందుత్వం, సనాతన ధర్మం, దేశంపై జరుగుతున్న దాడిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తన పోస్టులో కోరారు.

# నిర్మాణాల ఆలస్యంపై కమిషనర్ ఆగ్రహం



అన్నదాన, ప్రసాద పోటు నిర్మాణాలు పరిశీలిస్తున్న కమిషనర్ కె.రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, జులై 9, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదానం, ప్రసాదం పోటుల నిర్మాణ ఆలస్యంపై దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్రమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను స్వయంగా పలుమార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా వేగంగా పనులు జరపడం లేదని వెంటనే షిఫ్టుల వారిగా సిబ్బందితో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రావణమాసం లోగా పనులు పూర్తవ్వాలన్నారు. అలాగే ఈనెల 15 లోగా మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించిన నివేదికను కూడా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎలివేటెడ్ క్యూకాంప్లెక్స్ క్రిందిభాగంలో వున్న షాపులను చూసిన కమీషనర్ వెంటనే వాటిని తొలగించాలని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**వేదపాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాల సందడి:** దుర్గమ్మవారి ఆలయం నిర్వహిస్తున్న పోరంకి వేదపాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాల సందడి నెలకొంది. గురువారం ఆయా ప్రవేశాలకు సంబంధించిన పరీక్షలను నూతన విద్యార్థులకు వేదపండితులు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి ఉచ్చారణ శైలిని, ప్రతిభాపాటవాలను, నిశితంగా పరిశీలించి ప్రవేశాల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ వేదవిద్యార్థులకు దేవస్థానం అండగా వుంటుందన్నారు. భావితరాలకు వేదవిజ్ఞానం అందించేలా విద్యార్థులకు వేదవిద్యను ఈ పాఠశాలలో నేర్పిస్తామన్నారు. వేదవిద్యార్థులకు మరిన్ని ప్రోత్సాహకాలు, వసతులు అందిస్తామన్నారు.

**దుర్గమ్మవారి భక్తుల విరాళాలు :** దుర్గమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నంకు చెందిన పి బాబూరావు గురువారం రు.1,01,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అదికారులు అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Rayapudi, Amaravati-522237, Andhra Pradesh.
NIT No. Lr. No. MAU61-USI0HB(OTH)/513/2025-HB, Dated:09/07/2026
E-PROCUREMENT TENDER NOTICE
NAME OF THE WORK: APCRDA-"Improvements to existing Parade ground and parking area for Independence-Day Celebrations-2026 in Amaravati Capital City, Amaravati" Est. Cost: Rs.4.25 Crores. The bid can be downloaded on AP e-procurement portal from 10.07.2026 to 17.07.2026 up to 14.00 Hrs, Due date for submission of Bid is 17.07.2026 up to 15.00 Hrs, Technical bid opening 17.07.2026 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- COMMISSIONER, APCRDA, AMARAVATI

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.17.51 లక్షల విలువ గల పనులకు నిట్ నెం. 40 to 41/ఇఇ/ఆర్ & బి/ నరసరావుపేట/ 2026-27, తేది: 07.07.2026 ద్వారా టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in తేది: 14.07.2026, మ.3.00గం.ల నుండి 28.07.2026, మ.3.00గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, నరసరావుపేట.
DIPR.NO. 20876/CL/ADVT/1/1/2022-23 తేది: 09.07.2026

10-7pg4_10-7pg4.qxd 09/Jul/26 11:19 PM Page 1



వార్త

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.

న-వినోబాభావే

# శాంతి మున్నాళ్ల ముచ్చటేనా?

అమెరికా ఇరాన్‌ల మధ్య మళ్లీ భీకర యుద్ధానికి దారి తీసిన పరిస్థితులు ఉభయదేశాల మధ్య తాత్కాలిక శాంతి ఒప్పందానికి చెల్లుచీటీ పడినట్లే. ఇరాన్‌పైఅమెరికా తాజాగా చేపట్టిన సైనిక చర్యతో ఇరాన్ సైనిక, అణు సామర్థ్యాలను నిర్వీర్యం చేసినట్లుగా అమెరికాఅధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంబరపడిపోతున్నట్లే ఉంది. ఆయన ఏమి మాట్లాడినా అది సంచలనమే. అయితే అందులో గాసిప్ ఎంత ఉందో వైరిపక్షం వారు తేల్చేవరకు అంతే. టర్కీ రాజధాని అంకారాలో 'నాటో' సదస్సు అనంతరం మాట్లాడుతున్నప్పుడు ఇరాన్‌కు ఎలాంటి సైన్యం కానీ, వైమానిక దళం కానీ మిగలలేదని, 159నౌకలు సముద్ర గర్భంలో కలిసి పోయాయని వివరించారు. ఇరాన్ ప్రభుత్వం ఇక ఎన్నటికీ అణ్వాయుధాన్ని తయారుచేయలేదని అన్న ఆయన మాటలే నిజమైతే ఇరాన్, అమెరికాల మధ్య ద్వేష, శత్రు సంబంధాలే ఉండవని తేటతెల్లమైనట్లే కదా! ఇక వైరం కథ కంచికేనని అనుకోవాలి. కానీ పరిస్థితులు అలా కనిపించడం లేదు. హర్మూజ్ జల సంధిలో ఈ దుర్ఘటనలు అంతర్జాతీయ నౌకలకు ఎంతో ముప్పుగా పరిణమించాయి. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసింది. భవిష్యత్‌లో చర్చలుండవు, సంప్రదింపులు మాత్రమే అనికూడా ట్రంప్ ప్రవచించారు. ఎప్పుడో ఓసారి ఇలాంటి విషయాలను వింటే ఇదే ఫైనల్ అను కోవడం సహజం. కానీ ట్రంప్ ఉదయం ఓ మాట, సాయంత్రం ఓ పలుకు పల్లె వేయడం వలన సీరియస్‌గా యుద్ధం జరుగుతున్నవేళ వాటికి విలువ లేకుండాపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఈ పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో ఒడిదుడుకులు ఎదు ర్కొంటున్న పరిస్థితుల్లో కూడా ట్రంప్ తన హోదాను మరచి వాచాలత ప్రదర్శించడాన్ని ఏ దేశమూ హర్షించడం లేదు. అదేఇప్పుడు ప్రపంచ దేశాలను సంక్షోభంలో ముంచుతోంది. ఆయన మాటలకు నాటో అరబ్‌దేశాలు ఖాతరు చేయడంలేదు. తాజాగా అమెరికా, ఇరాన్ యుద్ధ ఘర్షణలో ఇటలీలోని తమ సైనిక స్థావరాలను భాగస్వా మ్యం చేయబోమని 'నాటో' వేదికగా ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని స్పష్టంచేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణలు తగ్గించే ప్రయత్నానికి బదులు వత్తాసు పలకడం విష యంలో ఔచిత్యం లేదు. తమతో కలిసిరాని స్పెయిన్ వంటి దేశాలతో అమెరికా ఏకపక్షంగా ట్రేడ్‌డీల్‌ను ఉపసంహరించుకుంది. ఇరాన్‌పై భీకర దాడులకు సహకరించాలని ఆయా దేశాల మెడపై ట్రంప్ కత్తివేలాడుతోంది. యుద్ధశాంతులలో తనదే పైచేయి అనిచెప్పుకున్న ఆయన ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని సంకల్పం చెప్పుకున్నట్లుగానే ఉంది. ఇరాన్ ప్రపంచ చిత్రపటంలో కనిపించదు. ఇరాన్‌ను అణ్వా యుధరహిత దేశం స్థాయికి పడకొట్టేశామని చెప్పుకున్న ట్రంప్ ఇంకా దాడులు ఎందుకు కొనసాగిస్తున్నారో ఎవరూ జవాబు చెప్పలేని ప్రశ్న. పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. మరోసారి ప్రపంచ దేశాలను గందరగోళంలోకి నెట్టే అసందర్భ ప్రేలాపనలకు, యుద్ధ నిర్ణయాలకు పర్యవసానాలకు శ్వేత సౌధాధినేత జవాబు చెప్పాలి. 'నాసైన్యం– నా ఇష్టం' అంటే కుద రదు. హర్మూజ్ జలసంధిపై ఇరాన్, అమెరికా దాడులు ప్రతిదాడులు తర్వాత చమురు సరఫరాలకు అంతరాయం ఏర్పడిన రీత్యా బ్రెంట్‌క్రూడ్ ధరలు పెరిగాయి. శాంతి ఒప్పందం కూడా ప్రశాంతంగా జరుగలేదు. ఇరాన్‌ను బెదిరించి లొంగదీసుకోవాలన్న అమెరికా ఆశలు అడియాసలే అయ్యాయి. తీరా ఆరునెలల తాత్కాలిక ఒప్పందం మున్నాళ్ల ముచ్చటే అయింది. అమెరికా గొంతెమ్మ షరతులు కారణంగానే ఇరాన్ లొంగినట్లు సయోధ్యకొచ్చినా ట్రంప్ వాచాలత వారిని పూర్తిస్థాయి శాశ్వత ఒప్పందం దిశగా పయనించనీయలేదు. తుర్కియేలో నాటో సదస్సు పూర్తయ్యాక ట్రంప్ మాట్లాడిన మాటలేవీ వినసొంపుగా లేదు. ఇరాన్‌పై దాడులు కొన సాగుతున్నట్లు చెప్పడం అదొక టెంపరితనమే. ఇప్పటికీ చాలా దేశాలు ట్రంప్ అనౌచిత వైఖరి వలలో ఆర్థికంగా బలహీనపడ్డాయి. ఇప్పటికిప్పుడు శాశ్వత మైత్రీ సంబంధాలు ఏర్పడినా గత యుద్ధపు నాటి పర్యవసానాలు ఫలితాలను తట్టుకుని వెంటనే నిలదొక్కుకునే పరిస్థితి ఏ దేశానికీ లేదు. మళ్లీ ఇప్పటి ఉద్రిక్తతలు ప్రపంచాన్ని ఏపరిస్థితికి తీసుకెళ్తుందోనని అన్నిదేశాలు ఆందోళన పడుతున్నాయి. ఇప్పటికే స్టాక్ మార్కెట్‌ల కుదేలయ్యాయి. తాత్కాలిక ఒప్పందం వీగిపోయింది. కాల్పుల విరమణకు తెరపడిం దన్న ట్రంప్ వాక్యాలు అంతర్జాతీయ చమురు మార్కెట్ పై ప్రభావం చూపాయి. ఆరుశాతం చమురు ఉత్పత్తుల ధరలు పెరిగాయి. ఇరాన్ చమురు అమ్మకాలపై అమెరికా మళ్లీ ఆంక్షలు విధించింది. ఇరాన్‌లో తమ దాడులకు వీలున్న లక్ష్యాలన్నిటినీ ఏకరువు పెట్టి మరీ ట్రంప్ ఆదేశాన్ని హెచ్చరిస్తున్నారు. ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభమైన వేళ తానే కనుక దయ చూపకపోతే ఆ అంత్యక్రియల సందర్భంగా బాంబులేసి ఇరాన్ పెద్ద తలకాయలను ఒక్కసారిగా లేపేసే వాడిననే ట్రంప్ చెప్పుకోవడం కూడా ఆ దేశం ఆగ్రహానికి కారణమైంది. ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేశామని చెప్తూనే 'ఖర్గ్ ద్వీపం' దాడుల విషయం ప్రస్తావిం చడం కూడా ఇరాన్ కోపానికి కారణమే. అమెరికా సైన్యం ఇరాన్ భూ భాగంపై బుధవారం రాత్రి చేసిన భీకరమైన వైమానిక దాడులు బాగా కల్లోల పరుస్తున్నాయి. ఈ దాడుల్లో భారతదేశ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసిన చబహార్ నౌకాశ్రయం అమెరికా క్షిపణులు ఒక్కసారిగా విరుచుకు పడడంతో భారీగా దెబ్బతిందన్న సమాచారం ఆందోళనకరమే. దెబ్బతిన్న దేశాల సైతం ఉభయ యుద్ధ భాగస్వామ్య మున్న దేశాలను శాంతి దిశగా సన్నద్ధం చేయడమొక్కటే శరణ్యం.

అందం తొందరగా కంటికి పాతబడి పోతుంది. శౌశీల్యానికి మాత్రమే ఎప్పుడూ నశించని ఆకర్షణ ఉంటుంది.



గురజాడ అప్పారావు

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.



కె.స్టాన్‌స్లావిస్కి

## ప్రజావాక్కు



### భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం

లక్నోలో వివాహ ఏర్పాట్ల మధ్య జరిగిన అగ్నిప్రమాదంలో నిశ్చితార్థం చేసుకున్న యువజంట మృతిచెందడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ విషాదం అగ్ని ప్రమాదాలు కేవలంప్రమాదవశాత్తూ జరిగేవికాదని, భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం వల్ల సంభవిస్తున్న మానవ నిర్మిత విపత్తులని మరోసారి గుర్తుచేసింది. నివాస ప్రాం తంలో నడుస్తున్న వాణిజ్య భవనంలో అత్యవసర నిష్క్ర మణ మార్గాలు లేకపోవడం లేదా పనిచేయకపోవడం వంటిలోపాలు భవనతనిఖీల్లోనే గుర్తించాల్సిన అంశాలు. అయినప్పటికీ అనేక చోట్ల అగ్నిమాపక అనుమతుల గడు వు ముగిసినా, భద్రతా పరికరాలు పనిచేయకపోయినా, తనిఖీలు నామమాత్రంగానే కొనసాగుతున్నాయి. ప్రమా దం జరిగిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారింది. ప్రతి నగరంలో నివాస ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వాణిజ్య భవనాలపై ముందస్తు సమాచారం లేకుండా అగ్ని భద్రతా తనిఖీలు నిర్వహించడం తప్పనిసరి చేయాలి.

- సి. సాయిరుత్విక్, శ్రీకాకుళం

### ఉద్యమకారులను గుర్తించాలి

తెలంగాణ తొలి దశ 1969, మలిదశ ఉద్యమం 2001 నుండి 2014 వరకు జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగుల గుర్తింపుకు ప్రాముఖ్యతఇవ్వాలి. మరీ ముఖ్యంగా మలిదశ ఉద్యమంలో వివిధయూనివర్సిటీ విద్యార్థులు, ఉన్నత విద్యలను అభ్యసించిన నిరుద్యోగులు ఇటీవలకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులను ప్రత్యేకంగా గుర్తించాలి. గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు తక్కువ సంఖ్యలో ఉండి నిధులు నియామకాల ఏకైక లక్ష్యం కోసం తెలంగా ణ రాష్ట్ర సాధనే ఊపిరిగా ఉద్యమించి ఇటీవల కాలంలో ఉద్యోగాలు సాధించిన ఉద్యమకారులకు తక్కువ సర్వీస్ సమస్యల పరిష్కారం కోసం వారికి స్పెషల్ ఇంక్రిమెంట్ ఆలోచనచేసి ఆచరణ చేపట్టాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### సాంకేతికత పట్ల అవగాహన అవసరం

నేడు సమాజంలో ప్రతి పనికి సాంకేతికత వినియోగం ఎక్కువగా అయింది. కావున ప్రతివిషయంలో సాంకేతికత పట్ల అవగాహన పెంచుకుని మన పనులకు ఇతరులపై ఎక్కువగా ఆధారపడకుండా మనమే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుంది.

### పరిశుభ్రత ప్రతి పౌరుడి కర్తవ్యం

నేడు కొందరు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం, ప్లాస్టిక్ సీసాలు, కవర్లు, ఆహార అవశేషాలు రోడ్లపై పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. చెత్తను నిర్లక్ష్యంగా పారేయడం వల్ల దుర్వాసన, దోమలు, ఈగలు పెరిగి అనేక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన వీధులు, పార్కులు, బహి రంగ ప్రదేశాలుకూడా అంతేశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది. పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం కూడా. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం. ఇతరులకు ఆదర్శంగా నిలుద్దాం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### హోటల్ లైసెన్సు రద్దు చేయాలి

సినిమా హాల్‌కి వెళితే అక్కడ ఉచిత టాయిలెట్స్ ఖచ్చితంగా ఉంటాయి. అలాగే హోటల్‌కువెళితే అక్కడ కూడా టాయిలెట్లు ఉంటాయి. అవి కనీస అవసరాలు. మరి నిత్యం విజయవాడ లోని బస్టాండుకు వేలాదిమంది వస్తుంటారు. బస్టాండులోని అరైవల్ దగ్గరున్న షిర్డీ హోటల్‌కు వేలాదిమంది భోజనం, టిఫిన్లు చేస్తుంటారు. అక్కడ హోటల్‌లో టాయిలెట్లు ఉండాలి. మొన్న ఆ హోటల్‌లో భోంచేసి యూరినల్స్ ఎక్కడ అని అడిగితే పక్కన ఉన్న ఐదురూపాయల టాయిలెట్లు చూపించారు. మీ హోటల్‌లో టాయిలెట్ లేదా అని అడిగితే లేదన్నారు. మరి టాయిలెట్ లేకుండా ఆ హోటల్‌కు లైసెన్స్ ఎలా ఇచ్చారు? ఆ అవసరం తీర్చాల్సిన బాధ్యత హోటల్ వారిదే. కనుక సంబంధిత అధికారులు తక్షణమే విజయవాడ ఆర్టీసీ బస్టాండులోని షిర్డీ హోటల్ లైసెన్స్ రద్దు చేయాలి. ఆర్టీసీ యాజమాన్యం వారు కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### అన్నదాత పట్ల చొరవ చూపాలి

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక కుదేలవుతున్న రైతన్నకష్టాలు వర్ణనాతీతం. అనాది నుంచి కర్షకుడికి అతివృష్టి, అనావృష్టి అవినాభావ సంబంధం అంటే అతిశయోక్తికాదు. అగ్నికిఆజ్యం పోయకుండా కల్తీ విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ సంబంధిత వనరులతో మూలిగే నక్కమీద తాటికాయపడినట్లు ఈ యేడాది రుతు పవనాలు ఆలస్యానికి కారణమయిన ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావంవల్ల పంటలకు కోలుకోలేని దెబ్బ. కేంద్ర రాష్ట్ర ప్రభు

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# విధానాలు, వివాదాలలో ఇథనాల్

ఇథనాల్ శక్తి సాంద్రత పెట్రోల్ కంటే తక్కువ కావడంతో, మైలేజీపై కొంత ప్రభావం ఉండటం సహజం. లీటర్ ఇథనాల్‌లో సుమారు 21మెగాజౌల్స్ శక్తి ఉండగా, పెట్రోల్‌లో అది 32 మెగాజౌల్స్ వరకు ఉంటుంది. అయితే ఇ-20లో కేవలం 20శాతం మాత్రమే ఇథనాల్ ఉండటంతో, మైలేజీ పై వాస్తవ ప్రభావం 2నుండి 4శాతంలోపే ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు, ఇథనాల్‌కు అనుకూలంగా వినిపించే ఒక సాంకేతిక వాదన కూడా ఉంది. శక్తిసాంద్రత తక్కువగా ఉన్నప్పటికీ, ఇథనాల్ ఆక్టేన్ సంఖ్య పెట్రోల్ కంటే గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. అధిక ఆక్టేన్ ఇంధనం ఇంజిన్‌లో అనియంత్రిత దహనం (నాకింగ్) సమస్యను తగ్గించి, తగిన విధంగా రూపకల్పన చేసిన ఇంజిన్లలో పనితీరును మెరుగు పరచగలదని సాంకేతిక నిపుణుల అంచనా. అయితే ఈ ప్రయోజనాలు ఎంత మేరకు సాధారణ వినియోగదారుడికి అందుతున్నాయన్నది ఇంకా చర్చనీయాంశంగానే ఉంది.



కృష్ణబాలాజి పల్లపోతు

దేశంలో రెండు దశాబ్దాలకు పైగా అమలవుతున్న ఇథనాల్ మిశ్రమ కార్యక్రమం ఇ-20 స్థాయికి అంటే 20 శాతానికి చేరుకోవడంతో దాని ప్రయోజనాలు, పరిమితులు, దీర్ఘకాలిక ప్రభావాలపై చర్చలు ఊపందుకున్నాయి. చమురు దిగుమతులనుకొంత మేర తగ్గించి విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడం, శిలాజ ఇంధనాలవల్ల ఏర్పడే కర్బన ఉద్గారాలను నియంత్రించడం, చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు అదనపు వినియోగావకాశాలు కల్పించి రైతుల ఆదాయం పెంచడం ఈ విధానం ప్రధాన లక్ష్యాలు. అయితే, ఆహార అవసరాలకు ఉపయోగపడే పంటలను ఇంధన ఉత్పత్తికి మళ్లించడం సమంజసమేనా? ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పుల వల్ల పంటల దిగుబడి తగ్గితే ఆ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలి? అన్న ప్రశ్నలు ప్రధానంగా వినిపిస్తూనే ఉన్నాయి. వాస్తవానికి, కేంద్ర ప్రభుత్వం 2003లో బ్రెజిల్, అమెరికా వంటి దేశాల తరహాలో ఇథనాల్ సమ్మిళితపెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహించడం ప్రారంభించింది. ఇథనాల్ అనే ఆల్కహాల్ రకానికి చెందిన సేంద్రీయ పదార్థం చెరకు, మొక్క జొన్న వంటి పంటలను పులియబెట్టడం ద్వారా ఉత్పన్నమవుతుంది. 2013-14లో దేశ సగటు ఇథనాల్ మిశ్రమం 2శాతానికి లోపే ఉండేది. అది క్రమంగా పెరుగుతూ, 2025 చివరి నాటికి 20శాతం లక్ష్యాన్ని గడువుకంటే ముందుగానే సాధించింది. దాంతో 2026 ఏప్రిల్ నాటికి దేశవ్యాప్తంగా ఇ-20 ప్రామాణిక పెట్రోల్‌గా ప్రకటించబడింది. ఈ లక్ష్య సాధన కోసం ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు. 2017-18లో సుమారు 500 కోట్ల లీటర్లు మాత్రమే ఉన్న ఇథనాల్ ఉత్పాదనా సామర్థ్యం 2023- 24 నాటికి 1,600 కోట్ల లీటర్లు దాటింది. మహా రాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో డిస్టిలరీల సంఖ్య భారీగా పెరగడంతో, ఆయా ప్రాంతాల్లో వ్యవసాయవాణిజ్య కార్యకలాపాలు ఊపందుకోవడం ఆశాజనకమైన పరిణామం. ఈ కార్యక్రమం ద్వారా గత పదేళ్లలో సుమారు లక్షా 63 వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆదా అయిందని, సంబంధిత రైతులకు పంట కొనుగోళ్లకు గాను లక్షా పదివేల కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని అధి కారిక అంచనాలు చెబుతున్నాయి. ఈ సంఖ్యలు, పరిణా మాలు స్థూలంగా ఆశాజనకంగానే కనిపిస్తున్నప్పటికీ, విధాన నిర్ణయం అమలులో ఉన్న లోటుపాట్లపై ఎక్కువ చర్చ జరుగుతోంది. ఎందుకంటే అత్యుత్తమమైన విధానాలను కూడా అమలులో లోపాల వల్ల చతికిలపడవచ్చన్నది అనేక సందర్భాల్లో రుజువైంది. ఇ-20పై సాధారణ ప్రజల నుండి ఎక్కువగా వినిపించే అభ్యంతరాలు మైలేజీ తగ్గుదల, వాహనాల దీర్ఘకాలిక పనితీరుపై దాని ప్రభావానికి సంబంధించినవి. ఇథనాల్ శక్తి సాంద్రత పెట్రోల్ కంటే తక్కువ కావడంతో, మైలేజీపై కొంత ప్రభావం ఉండటం సహజం. లీటర్ ఇథనాల్‌లో సుమారు 21మెగాజౌల్స్ శక్తి ఉండగా, పెట్రోల్‌లో అది 32 మెగాజౌల్స్ వరకు ఉంటుంది. అయితే ఇ-20లో కేవలం 20శాతం మాత్రమే ఇథనాల్ ఉండటంతో, మైలేజీ పై వాస్తవ ప్రభావం 2నుండి 4శాతం లోపే ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు, ఇథనాల్‌కు అనుకూలంగా వినిపించే ఒక సాంకేతిక వాదన కూడా ఉంది. శక్తిసాంద్రత తక్కువగా ఉన్నప్పటికీ, ఇథనాల్ ఆక్టేన్ సంఖ్య పెట్రోల్ కంటే గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. అధిక ఆక్టేన్





ఇంధనం ఇంజిన్‌లో అనియంత్రిత దహనం (నాకింగ్) సమస్యను తగ్గించి, తగిన విధంగా రూపకల్పన చేసిన ఇంజిన్లలో పనితీరును మెరుగుపరచగలదని సాంకేతిక నిపుణుల అంచనా. అయితే ఈ ప్రయోజనాలు ఎంత మేరకు సాధారణ వినియోగదారుడికి అందుతున్నాయన్నది ఇంకా చర్చనీయాంశంగానే ఉంది. లోకల్‌సర్కిల్స్ అనే ప్రముఖ పౌర వేదిక నిర్వహించిన సర్వే ప్రకారం 2023కు ముందు తయారైన వాహనాలను ఉపయోగిస్తున్న వారిలో 56శాతం మంది 10 శాతానికి పైగా మైలేజీ తగ్గిందని పేర్కొన్నారు. ప్రజల అనుభవానికీ, అధికారిక అంచనాలకు మధ్య ఉన్న ఈ గణనీయమైన వ్యత్యాసానికి గల కారణాలపై ప్రభుత్వం నుండి స్పష్టమైన, సంతృప్తికరమైన, గణాంకాలతో కూడిన వివరణ కోసం వినియోగదారులు ఎదురు చూస్తున్నారు. అలాగే, కొత్త వాహనాలను ఇ-20కు అనుగుణంగా తయారు చేస్తున్నప్పటికీ, ఇప్పటికే రోడ్లపై ఉన్న కోట్లాది వాహనాలపై దీర్ఘకాల ప్రభావం గురించి ఆందోళనలు కొనసాగుతున్నాయి. సర్వేల్లో దాదాపు 28శాతం మంది వాహనదారులు వివిధ సమస్యలను నివేదించారు. దీనిపై కూడా ప్రభుత్వం నుండి రాజకీయ ప్రకటనలే తప్ప గట్టి భరోసాలభించలేదు. ప్రజల్లో అసంతృప్తికి మరోకారణం పెట్రోల్‌లో కొంత భాగాన్ని స్థానికంగా, సాపేక్షంగా తక్కువ ధరలో లభ్యమయ్యే ఇథనాల్‌తో భర్తీ చేస్తున్నప్పటికీ, ధరలో ప్రయోజనం కనిపించడం లేదు. ఒకవైపు మైలేజీపై సందేహాలు, మరోవైపు వాహనాల పనితీరుపై ఆందోళనలు, దానికి తోడు ధరల్లో ఆశించిన తగ్గుదల లేకపోవడం వెరసిఇ-20పై అసంతృప్తికి కారణమవుతున్నాయి. ఇబ్బందులను స్వచ్ఛందంగా భరించడానికి సిద్ధపడుతున్నప్పుడు, కనీసం ధరల పరంగానైనా కొంత ఉపశమనం ఉండాలని వినియోగదారులు ఆశించడం సహజమే. ఇటీవలి కాలంలో మరో వాదన కూడా ప్రముఖంగా వినిపిస్తోంది 'నా వాహనం ఫలానా ఇంధనంతోనే నడవాలని కట్టడి చేయడం ఎంతవరకూ సబబు? మైలేజి, వాహనం తయారీ, ఇంజన్ పనితీరు, ఇంధనం ధర వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైనఇంధనాన్ని ఎంచుకునే అవకాశం నాకే ఉండటం సమంజసం కదా!'. బ్రెజిల్ వంటి దేశాల అనుభవంతో పోల్చుకుంటే, ఈ ఆవేదన అర్థవంతంగానే కనిపిస్తోంది. పర్యావరణ ప్రయోజనాల విషయంలో కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. ఇథనాల్ మిశ్రమం వల్ల కొన్నిఉద్గారాలు తగ్గుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా గాలి, నాణ్యతపై దాని సమగ్ర ప్రభావాన్ని నిర్ధారించే దీర్ఘకాలిక స్వతంత్ర అధ్యయనాలు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. మరోపక్క, దేశంలోని ప్రధాన నగరాల్లో వాయుకాలుష్యం ఇప్పటికీ ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతోంది. ఏవిధానమైనా దాని ఫలితాలను కొలవగలిగితేనే దానిపట్ల ప్రజల్లో విశ్వాసం బలపడుతుంది. ఇక్కడ మరో అంశం ఇథనాల్ ఉత్పత్తికి ప్రధానంగా ఉపయోగించే చెరకు పంట అత్యధిక నీటి వినియోగం కలిగిన పంటల్లో ఒకటి. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ఇథనాల్ ఉత్పత్తి కోసం చెరకుపండిస్తే, అది భూగర్భ జలాలపై అదనపు ఒత్తిడికి దారితీస్తుందని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంధన విషయంలో స్వయం సమృద్ధి సాధించడం అభిలషణీయమే. కానీ దానికోసం ఆహారోత్పత్తికి కావాల్సిన భూగర్భ జలాలను పణంగాపెట్టడం సమర్థనీయమైనది కాదు. భవిష్యత్తులో భారత్ ఇ30, ఇ50 లేదా ఇ85 వంటి అధిక ఇథనాల్ మిశ్రమాలవైపు అడుగులు వేయాలనుకుంటే, అలాంటి సమగ్రవ్యవస్థను కూడా దశలవారీగా నిర్మించాల్సి ఉంటుంది. రెండు దశాబ్దాల ప్రయాణం తర్వాత కూడా ఆ దిశగా మన పురోగతి పూర్తి సంతృప్తికరంగా ఉందని చెప్పలేం. ప్రస్తుతం ఇ20పై చర్చ జరుగుతున్నప్పటికీ, సమాంతరంగా బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 2026లో ఇ22, ఇ25, ఇ27, ఇ30 మిశ్రమాలకు సంబంధించిన ప్రమాణాలను ప్రకటించింది. ఇ85 మిశ్రమం కూడా పుణె, నాగ్‌పూర్ వంటి కొన్ని నగరాల్లో ప్రయోగాత్మకంగా అందు బాటులోకి వచ్చింది. ఇది సాధారణ పెట్రోల్ కంటే సుమారు రూ.20 తక్కువ ధరకు లభిస్తున్నప్పటికీ, మైలేజీ, ధరలోని రాయితీ మైలేజీ తగ్గుదలకు తగినంతగా ఉందా అన్నఅంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. 15 ఐసోబ్యుటినాల్ కలపడం ద్వారా ఈ తరహా డీజిల్ ఉత్పత్తి చేసే అవకాశాలు ప్రస్తుతం పరిశీలన దశలో ఉన్నాయి. చివరగా, ఇథ నాల్ విధానం విజయవంతమైందా లేదా అన్నది నిర్ణయిం చేది పారదర్శక గణాంకాలు, ఫలితాలను కొలవ డానికి స్పష్ట మైన ప్రమాణాలు, అధ్యయనాలు, ప్రజల అనుభవాలే కానీ ఆర్భాటమైన ప్రకటనలు, నినాదాలు,

# చేపల రైతు చేతుల్లో దేశ ఆహార భద్రత



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం జూలై 10న భారత దేశం జాతీయ చేపల రైతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. దేశ ఆహార భద్రతకు, పోషకాహార అవసరాలకు తోడ్పడుతున్న మత్స్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న లక్షలాది చేపల రైతులు, మత్స్యకారులు, ఆక్వా ప్రెన్యూర్ల అంకిత భావానికి, కృషికి గుర్తింపుగా ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. ఇది కేవలం ఒక రోజువేడుక మాత్రమే కాకుండా, దేశమత్స్య పారిశ్రామిక అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రేరణాత్మక దినంగా నిలుస్తోంది. ఈ దినోత్సవాన్ని జూలై 10న జరుపుకోవడానికి ఒక ప్రత్యేక నేపథ్యం ఉంది. 1957లో ఇదే తేదీన, ప్రముఖ భారతీయ మత్స్య శాస్త్ర వేత్తలు డాక్టర్ హీరాలాల్ చౌదరి, డాక్టర్ కె.హెచ్. అలీకున్ని ఒడిశాలోని అంగుల్‌లో మేజర్ కార్ప్ చేపలపై హైపోఫిసేషన్ అనే శాస్త్రీయ సాంకేతికతను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సాంకేతికత ద్వారా చేపల ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. దీని ఫలితంగా దేశంలో వాణిజ్య ఆక్వాకల్చర్‌కు బలమైన భూమిక ఏర్పడింది. మత్స్య పాలనలో శాస్త్రీయత, ఉత్పాదకత పెరిగి నీలి విప్లవానికి నాంది పలికింది. నీలి విప్లవం ఫలితంగా భారత దేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద చేపల ఉత్పత్తి దారుగా నిలిచింది. దేశం మొత్తంలో చేపల ఉత్పత్తిలో సుమారు 65 శాతం వాణిజ్య ఆక్వాకల్చర్ ద్వారానే లభిస్తోంది. 2023-24 సంవత్సరానికి గాను భారత్‌లో చేపల ఉత్పత్తి సుమారు 174లక్షల మెట్రిక్ టన్నులు కాగా, వీటిలో 131లక్షల మెట్రిక్ టన్నులు ఆక్వాకల్చర్ నుంచి లభించాయి. అంతేకాకుండా, దేశీయ మత్స్య ఉత్పత్తిలో భారత్ వాటా ప్రపంచ స్థాయిలో 8శాతంగా ఉంది. ఈరంగం దాదాపు2.8కోట్ల మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జీవనాధారంగా మారింది. ఈ రంగంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తెలంగాణ, కేరళ, గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ముందంజ




లో ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోని చేపల ఉత్పత్తిలో దాదాపు 35శాతం వాటాను కలిగిఉంది. సరైన విధానాలు, సాగు కోసం అనుకూల వాతావరణం, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో ఈ రాష్ట్రాలు మత్స్య రంగంలో అత్యుత్తమ స్థానాలను ఆక్రమించాయి. కేంద్ర ప్రభుత్వం నీలి విప్లవాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన వంటి పథకాలను ప్రవేశ పెట్టింది. ఈ పథకం ద్వారా చేపల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, పోస్ట్‌హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, శీతల భద్రపరిచే భవనాలు, రవాణా సదుపాయాలు, మార్కెటింగ్ మద్దతు వంటి రంగాల్లో అభివృద్ధికి పునాదులు వేశాయి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల పాత్రను పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. 2023-24లో పిఎమ్ఎమ్ఎస్ కింద దాదాపు ..2,500 కోట్ల మేర బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. నూతన ఆవిష్కరణలతో బయోఫ్లాక్, ఆర్సీఆర్ఎస్, ఇంటెన్సివ్ కల్చర్ పద్ధతులు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తిని అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. నీటి వనరుల సమర్థ వినియోగం, ఆరోగ్య సంరక్షణ, చేపల నిర్వహణ వంటి అంశాల్లో శాస్త్రీయ మార్గదర్శకాలు ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే, ఈరంగం ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా తక్కువ కావు. నీటి కాలుష్యం, సకాలంలోమార్కెట్ మద్దతు లేకపోవడం, సరైన ధరకే విక్రయానికి అవకాశాలు లేకపోవడం, రవాణా లోపాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. జలవనరుల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కూడా తక్షణ పరిష్కారం కోరుకుంటున్నాయి. జాతీయ చేపల రైతుల దినోత్సవం సందర్భంగా కేంద్రం, రాష్ట్రాలస్థాయిలో అవార్డులు, సన్మానాలు, శిక్షణా శిబిరాలు, ప్రదర్శనలు, సెమినార్లు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించడం ద్వారా మత్స్యరంగ అభివృద్ధికి కొత్త దిక్సూచి చూపే ప్రయత్నం జరుగుతోంది. ఈ వేదికల్లో రైతులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు పరస్పరంగా జ్ఞానాన్నిపంచుకుంటూ వ్యవస్థను మెరుగు పరిచే మార్గాలుఅన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ చేపల రైతుల దినోత్సవం కేవలం స్మరణ దినంగా మాత్రమే కాక, మత్స్య రంగానికి విశిష్ట దిశానిర్దేశం చేసే ఒక ఉద్యమంగామారాలి. ప్రతి నీటి రైతు భారత ఆహార భద్రతకు కాపలా దారుడిగా నిలుస్తున్నాడు. వారి శ్రమకు, అంకిత భావానికి గౌరవం తెలుపడమే ఈ దినోత్సవ అసలైన ఉద్దేశం. ●

# నైపుణ్య విద్యే ఉద్యోగ భద్రతకు పునాది

సి.హెచ్.ప్రతాప్

దశాబ్దాలుగా భారతదేశంలో ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సులనే ఉపాధికి భరోసానిచ్చే విద్యగా భావించే అభిప్రాయం బలంగా నెలకొంది. మంచి ర్యాంకు వస్తే ఇంజినీరింగ్, అత్యుత్తమ ర్యాంకు వస్తే మెడిసిన్ అనే భావన ఇప్పటికీ చాలామంది తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. అయితే మారుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక విప్లవం, సేవారంగ విస్తరణ, నూతన పరిశ్రమల ఆవిర్భావం ఈ అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. నేటి ఉద్యోగ విపణిలో డిగ్రీ కంటే నైపుణ్యానికే ఎక్కువ విలువ లభిస్తోంది. కేంద్ర గణాంకాల ప్రకారం 2022-23లో భారతదేశంలో సుమారు 1.09 కోట్ల మంది ఉన్నత విద్యను పూర్తిచేశారు. అయితే ఇండియా స్కిల్స్ రిపోర్ట్ ప్రకారం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఉన్న పట్టభద్రుల శాతం కేవలం 55శాతం మాత్రమే. అంటే విద్య పూర్తిచేసిన ప్రతి ఇద్దరిలో ఒకరు మాత్రమే ఉద్యోగానికి తగిన నైపుణ్యాలతో బయటకు వస్తున్నారన్న మాట. ఇదే భారత విద్యా వ్యవస్థ, పరిశ్రమల అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. ప్రతి సంవత్సరం దేశంలో సుమారు 11 నుంచి 12 లక్షల మంది ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరుతుండగా, ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందే అవకాశం మాత్రం సుమారు 70నుంచి 80 వేల మంది విద్యార్థులకు మాత్రమే లభిస్తోంది. మిగిలిన లక్షలాది మంది యువతకు ఇతర రంగాల్లో అవకాశాలు కల్పించడం కాలానుగుణ అవసరం. అందుకే ఉపాధి అవకాశాలను కేవలం రెండు కోర్సులకు పరిమితం చేయడం సరైన దృక్పథం కాదు. నేటి ప్రపంచంలో డేటా సైన్స్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత, క్లౌడ్ కంప్యూటింగ్, డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. పరిశ్రమల అంచనాల ప్రకారం డేటా సైన్స్, కృత్రిమ మేధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు సంవత్సరానికి 15 నుంచి 20 శాతం చొప్పున పెరుగుతున్నాయి. అదే విధంగా ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో కూడా నిపుణుల అవసరం గణనీయంగా పెరుగుతోంది. సేవారంగం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రధాన చోదకశక్తిగా మారింది. దేశ జీడీపీలో ఈరంగం వాటా 55నుంచి 60శాతం వరకు ఉంది. హాస్పిటాలిటీ, టూరిజం, ఫుడ్ టెక్నాలజీ, హెల్త్‌కేర్,



ఫార్మసీ, బయోటెక్నాలజీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, లాజిస్టిక్స్, ఫ్యాషన్ డిజైన్, యానిమేషన్, గేమ్ డిజైన్, డిజిటల్ మార్కెటింగ్, ఫిల్మ్ టెక్నాలజీ, అగ్రిటెక్, ఫిన్‌టెక్ వంటి రంగాల్లో వేగంగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. కొన్ని రంగాల్లో వార్షిక నియామకాల వృద్ధి 8 నుంచి 12 శాతం వరకు నమోదవుతోంది. ప్రతి సంవత్సరం దేశంలో 25 నుంచి 30లక్షల మంది యువత ఐటీఐలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, వృత్తి శిక్షణా సంస్థల్లో చేరుతున్నారు. సరైన శిక్షణ పొందిన అభ్యర్థులకు దేశీయంగానే కాక విదేశాల్లో కూడా మంచి అవకాశాలు లభిస్తున్నాయి. ముఖ్యంగా సమాచార సాంకేతికం, ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, పారిశ్రామిక నిర్వహణ, వెల్డింగ్ ఆటోమేషన్ వంటి రంగాల్లో విదేశీ నియామకాలు పెరుగుతున్నాయి. ఇంటర్న్‌షిప్‌లకు కూడా నేటి ఉద్యోగ విపణిలో విశేష ప్రాధాన్యం ఏర్పడింది. పరిశ్రమల అధ్యయనాల ప్రకారం ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థుల్లో 30నుంచి 60 శాతం మంది అదే సంస్థల్లో ఉద్యోగాలు పొందుతున్నారు. మరోవైపు, పరిశ్రమల్లో నైపుణ్యాల కొరత కారణంగా సుమారు40నుంచి 50 శాతం ఉద్యోగాలకు అదనపు శిక్షణఇవ్వాల్సి వస్తోందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య బలమైన అనుసంధానం అవసరాన్ని స్పష్టంచేస్తోంది. ప్రభుత్వం కూడా విద్యావిధానంలో సమతుల్య దృక్పథాన్ని అవలంబించాలి. ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో, నైపుణ్యాధారిత, బహుళశాఖల, వృత్తి విద్యా కోర్సులకు కూడా అంతే ప్రాధాన్యం కల్పించాలి. ప్రతి జిల్లాలో ఆధునిక స్కిల్ యూనివర్సిటీలు, ఫినిషింగ్ స్కూల్స్, పరిశ్రమల భాగస్వామ్యంతో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పాఠశాలస్థాయి నుంచే కెరీర్ కౌన్సెలింగ్‌ను తప్పనిసరి చేసి, విద్యార్థుల అభిరుచి, సామర్థ్యానికి అనుగుణంగా కోర్సుల ఎంపికకు మార్గనిర్దేశం చేయాలి. స్టార్టప్‌లు, స్వయం ఉపాధి, డిజిటల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి. దేశ అభివృద్ధికి వైద్యులు, ఇంజినీర్లు ఎంత అవసరమో, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, ఫార్మసీ పరిశోధకులు, బయోటెక్నాలజిస్టులు, డేటా విశ్లేషకులు, డిజైనర్లు, ఆరోగ్య సేవల నిపుణులు, సృజనాత్మక రంగాల ప్రతిభావంతులు కూడా అంతే అవసరం. ఉపాధిని నిర్ణయించేది కోర్సు కాదు. కాలానుగుణ నైపుణ్యం, నిరంతర అభ్యాసం, సృజనాత్మకత, నవకల్పన పట్లఆసక్తి. ఈఅవగాహన విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, విధాన నిర్ణేతల్లో పెరిగినప్పుడే భారత యువశక్తి ప్రపంచ ఉద్యోగ విపణిలో మరింత సమర్థంగా నిలబడగలదు. ●

# గుంటూరు వార్త

## నాణ్యమైన విద్య - ఉపాధి కల్పనకు పెద్దపీట

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై9, ప్రభాతవార్త: ఏఎన్‌యు అభివృద్ధిలో ఇంజనీరింగ్ కళాశాలకు ప్రత్యేకస్థానం ఉంది. 2009కు ముందు ఏఎన్‌యులో పీజీ సైన్స్, ఆర్ట్స్ కోర్సులే ఉండేవి. ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు తరువాత వర్సిటీ ముఖచిత్రమే మారిపోయింది. దూరవిద్యా కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ కళాశాలకు తొలిరోజుల్లో డైరెక్టర్‌గా ఆచార్య ఎం.రామిరెడ్డి, ఆచార్య వెంకటేశ్వరరెడ్డిలు వ్యవహరించారు. ఆతరువాత కాంట్రాక్ట్ పద్ధతిలో ఆచార్య సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డిలు చాలా ఏళ్ళు ప్రిన్సిపాల్స్‌గా, డీన్స్‌గా వ్యవహరించి వర్సిటీ గుర్తింపును రెట్టింపు చేశారు. వారు వర్సిటీ వదిలివెళ్ళిన తరువాత కళాశాలకు ఎవరు ప్రిన్సిపాల్‌గా వస్తారో అనే సందేహాల నడుమ అక్కడ పనిచేసే వారిలోనే తీవ్రపోటీ నెలకొంది. అలాగే కొందరు వారిలో వారు ఒకరిపై ఒకరు పిర్యాదులు చేసుకున్నారని కూడా తెలిసింది. ఈక్రమంలో ఎవరూ ఊహించని విధంగా వీసి ఆచార్య కె.గంగాధరరావు ఫిజిక్స్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌లలో ఒకరిగా ఉన్న ప్రొఫెసర్ చేబ్రోలు లింగరాజును ప్రిన్సిపాల్‌గా నియమించి అందరిని ఆశ్చర్యానికి గురిచేశారు. ఒక బాధ్యతలు చేపట్టిన లింగరాజు తొలినాళ్ళలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నా అవి ఇబ్బందులుకావు కళాశాలపై పట్టు సాధించే అంశాలుగా తాను మార్చుకున్నారు. కాలం గిర్రునతిరిగి ఏడాది పూర్తయింది. ఈ ఏడాదిలో చెప్పుకునే సంస్కరణలు వేళ్ళపై లెక్కించొచ్చు కానీ ఆయన మార్కు మాత్రం స్పష్టంగా కనిపించింది. పాలనలో అందరిని భాగస్వాములుగా చేశారు. ప్రతీ ఒక్కరికి బాధ్యతలు అప్పగించి కళాశాలకు తమవంతు సేవలను చేసేలా అధ్యాపకులను ప్రోత్సహించారు. ప్రతీరోజు క్లాస్‌వర్క్ జరుగుతుందో లేదో నేరుగా క్లాస్‌రూమ్ దగ్గరకు వెళ్ళి పరిశీలించేవారు. టైంటేబుల్ ప్రకారం ప్రాక్టికల్స్, ల్యాబ్ వర్క్‌లు ఇలా ప్రతీ విషయంలో అన్నీ తానై పర్యవేక్షించారు. ఈ ఏడాదిలో స్పేస్ సైన్స్ టెక్నాలజీ కోర్సు, సర్వీస్‌లో ఉన్న ఇంజనీర్‌లకు ఈవెనింగ్ సమయాల్లో ఎంటెక్ కోర్సులు ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ ద్వారా మార్పు రావాలని నిరంతరం ప్రత్యేక శిక్షణ తరగతులు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్‌లు నిర్వహించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 150-200 వరకు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ సంస్థ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తుంది. నాణ్యమైన విద్య ద్వారా నైపుణ్యాలు పెంచి, ఉన్నతస్థానాలలో విద్యార్థులను నిలిపేందుకు తనవంతు కృషిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు నిర్వహించి దేశస్థాయిలో నైపుణ్యంగల ప్రముఖులను ఆహ్వానించి విద్యార్థులకు, పరిశోధకులకు మార్గనిర్దేశకత్వం చేస్తున్నారు. పాలనలో వీసి ఆచార్య గంగాధరరావు, రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంలు ఆయనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండ పూర్తి సహకారంతో కళాశాల అభివృద్ధి ప్రత్యేకతను సంతరించుకుంది.



## స్నాతకోత్సవానికి వర్సిటీలో ఏర్పాట్లు



ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై9, ప్రభాతవార్త: ఏఎన్‌యులో పెండింగ్‌లో ఉన్న స్నాతకోత్సవాలను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అందులోభాగంగా 41వ స్నాతకోత్సవంను నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. 2018-19విద్యా సంవత్సరంలో పీహెచ్‌డిలు, పీజీలు, ప్రొఫెషనల్, డిప్లమా, డిగ్రీలు పూర్తిచేసినవారు దూరవిద్యలో కూడా డిగ్రీలు పొందిన వారు, బంగారుపతకాలు సాధించిన వారు. ప్రైజ్‌లు పొందిన వారు దరకాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 31లోగా అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవల్సి ఉంది. రానున్న రోజుల్లో మరో రెండు స్నాతకోత్సవాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

**డిగ్రీ వన్‌టైం ఆపర్చునిటీ గడువుపెంపు**

వర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సులకు వన్‌టైం ఆపర్చునిటీ కింద దరకాస్తు చేసుకునే గడువును పొడిగించినట్లు ఏసిఇ రెడ్డి ప్రకాశరావు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆగస్ట్ 30వ తేదీలోగా ఫీజులు చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌నుంచి పొందవచ్చునన్నారు.

## ప్రజల వద్దకే శాసనసభ్యుడు: డయల్ యువర్ ఎమ్మెల్యే సూపర్ హిట్

బాపట్ల,జూలై9,ప్రభాతవార్త ప్రతినిధి: బాపట్ల నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం అశేష జనవాహిని మద్దతుతో అద్భుత విజయవంతమైంది. గురువారం జరిగిన ఈ వినూత్న కార్యక్రమంలో నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో ఫోన్ లైన్ల ద్వారా ఎమ్మెల్యేను సంప్రదించారు.

**నేరుగా ఎమ్మెల్యేతోనే :** సాధారణంగా ప్రజాప్రతినిధులను కలవాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, స్వయంగా ఎమ్మెల్యే ఫోన్ లైన్ లోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామాలు, వార్డుల్లోని వీధి దీపాలు, తాగునీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల దుస్థితి వంటి పలు దీర్ఘకాలిక సమస్యలను ప్రజలు నేరుగా నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకెళ్లారు.




**అధికారులకు క్లాస్.. తక్షణ పరిష్కారానికి ఆదేశం:**

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తక్షణమే స్పందించారు. కార్యక్రమం జరుగుతుండగానే సంబంధిత శాఖల అధికారులతో లైన్ లోకి వెళ్లిన ఆయన, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు. అర్జీలు అందిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఎమ్మెల్యే కొన్ని అత్యవసర సమస్యల పరిష్కారానికి అధికారులకు ఫోన్ లోనే స్పష్టమైన (డెడ్‌లైన్) విధించారు.

**ప్రజల్లో హర్షాతిరేకాలు:** తమ సమస్యలను ఎంతో ఓపికగా వినడమే కాకుండా, తక్షణమే అధికారులను ఆదేశించి పరిష్కార మార్గం చూపిన తమ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారి చొరవపై బాపట్ల నియోజకవర్గ ప్రజలు, మేధావులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని వారు కోరుకుంటున్నారు.

## బుక్ కాల్స్ పెండింగ్ లేకుండా చేయాలి

బాపట్ల,జూలై9,ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్యుమరేషన్ ఫారం తీసుకొని పూర్తి చేసి ఇవ్వ కుంటే ఓటరు జాబితా లో మీకు ఓటు ఉండదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ పై ఈఆర్ఓ లు,ఏఈఆర్ఓ లు,మున్సిపల్ కమిషనర్లు,తహశీల్దార్లు,సూపర్ వైజర్లు,బియల్ఓ లు,ఎలక్షన్ డిటి ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూఎన్యుమరేషన్ ఫారం తీసుకొని పూర్తి చేసి న తర్వాత ఫారం ఇవ్వ కుంటే ఓటరు జాబితా లో పేరు ఉండదని తెలిపారు.బుక్ కాల్స్ పెండింగ్ లేకుండాపూర్తి చేయాలన్నారు. మరణించిన, వర్మనెంట్ స్విటింగ్,డూప్లికేట్ కు సంబంధించి బియల్ఓ లతో మాట్లాడి వారి సహాయం తీసుకోవాలన్నారు.నేడు బియల్ఓ లు అందరూ బియల్ఓ ల పరిధిలోని బియల్ఏ లతో సమావేశం ఏర్పాటు చేసి బియల్ఏ ల నుండి సంతకాలు తీసుకొని అప్ లోడ్ చేయాలనిఆదేశించారు.డిజిటలైజేషన్ చేయలేక పోయిన వారి జాబితా ఉండాలన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గాల వారి గా మరియు మండలాల వారిగా సర్ పై సమీక్ష నిర్వహించారు.ఇంకా 5 రోజులు మాత్రమే ఉందని మీ పరిధిలోని పెండింగ్ లో ఉన్న వాటిని పూర్తి చేయాలన్నారు. చీరాల నియోజకవర్గం పరిధిలోని ప్రతి బి యల్ఓ 62 చేయవలసి ఉంటుందన్నారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలో ప్రతి బియల్ఓ 76 చేయవలసి ఉంటుందని,బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రతి బియల్ ఓ 80 చేయాలని తెలిపారు. రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బియల్ఓ 70 చేయాలన్నారు. ఏ ఒక్కరూ మిస్ కాకూడదని బియల్ఓ లను ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, ఎలక్షన్ పర్యవేక్షకులు షఫీ,తదితరులు పాల్గొన్నారు.




## ఆరాధన...ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేశన

పిట్టలవానిపాలెం,జూలై9,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలోని చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన బగళాముఖీ అమ్మవారి దేవస్థానం గురువారం భక్తుల కోలాహలం, ప్రముఖుల సందర్శనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రాకతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వెలువడుతున్నఆరాధన మాసపత్రికలో ఈ నెల సంచికలో చందోలు బగళాముఖీ అమ్మవారి ఆలయ విశేషాలను, స్థల పురాణాన్ని అత్యంత ఆకర్షణీయంగా ఆర్టికల్‌గా ప్రచురించారని ,దీనిని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆవిష్కరించారని ఆలయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ చందోలు అమ్మవారి ఆలయం బాపట్ల ప్రాంతానికే మణిహారం.ఆలయ మహిమలను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసేలా,మాసపత్రికలో ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన దేవాదాయ శాఖ కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు.ఇది భక్తులకు,పర్యాటకులకు ఆలయ గొప్పతనాన్ని మరింతగా తెలియజేస్తుందని కొనియాడారు.చందోలు అమ్మవారి కృపతో బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటక రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామని,భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రస్ట్ బోర్డు,అధికారులు సమన్వయంతో పని చేయాలి అని పిలుపునిచ్చారు.రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ చీఫ్ ఇంజనీర్ వీ.కే. విజయశ్రీ అమ్మవారిని దర్శించుకుని,ఆలయ పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తుల కోసం చేపట్టాల్సిన రహదారి అనుసంధానంపై ట్రస్ట్ బోర్డు సభ్యులతో ఆమె సమీక్షించారు.ఆధ్యాత్మిక కేంద్రాలను అభివృద్ధి చేయడం ద్వారా భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,ఆలయానికి వచ్చే రహదారుల మెరుగుదలకు సానుకూల చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్ ఆలయాన్ని సందర్శించి, భక్తులకు అందిస్తున్న ప్రసాదాల నాణ్యత, ఆలయ పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు.అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. సివిల్ సప్లై అధికారులతో కలిసి ఆయన పలు సూచనలు చేశారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి జి. నరసింహామూర్తి మాట్లాడుతూభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.వీఐపీల సందర్శనతో ఆలయ కీర్తి మరింత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి, బోర్డు సభ్యులు వక్కలగడ్డ ప్రసాదు,ఎనకెపల్లి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రహదారుల చీఫ్ ఇంజనీర్ వెంట డిప్యూటీ ఇంజనీరు,అసిస్టెంట్ ఇంజనీర్లు సివిల్ సప్లై అధికారులు పాల్గొనడం ఈ పర్యటనకు మరింత ప్రాముఖ్యతను సంతరించి పెట్టిందని అన్నారు.



## సిఎం సహకారంతో రేపల్లె మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా: మంత్రి అనగాని

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:ద్వితీయ శ్రేణి స్థాయి కలిగిన రేపల్లె పురపాలక సంఘం స్పెషల్ గ్రేడ్ స్థాయి వంటి చారిత్రాత్మక మైలురాయిని సాధించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారం లభించిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.1956లో తృతీయశ్రేణి,1965లో ద్వితీయ శ్రేణి మున్సిపాల్టీగా కొనసాగుతున్న రేపల్లె పట్టణంలో ఆదాయ వనరులు,ఆర్థిక ప్రమాణాల ప్రగతి ఆధారంగా స్పెషల్ గ్రేడ్‌గా రూపాంతరం చెందటం అభినందనీయమని అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరయ్యే భారీ నిధులు,గ్రాంట్లతో రేపల్లె పట్టణాభివృద్ధి వేగవంతం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రేపల్లె నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి,పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి సిఎం చంద్రబాబు నాయుడు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.రేపల్లె పురపాలక సంఘానికి స్పెషల్ గ్రేడ్ లభించిన సందర్భంగా అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ అధికారులు,సిబ్బందికి,సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఓటర్ల జాబితాను పారదర్శకంగా పూర్తిచేయాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియను నిర్ణీత వ్యవధిలో పారదర్శకంగా పూర్తి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు.గురువారం నగరం మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రేపల్లె నియోజకవర్గంలో అట్టడుగు స్థానంలో ఉన్న బిఎల్‌వో పనితీరును సమీక్షించారు.171,172 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను బిఎల్‌వో నుండి అడిగి తెలుసుకున్నారు. జంగాలకాలనీలో నివాసం ఉంటున్న వారు ఎక్కడి నుండో వచ్చి స్థిరపడ్డారని, వీరికి 2002లో ఓట్లు లేవని,వీరు తల్లిదండ్రుల వివరాలు చెప్పలేక పోతున్నారని బిఎల్‌వో తెలియజేశారు.స్పందించిన కలెక్టర్ నో మ్యాపింగ్ కింద మ్యాపింగ్ చేసి డిజిటలైజేషన్ చేయాలని చెప్పారు.కాలనీవాసుల సమస్యలను కమ్యూనిటీ హాలులో విని పరిష్కారమార్గాన్ని తెలియజేశారు.అనంతరం ఈపూరుపాలెం సచివాలయం పరిధిలోని మీసాలవారిపాలెంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు.బిఎల్‌వో పరిధిలో మిగిలిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి మ్యాపింగ్,డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కేవలం ఐదు రోజుల వ్యవధి ఉన్నందున ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారిణి బి.శ్రీదేవి,నగరం మండల తహశీల్దార్ నాంచారయ్య,ఎంపిడివో శ్రీనివాసరావు,సూపర్‌వైజర్లు,బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు ఆట పాటల విద్యాభ్యాస కృత్యాలతోనే మెరుగైన ఫలితాలు

గుంటూరు విద్య జులై 9 ప్రభాతవార్త : చిన్నారులలో అభ్యాసన కృత్యాలు మరింతగా మెరుగుపడటానికి ప్లే స్కూల్ విధానం ఎంతో ఉత్తమమైనదని అలాంటి వినూత్నమైన విధానాలను బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ యాజమాన్యం అమలు చేయడం ఎంతైనా అభినందనీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గళ్ళ మాధవి అన్నారు .విద్యానగర్ లో బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ ప్రారంభ కార్యక్రమానికి గళ్ళ మాధవి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్లే స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ కర్క్యులం, సిలబస్ బోధన విధానం చిన్నారుల అభ్యాసన సామర్థ్యాలు తదితర వాటి గురించి స్కూల్ డైరెక్టర్ రాధికను అడిగి తెలుసుకున్నారు. చిన్న ప్రాయం లోనే చిన్నారులకు ఆటపాటలతో ఆధునిక విధానంలో బోధన జరపటం వలన అభ్యాసన కృత్యాలు ఎంతగానో మెరుగుపడతాయని గల్లా మాధవి పేర్కొన్నారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ రాధిక మాట్లాడుతూ ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా చిన్నారులు, విద్యాభ్యాస ప్రక్రియతో అనేక విషయాలను సిలబస్ పరంగా అభ్యసిస్తారన్నారు. ఈ స్కూల్లో ముఖ్యంగా చిన్నారుల భద్రతకు రక్షణకు పూర్తిస్థాయి చర్యలను తీసుకుంటున్నామని, టీచర్ల వ్యక్తిగత శ్రద్ధ 100 ఉంటుందని పిల్లలు ఆడుకోవడానికి విశాలమైన ప్రాంగణం ఉందని తద్వారా చిన్నారుల్లో మానసిక ఉల్లాసం అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఇప్పటికే మా ప్లే స్కూలు లు దేవాపురంలోని కృష్ణ నగర్ పార్క్ ఎదురు, జెకెసి నగర్ ఒకటో లైన్ లో ఉన్నాయని వెల్లడించారు.

## ఓటర్లకు అలర్ట్ గణన పత్రం సమర్పణకు 6 రోజులే గడువు ....

బాపట్ల,జూలై9,ప్రభాతవార్త: పట్టణ ఓటర్లు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ వివరాలను ధృవీకరించుకునేందుకు సమయం వేగంగా ముగిసిపోతోంది. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గణన పత్రం సమర్పించాలని బాపట్ల పురపాలక సంఘం కమీషనర్ ఎం.హాసీని తెలిపారు.ఈ సందర్భంగా గురువారం అమె మాట్లాడుతూ ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో ఆరు రోజులు మాత్రమే (జూలై 14 వరకు) గడువు ఉందన్నారు. ఓటర్లు తక్షణమే స్పందించాలన్నారు.వివరాల ధృవీకరణకే ఈ ప్రక్రియ ఓటరు జాబితాలో మీ పేరు యథావిధిగా కొనసాగాలన్నా.వ్యక్తిగత వివరాలు,చిరునామా,కుటుంబ సభ్యుల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సరిచూసుకోవాలన్నా ఈ గణన పత్రం సమర్పించడం అత్యంత కీలకమన్నారు.భవిష్యత్తులో ఓటు హక్కుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు.ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉందని ఆమె తెలిపారు.ఓటర్ల సౌకర్యార్థం గణన పత్రాలను స్వీకరించేందుకు మున్సిపల్ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసిందని,స్థానిక బూత్ లెవెల్ అధికారిని నేరుగా కలవవచ్చునని,సచివాలయాలు:సంబంధిత గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అందజేయవచ్చునన్నారు.సహాయ కేంద్రాలు:పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రాలను సంప్రదించి అందజేయాలన్నారు.డిజిటల్ మార్గంకేంద్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సులువుగా పూర్తి చేయవచ్చునన్నారు.హెల్ప్‌డెస్క్ ఏర్పాటుఈ ప్రక్రియపై ఏవైనా సందేహాలున్నా, పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నా ఓటర్ల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ నెంబరును అందుబాటులోకి తెచ్చారు. 9849908208నెంబరుకు కాల్ చేసి సమాచారం పొందవచ్చని అధికారులు తెలిపారు.గతంలో ఓటరుగా నమోదై, ప్రస్తుతం ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా గణన పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాలి. గడువు ముగిసేవరకు వేచి చూడకుండా, వెంటనే మీ ప్రాంత పరిధిలోని బిఎల్‌వో ను సంప్రదించి ఓటు హక్కును భద్రపరుచుకోవాలని అమె కోరారు.

## వైకాపా నాయకుల ఐక్యతారాగం...



రేపల్లె-ప్రభాతవార్త

రేపల్లె నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి.ప్రతిపక్ష పార్టీగా ముద్రపడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యతారాగం ఆలపించడంతో ఆ పార్టీ కార్యకర్తలలో నెలకొన్న సందిగ్ధావస్థ వీడిపోయింది.రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన డాక్టర్ ఈవూరు గణేష్ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్నంత వరకూ వైకాపా కార్యకర్తలు ఆయన వెంట నడిచారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైకాపాలో స్తబ్ధత నెలకొంది.ఈ తరుణంలో రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్తగా పీటా నాగమోహన్‌కృష్ణను పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియమించారు.రేపల్లె నియోజకవర్గంలో పర్యటనలు సాగిస్తూ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యకర్తలను కలుపుకుపోతున్నారు.అంతకముందు వరకు గణేష్ వెంట నడచిన కార్యకర్తలలో సందిగ్ధావస్థ నెలకొంది.ఇదిలా ఉంటే కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి విధివిధానాలు నచ్చని ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు కాం గ్రెస్ పార్టీని వీడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వరుసగా మూడు పర్యాయాలు రేపల్లె నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ తనకంటూ ప్రజాదరణకు కొరతలేదు.ఎప్పుడైతే కాంగ్రెస్‌ను వీడారో కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు,మాజీ ప్రజాప్రతినిధులు సైతం మోపిదేవి శ్రీనివాసరావును అనుసరించారు.వైకాపాలో చేరిన సమయంలో జగన్ వద్దనే రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ ఉన్నారు.నాగమోహన్‌కృష్ణను రేపల్లె నియోజకవర్గం నుంచి గెలిపించే బాధ్యతను రాజకీయవేత్త మోపిదేవి శ్రీనివాసరావుకు అప్పగిస్తూ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవిని కేటాయిస్తానని జగన్మోహన్‌రెడ్డి బహిరంగంగా ప్రకటించారు.రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో వైకాపా విజయానికి తన వంతు ప్రభావితం చేస్తానని మోపిదేవి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.నియోజకవర్గ కేంద్రమైన రేపల్లెలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యాలయం లేదు.నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ,ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావులకు సొంత కార్యాలయాలు ఉన్నాయి.దీంతో ఎవరికివారే నియోజకవర్గంలో పర్యటిస్తూ వైకాపాను బలోపేతం చేసే పనిలోపడ్డారు.వైకాపాలో కొనసాగుతున్న కార్యకర్తలు ఏ నాయకుడి వైపు వెళ్ళాలో తెలియని అయోమయంలో మానసిక పరిస్థితిని ఎదుర్కొన్నారు.ఎవరి వెంట నడిస్తే ఎవరికి కోపం వస్తుందోననే మీమాంసతో కొందరు కార్యకర్తలు మౌనంగా ఉండిపోయారు.కార్యకర్తల వింత పరిస్థితి మిగిలిన రాజకీయ పార్టీలలో చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా ముగ్గురు నాయకులు ఏకమయ్యారు.రేపల్లె నియోజకవర్గంలో డాక్టర్ ఈవూరు గణేష్,పీటా నాగమోహన్‌కృష్ణ,మోపిదేవి శ్రీనివాసరావులు కలిసి పర్యటించారు.దీంతో వీరిని అనుసరించిన కార్యకర్తలు ఊపిరిపీల్చుకున్నారు.నాయకుల ఐక్యతారాగంతో వైకాపా కార్యకర్తలలో జోష్ పెరిగింది.


## నిరుపేదలకు వరం సిఎం సహాయ నిధి-అనగాని

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:ఆపదలో ఉన్న నిరుపేదలు ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యశాలల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలా మారిందని రా ష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు.గురువారం రెవెన్యూ మంత్రి క్యాంపస్ కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 98 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం 1 కోటి 9 లక్షల 44 వేల 218 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు అత్యవసరమైన ఆర్థిక సహాయం అందుతున్నదని చెప్పారు.గుండె జబ్బులు,క్యాన్సర్,కిడ్నీ తదితర సమస్యలు,ప్రమాదాల బారినపడినప్పుడు భరించలేని భారీ ఖర్చులను కూటమి ప్రభుత్వం చెల్లించడం అభినందనీయమన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సిఫారసు లేఖల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తున్నదని శివప్రసాద్ వెల్లడించారు.బాధితులు అప్పులపాలు కాకుండా తక్షణమే ప్రభుత్వం స్పందిస్తున్నదని తెలిపారు.రేపల్లె నియోజకవర్గంలోని అర్హులు ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## రేపల్లె మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా:కమీషనర్ సాంబశివరావు

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:రేపల్లె పురపాలక సంఘాన్ని సెకండ్ గ్రేడ్ స్థాయి నుండి స్పెషల్ గ్రేడ్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని కమీషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు,రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పురపాలక ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలను కార్యరూపందాల్చే విధంగా చర్యలు తీసుకున్నారని చెప్పారు.రేపల్లె పురపాలక సంఘానికి స్పెషల్ గ్రేడ్ హోదా లభించినందున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ అభివృద్ధి పథకాల కింద అధిక నిధులు,గ్రాంట్లు మంజూరయ్యే అవకాశం లభిస్తుందని సాంబశివరావు వివరించారు.పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి,పారిశుధ్యం,మంచినీటి సరఫరా,రహదారులు, కాల్వలు,వీధి దీపాలు,ఇతర పౌర సేవల మెరుగుదలకు ఆస్కారమేర్పడుతుందని ఆయన తెలిపారు.రేపల్లె పురపాలక సంఘం 1956లో తృతీయ శ్రేణి మున్సిపాలిటీగా,1965లో సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా,ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని ఆయన పేర్కొన్నారు.పురపాలక సంఘంలో ఆదాయ వనరులు పెరగడం,ఆర్థిక ప్రమాణాలు సాధించడం వంటి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రేపల్లె పురపాలక సంఘానికి స్పెషల్ గ్రేడ్ హోదా లభించిందని కాకర్ల సాంబశివరావు తెలిపారు.



## జీవో 396పై దస్తావేజు లేఖర్ల ఆందోళన

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.396 ద్వారా నూతనంగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనల పట్ల దస్తావేజు లేఖర్లు,స్టాంపు వెండర్లు,డీటీపీ ఆపరేటర్లు ఆందోళన చెందుతున్నారు.రిజిస్ట్రేషన్ సేవల ప్రైవేటీకరణ వలన ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంవత్సరాల తరబడి రిజిస్ట్రేషన్ల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల కారణంగా వేలాది మంది భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం జీవో నెం.396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ ఉత్తర్వు రద్దు కోరుతూ శుక్రవారం రేపల్లెలో పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బాలమురళీకృష్ణ రాజు గురువారం తెలిపారు.


## విద్యుత్ వినియోగదారులకు రూ.8.72 లక్షల జరిమానా

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:అధిక లోడు విద్యుత్‌ను వినియోగిస్తున్న 240 మంది వినియోగదారులను గుర్తించి రూ.8 లక్షల 72 వేల జరిమానా విధించడం జరిగిందని విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎస్ఇ కెవిఎల్ఎన్ మూర్తి చెప్పారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటెన్సివ్ ఇన్స్పెక్షన్స్ ప్రోగ్రామ్ కింద తనిఖీలు నిర్వహించామని తెలిపారు.బాపట్ల జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 130 మంది సిబ్బంది ద్వారా 3762 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేయించామని చెప్పారు.ముగ్గురు వినియోగదారులు కరెంటును కేటగిరి మార్పు వాడటాన్ని గుర్తించి రూ.20 వేల పెనాల్టీగా విధించినట్లు మూర్తి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆపరేషన్ ఎస్ఇ జి.ఆంజనేయులు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భాస్కరరావు,జి.భాస్కరరావు,రాజేష్ కన్నా,డి.శ్యామ్ సుధాకర్‌బాబు, ఎం.కోటేశ్వరరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్ణీత వ్యవధిలో సర్ డిజిటలైజేషన్ పూర్తిచేయాలి

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:నిర్ణీత వ్యవధిలో సర్ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు చెప్పారు.గురువారం మండలంలోని వేజండ్లవారిలంకలో 11వ పోలింగ్ బూత్‌ను తనిఖీ చేశారు.బిఎల్‌వోకు తగిన సలహాలు,సూచనలిచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఇంటిని మూడు సార్లు విధిగా విజిట్ చేసి ఎన్యూమరేషన్ ఫారమ్స్ తీసుకుని డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.చనిపోయిన ఓటర్లు ఉంటే వారి కుటుంబ సభ్యుల వద్ద నుండి డెత్ సర్టిఫికెట్‌ను తీసుకుని ఓటు హక్కు తొలగింపునకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు.100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.బిఎల్‌వోలకు ఓటర్లు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు స్పెషల్ పిజిఆర్ఎస్‌కు ఏర్పాట్లు

రేపల్లె, జూలై 9, ప్రభాతవార్త:ఇసుకపల్లిలోని శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వరస్వామి పురాణ కాలక్షేప మందిరంలో శుక్రవారం స్పెషల్ పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణకు స్థానిక రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు.రేపల్లె నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్,జిల్లా,డివిజన్,నియోజకవర్గ,మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని రేపల్లె పట్టణం,రేపల్లె రూరల్,చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ వర్గాలు తెలిపాయి.

# పల్నాడు జిల్లా వార్త



## కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

మాచర్ల టౌన్,జూలై 9, ప్రభాతవార్త: మాచర్లలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా సామగ్రి (స్పోర్ట్స్ కిట్లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు




నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, టీడీపీ అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీపై కంది విత్తనాల పంపిణీ

దుర్గి , జూలై 9, ప్రభాతవార్త: ఖరీఫ్ 2026 సీజన్‌లో కంది సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ పథకం కింద దుర్గి మండలంలో లీఆర్‌జి105 రకం కంది విత్తనాలను 50 శాతం రాయితీపై పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వై. అమీర్‌రెడ్డి తెలిపారు. మాచర్ల సబ్‌డివిజన్ పరిధిలోని దుర్గి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మండలానికి 67 క్వింటాళ్ల విత్తనాలు కేటాయించినట్లు వివరించారు. కిలో విత్తనం ధర రూ.123 కాగా, ప్రభుత్వం రూ.60 సబ్సిడీ అందిస్తుండటంతో రైతులు రూ.63 చెల్లించి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కంది సాగు చేయదలచిన రైతులు ఆధార్ కార్డు, పొలం పాస్ పుస్తకంతో సమీప రైతు సేవా కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ధ్రువీకరణ ద్వారా విత్తనాలను పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సోషల్ మీడియా సాక్షిగా ఓ వ్యక్తి పలు ఆరోపణ

విజయపురిసౌత్,జూలై 9, ప్రభాతవార్త: అభివృద్ధి పథంలో తన మార్కు వేస్తూ విజయపురిసౌత్ లో పలు రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి దెబ్బై సంవత్సరాలు గా మత్స్యకారులకు ఎన్నాడు లేని విధంగా మత్స్యకారుల కాలనీ లలో రోడ్లు నిర్మించి గ్రామాన్ని ప్రగతి పథం లో నడుపుతూ స్థానిక మాచర్ల శాసనసభ సభ్యులు జూలకంటి. బ్రహ్మారెడ్డి అభివృద్ధి కి తన వంతు తోడ్పాటు తు ముందుకు వెళుతున్న తరుణంలో స్థానిక ఇరిగేషన్ అధికారులు ఆయన ఆశయాలను తుంగలో



తొక్కుతూ పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తుల చెవులు కొరుకుంటున్నట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే ఒక పత్రిక విలేఖరి కలుకూరి.నాగేంద్ర బాబు ఇంటికి ఇరిగేషన్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపి వేయటం తో మొదలైన సమస్య సోషల్ మీడియా అడ్డాగా మార్చుతూ పలు రకాల విమర్శలు మరియు ఆరోపణలకు దారితీసింది.మాచర్ల శాసనసభ సభ్యులు జూలకంటి. బ్రహ్మ రెడ్డి స్వయానా గత వైస్సార్సీపీ ప్రభుత్వం లో జరిగిన తప్పిదాలు జరిగితే సహించేది లేదని అధికారులకు మరియు నాయకులకు స్పష్టం గా సంకేతాలు తెలియజేసిన నేపద్యంలో కూడా విజయపురిసౌత్ లో ఈ దారుణాలు జరుగుతునేవున్నాయి.తాను పత్రిక ప్రమాణించిన విధానంలో చిన్న తప్పు దొర్లాటం తో స్వయాన ఇరిగేషన్ అధికారి కి ఫోన్ ద్వారా తప్పిదం జరిగింది అని వివరణ ఇచ్చారు. అయిన కూడా తన నివాసానికి అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.దానితో అతను తన ఇంటికి ఎందుకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు అని అడగ్గా ఎటువంటి సమాధానం చెప్పకుండా దాట వేశారని అందుకు కోపోద్రిక్తుడై తాను సోషల్ మీడియాలో పలు రకాలైన విమర్శలను ఆరోపిస్తూ సోషల్ మీడియా ని అడ్డాగా చేసుకొని తద్వారా కొన్ని ఆసక్తికరమైన విషయాలను గ్రామస్తులు,రాజకీయ నాయకులకు, ప్రభుత్వాధికారులకు అందరికి తెలిసేలా చేయడం చాట్ చేసేడు.అందులో కొన్ని ముఖ్యమైన అంశాలు శాసనసభ సభ్యులు బ్రహ్మరెడ్డి పేరు వాడుకొని ఒక పత్రికను అడ్డుపెట్టుకొని ఒక వ్యక్తి అంతా తానై అధికారులను తన మాటకు వంత పాడుతున్నారని ఆపత్రిక విలేఖరి మరియు అధికారులు కలసి తన ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేశారాని ప్రధాన ఆరోపణ.అంతేకాకు అతని సోదరుడు గతంలో ఒక పాఠశాల లో ప్రవేటు గా విధులు నిర్వర్తిస్తు ఒక మైనర్ బాలికను లైంగిక గా వేదించి బెదిరించి బలత్కారం చేసిన సంఘటన ఎక్కడ బయటకు పొక్కుతుందో అనే భయంతో విషయం బయట పడకుండా రాజీ కుదుర్చుకున్న సంగతి గుర్తు లేదా అని ఇప్పుడు అతను కూటమి కార్యకర్త అని చెప్పుకుంటూ విజయపురిసౌత్ లో తెలుగుదేశం పార్టీ నీ తానే నడిపిస్తున్నట్లు శాసనసభ్యులు అయినటువంటి జూలకంటి బ్రహ్మారెడ్డి కి భూటకాపు అసత్య ప్రచారాలు చేర వేస్తూ అతను స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను సైతం ఒక నియంతలా శాసిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నాడని నిజం కాదా అతని వల్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థ కూడా దిగజారిపోయే ప్రమాద్ధ కూడా లేకపోలేదని పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు ఆ వ్యక్తి ని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా ఘాటు విమర్శలు చేసేడు.ఇరిగేషన్ సిబ్బంది లో ఒకరి గురించి మాట్లాడుతూ గతంలో నీ ఇష్టనుసారంగా ప్రధాన పైపు లైన్ లలో రాత్రిపూటవెల్డింగ్ తో రంధ్రాలు వేసి ఒక్కో పైప్ లైన్ కి పదిహేను వేల రూపాయలు చొప్పున డబ్బులు వసూలు చేసిన సంగతి మర్చిపోయావా నిరూపించమంటావా నువ్వు చేసిన పైపు కలెక్షన్ వలన క్రింద మత్స్యకారులు కాలనీ కు నీళ్ళు అందాకా కేవ్త ఇబ్బంది పడ్డ రోజులు గుర్తు లేవా అంటూ ఆరోపణ చేస్తూ చాట్ చేసేడు. ...ఇరిగేషన్ అధికారుల తీరు పై కూడా పలు రకాల ఆరోపణలు విజయపురిసౌత్ లో ఇరిగేషన్ అధికారులు నెలలో పది రోజులు మాత్రమే వస్తూ పోతుంటారని దీనిని అదునుగా చేసుకొని ఇక్కడ ఒక వ్యక్తి ని చెప్పిందే చట్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అతనికి పై అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయని ఇంద్ర వ్యవహారం లో సుమారు కోటిన్నర రూపాయల చేతులు మారాయని ఈ వ్యవహారం అధికారుల కనుసన్నల్లోనే నడుస్తోందని ఆరోపించాడు. శాసనసభ సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆశయాలు కు అభివృద్ధి కి అధికారులే కలరాస్తున్నారని ప్రజల నుండి పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా శాసన సభ్యులు మరియు ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చెప్పట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారని అతను సోషల్ మీడియా ద్వారా అటు ప్రజల కు ఇటు అధికారులకు తెలియజేసేరు. నిజ నిజాలు ఏమిటానీ ఈ ఆరోపణలతో గ్రామంలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## ఓటర్ల జాబితా వివరాల పరిశీలన

చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: సర్ ప్రక్రియలో భాగంగా పురుషోత్తమ పట్నంలోని 136 బూతులో శ్రీ ఆంజనేయులు నాయక్ తో ఓటర్ లిస్టులో ఓటర్ల వివరాలను దగ్గర ఉండి ఫారాలు



పూర్తి చేసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇన్చార్జి టిడిపి సత్యం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట బ్రహ్మ స్వాములు.కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు పాల్గొన్నారు.

## కుక్కను తరుముతూ డాబా మెట్ల పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: కుక్కను తరిమే క్రమంలో ప్రమాదవశాత్తూ డాబా మెట్ల పైనుంచి కింద పడి ఒక వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన మండలం లింగంగుంట్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూదేకుల షేక్ ఖాసీం మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో తన ఇంటి డాబాపై పెంచుకుంటున్న కోళ్లను తినడానికి వచ్చిన కుక్కను తరిమేందుకు కర్ర తీసుకుని మెట్లు ఎక్కుతున్నాడు. అదే సమయంలో కుక్క పైనుంచి వేగంగా కిందకు దూసుకురావడంతో, దానిని తరిమే క్రమంలో ఖాసీం అదుపుతప్పి మధ్య మెట్టు పైనుంచి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పడిపోయాడు.ఈ ప్రమాదంలో అతని తల వెనుక భాగంలో, తలకు ఎడమ వైపు తీవ్ర రక్తగాయాలు కాగా, ఎడమ భుజంపై మరియు ఎడమ కంటి పక్కన గీసుకుపోయిన గాయాలయ్యాయి. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్) కి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలోనే ఖాసీం ప్రాణాలు విడిచాడు. మృతుని కుమారుడు సైదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట రూరల్ ఎస్సై జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభం



నాదెండ్ల, (చిలకలూరిపేట), జూలై 9, ప్రభాతవార్త: నాదెండ్ల తుబాడు గ్రామాల మధ్యలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన టి.పి కుమార్ గారి, శిరీష ఎంటర్ప్రైజెస్ పెట్రోల్ బంక్ ను మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శిరీష ఎంటర్ప్రైజెస్ రోజు రోజుకి అభివృద్ధి అవ్వాలి అని వినియోగదారులకు మంచి సేవలు అందించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## చిలకలూరిపేటలో ఘనంగా అన్నదాన కార్యక్రమం
## పాల్గొన్న రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ

చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: ఎన్టీఆర్ కాలనీ సాయిబాబా మందిరం లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ దంపతులు బాబాకు మహా నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ భాష్యం రామకృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులు. విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఘన స్వాగతం పలికిన ట్రస్ట్ చైర్మన్ చల్లా



విజయకుమార్ దంపతులు పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని సాయి నగర్‌లో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు (ఎంపీ) భాష్యం రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాతగా వ్యవహరించారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన బాబా మధ్యాహ్న హారతి కార్యక్రమంలో ఎంపీ భాష్యం రామకృష్ణ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం సాయిబాబాకు మహా నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ భాష్యం రామకృష్ణ స్వయంగా భక్తులకు అన్నదానం అందించి సేవా భావాన్ని చాటుకున్నారు. సాయిబాబా సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమ ఏర్పాట్లను ద్వారకామాయి సద్గురు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చల్లా వెంకట హనుమంత్ విజయ్ కుమార్ పర్యవేక్షించారు. ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుగాలి ప్రీతి కేసును రాజకీయం చేయడం తగదు...
## పవన్ కళ్యాణ్ వత్తిడితోనే కేసు సీబీఐకు..

**వైసీపీ ఉచ్చులో ప్రతి తల్లి పడకూడదు : జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి**

చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: సుగాలి ప్రీతి మరణం అత్యంత దురదృష్టకరమని, ఆమె కుటుంబానికి న్యాయం జరగాలనేది జనసేన పార్టీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బలమైన ఆకాంక్ష అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజీ స్పష్టం చేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాఈడుతూ ప్రీతి తల్లి సుగాలి పార్వతీదేవి గన్నవరం పోలీస్ స్టేషన్‌లో పవన్ కళ్యాణ్ పై ఫిర్యాదు చేయడం వెనుక కొన్ని రాజకీయ శక్తుల ప్రమేయం ఉందనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ వత్తిడితోనే కేసు సీబీఐకు గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సుగాలి ప్రీతి కేసును నీరుగార్చే ప్రయత్నం జరిగినప్పుడు, ఆ కుటుంబం తరపున కర్నూలులో భారీ ర్యాలీ నిర్వహించి,



అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసింది ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమేనని, ఆనాడు జనసేన చేసిన ఒత్తిడి వల్లే నాటి ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించక తప్పలేదు. ఈ విషయాన్ని పార్వతీదేవి మరువకూడదని బాలాజి గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ కేసు పూర్తిగా కేంద్ర దర్యాప్తు సంస్థ ( పరిధిలో ఉందని, స్వతంత్ర సంస్థ అయిన సీబీఐ దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వమో లేదా పవన్ కళ్యాణ్ నేరుగా జోక్యం చేసుకోవడం చట్టరీత్యా సాధ్యం కాదన్న విషయం తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో కీలక ఆధారాలను ధ్వంసం చేయడం వల్లే ప్రస్తుతం సాంకేతిక, డీఎన్ఏ ఆధారాల సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే నిజాన్ని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారే తప్ప, కేసు తీవ్రతను తగ్గించడానికి కాదని. కోర్టుల్లో నిందితులకు శిక్ష పడాలంటే పక్కా ఆధారాలుండాలనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడారని వివరణ ఇచ్చారు. రాజకీయ శక్తుల ఉచ్చులో పడవద్దు.. యూట్యూబర్ రావణ్ అరెస్టుతో ఈ కేసును పోల్చడంపై బాలాజీ అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టే క్రిమినల్స్‌ను అరెస్ట్ చేయడం పోలీసుల తక్షణ బాధ్యత అని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, సీబీఐ దర్యాప్తులో ఉన్న పాత కేసులకు ముడిపెట్టి రాజకీయం చేయడం సమంజసం కాదన్నారు. పార్వతీదేవి బాధను తాము అర్థం చేసుకోగలమని, . కానీ, అధికారంలో ఉన్నప్పుడు కేసును అటకెక్కించి, ఇప్పుడు పవన్ కళ్యాణ్ పై బురదజల్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను స్క్రీన్‌ప్లే వెనుక ఉండి నడిపిస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పై చీటింగ్ కేసు పెట్టాలనడం హాస్యాస్పదమని, జనసేన నాయకులు ఆమెపై దాడులు చేస్తున్నారనడం పచ్చి అబద్ధమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం, పవన్ కళ్యాణ్ ఈ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా, సీబీఐ దర్యాప్తు వేగవంతం అయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తారే తప్ప ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు పార్వతీదేవి రాజకీయ శక్తుల మాటలు నమ్మి తప్పుదోవ పట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని పెంటేల బాలాజీ పేర్కొన్నారు.

## హరిబాబుకు ప్రత్తిపాటి పరామర్శ



చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తొండేపి హరిబాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, గురువారం గ్రామంలోని వారింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు . కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు,.

## ఓటర్ల జాబితా సవరణ ఫారాలు సమర్పించకుంటే ఓటు గల్లంతే!
## ప్రజలకు మున్సిపల్ కమిషనర్ శీహరి బాబు విజ్ఞప్తి

చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: ఓటర్ల జాబితా సవరణపై పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు విజ్ఞపి చేశారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో బీఎల్‌ఓలు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు తీసుకున్నారు కానీ, ఇంకా చాలా మంది వాటిని పూర్తి చేసి తిరిగి ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇలా ఫారాలు సమర్పించకపోతే భవిష్యత్తులో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఫారాలు సమర్పించేందుకు జూలై 14 ఆఖరి తేదీ



అని స్పష్టం చేశారు. ఫారం పైనే సంబంధిత బీఎల్‌ఓ పేరు, ఫోన్ నంబర్ ఉంటాయని, వారికి ఫోన్ చేసి ఫారాలు అందించాలని కోరారు. ఒకవేళ ఫారం నింపడం రాకపోతే బీఎల్‌ఓనే స్వయంగా నింపుతారని, అలాగే ప్రతి బీఎల్‌ఓకు సహాయంగా ఇద్దరు హెల్పర్లను కూడా నియమించినట్లు తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలో ఇప్పటివరకు కేవలం 65 శాతం మాత్రమే ఎన్‌రోల్‌మెంట్/డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇంకా చాలా పని పెండింగ్‌లో ఉందని వెల్లడించారు.కుటుంబంలో ఎవరైనా మరణించినా, లేదా వేరే ప్రాంతాలకు నివాసం మార్చినా ఆ వివరాలను వెంటనే బీఎల్‌ఓలకు తెలియజేయాలని సూచించారు. డూప్లికేట్ ఓట్లు (రెండు చోట్ల ఓటు) ఉన్నవారు, తమకు అవసరమైన ఒక చోట ఉంచుకుని, రెండో దానిని తప్పనిసరిగా తొలగించుకోవాలని, రెండు చోట్ల ఓటు ఉంచుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో పౌరులంతా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా, ఒక పకడ్బందీ ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల సంఘానికి ప్రజలు పూర్తిగా సహకరించాలని కమిషనర్ మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు.

## పేట పట్టణంలో ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు కృష్ణ కిరణ్ పర్యటన

చిలకలూరిపేట, జూలై9, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జె. కృష్ణ కిరణ్ చిలకలూరిపేటలో రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని మద్ది నగర్ లో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం, వసతులపై పలు కీలక విషయాలను వెల్లడించారు.తన రెండు రోజుల పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, అలాగే అన్ని సంక్షేమ వసతి గృహాలను (హాస్టళ్లను) తనిఖీ చేస్తున్నట్లు కృష్ణ కిరణ్ తెలిపారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యతపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ఎక్కడైనా ఫుడ్ విషయంలో నాణ్యతా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నిన్నటి వరకు బాపట్ల జిల్లాలో పర్యటించి, విద్యార్థులు మరియు హాస్టల్ వార్డెన్ల నుంచి కూడా సమాచారం సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా




## అధికారులు మీ విధులు మీరు నిర్వహించండి....

విజయపురిసౌత్, జూలై 9, ప్రభాతవార్త: మొన్న గ్రామంలో డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి.రామకృష్ణ రెడ్డి గ్రామంలో ని ఇరిగేషన్ అధికారుల పని తీరు గురించి అసహనం వ్యక్తం చేసరు.విజయపురి సౌత్ లో గవర్నమెంట్ క్వార్టర్స్ దందా విచ్చలవిడిగా నడుస్తుందని ప్రభుత్వ గృహాలు ఇష్టం వచ్చినట్టు బలవంతంగా లాక్కొని కొంత మంది కూటమి నాయకులు రాక్షస ఆనంద పొందుతున్నరని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క అధికారి మరియు నాయకులు జవాబులు చెప్పుకోవాల్సి వస్తుందని తెలుపుతూ రానున్న రోజుల్లో వైస్సార్సీపీ ప్రక్షాళన ఈ విజయపురిసౌత్ నుండే జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ ఇళ్ళు అమ్ముతున్నారో,ఎన్ని లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయో, ఎవరు బలవంతంగా లాక్కుట్టున్నారో దాని వెనుక ఉండి ఎవరు నడిపిస్తూన్నారో అన్ని తమకు తెలుసని ప్రభుత్వ గృహాల మీద ఉన్న ఆసక్తి అధికారులకు త్రాగునీటి పై పెట్టి ఉంటే గ్రామంలో నీళ్ళు లేక ప్రజలు తీవ్రఇబ్బందులకు గురయ్యే



వారు కాదని విమర్శించారు.సుమారుగా ఇరవై రోజులు గ్రామంలోనీళ్ళు లేకుండా చేసిన ఘనత కూడా అధికారులకు తెలుగుదేశం పార్టీ నాయకుల కె చెల్లుతుందని విమర్శించారు.వరికిపుడిశాల ప్రోజెక్టు గురించి మాట్లాడుతూ పద్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు మూడు సార్లు శంఖుస్థాపన చేసి ఆ రోజుల్లో ఎందుకు వరికిపూడిశాల పూర్తి చేయలేకపోయారని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు కనీసం ఎటువంటి అనుమతు కూడా తీసుకోరాలేకపోయిన పరిస్థితి ఆరోజు ఆ పార్టీదని.అసెంబ్లీ సాక్షిగా తాను వరికిపుడిశాల గురించి మాట్లాడినప్పుడు ఆ ప్రాజెక్టు కి అనుమతులు ఇవ్వలేం అని అది టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఆధీనంలో ఉంది అంచేత అనుమతులు రావని ఆనాటి నాయకులు చేతులు దులుపుకొన్నారాని గుర్తు చేసేరు.వైస్సార్సీపీ పార్టీ రాగానే వరికిపుడిశాల కు సంభందించిన అన్ని రకాల అనుమతులను అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తీసుకొచ్చి రైతులు మరియ ప్రజల సమక్షంలో శకుస్థాపన చేసి ఒక అడుగు ముందుకేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దని అన్నారు.వైస్సార్సీపీ ప్రభుత్వం లో రైతుల కోసం తానూ చెప్పిన మాట వాస్తవమేనని దదాపుగా ఒకలక్ష ఇరవై వేల ఎకరాల పంటపొలాలకు సాగునీళ్లు అందించ్నట సుమారు మూడు వేల కోట్ల రూపాయల ఖర్చు తో మరియు కేంద్ర ప్రభుత్వ అనుమతులు తీసుకొనివచ్చి చేయాల్సి న ప్రాజెక్ట్ అని ఆయన అన్నారు.మరల రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ఈ సారి వైస్సార్సీపీ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ప్రాజెక్టు ప్రతి సంక్షేమ పనులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లటం ఖాయమని అన్నారువైస్సార్సీపీ ఆనాడు ఈ విజయపురిసౌత్ లో ప్రభుత్వం అయిదున్నరా కోట్ల రూపాయల తో ఆసుపత్రిని ప్రారంభించమని,నాడు నేడు ద్వారా ప్రతి పాఠశాల లో మౌలిక వసతులు కల్పించాలని దృఢ సంకల్పంతో ప్రతి పాఠశాల ని పునర్నిర్మాణం చేప్పట్టమని,గ్రామంలో దేశావరపు క్యాంప్ లో సుమారుగా ఇరవైదు లక్షల వ్యయంతో ఆలయం నిర్మించామని ,ప్రతి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయలను నిర్మించమని అన్నారు.ఇప్పుడు గ్రామంలో ఎక్కడ చేసిన దౌర్జన్యం దాదాగిరి బెదిరింపులు ఎక్కువైయ్యాయని పోలీసులను అడ్డుపెట్టుకొని ఎప్పటినుండో క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న వారిని బెదిరించి లాక్కొన్న పరిస్తితులు ఇక్కడ జరుగుతున్నవని, అలా అన్యాయం జరిగిన ప్రతి ఒక్కరిని వైస్సార్సీపీ పార్టీ ఆదుకుంటామని ఈ పరిణామాలకు ఎవరైతే పాల్గొన్నారో అధికారులైన సిబ్బందైన ఎవరినైన చట్టం ముందు నిలబడాల్సి న అవసరం వస్తుందని ఘాటుగా విమర్శలు చేసేరు.నేడు కూటమి ప్రభుత్వం అంటే మోసాలు కుట్రలతో నడుస్తోందని పోలీసులను అడ్డుపెట్టుకొని కేసులు పెట్టడం బెదిరింపు చర్యలు చెయ్యడం వంటివి చేస్తున్నారని రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.ఇరిగేషన్ అధికారులు మరియ సిబ్బంది తమవిధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్యాయం గా వ్యవహరిస్తే దాని పరిణామాలకు చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విజయపురిసౌత్ వైస్సార్సీపీ అధ్యక్షుడు.తంగిరాల. రామిరెడ్డి, పోతిరెడ్డి కోటిరెడ్డి,సుబ్బారెడ్డి,బూడిద శ్రీనివాసరావు, సైదులు,మత్య కారుల మాజీ ప్రెసిడెంట్ కారే,ముసలయ్య, వైస్సార్సీపీ మండల ముస్లిం మైనారిటీ నాయకులు ఇస్మాయిల్,వైస్సార్సీపీమాచర్ల మండల మహి ళఅధ్యక్షురాలు, లాకా.వెంకటరమణ,విజయపురిసౌత్ వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలు.సౌజన్య,నాయకులు బోయ.రఘురామి రెడ్డి,కృష్ణ,అరవపల్లి.సునీల్, వంకాయలపాటి. రామదాసు, పూరిజగన్నాథం, భూలోక,గుజ్జం.సాగర్,రమేష్,నారి,శ్రీనునాయక్,అరవపల్లి.సుమన్, మల్లె.శ్రీను,నూన్సవత్ రంగా నాయక్,మట్టపల్లి. బ్రహ్మం ,కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, కాంతిలాల్,సోమ్లానాయక్, భూలోక,బాలమ్మ,జుబేర్, ఉమేర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వేమారెడ్డికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే జూలకంటి

వెల్దుర్తి, జూలై 9, ప్రభాతవార్త: వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పులుసు వేమారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, స్థానిక రవితేజ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం హాస్పిటల్‌కు వెళ్లి వేమారెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వేమారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు అందిస్తున్న వైద్య చికిత్సల గురించి అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడి ఆరా



తీశారు. వేమారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. ప్రమాదం గురించి ఆందోళన చెందవద్దని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటారని వేమారెడ్డికి మరియు ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వెల్దుర్తి మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, తెలుగు యువత ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల (బిక్షం) దాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**-టీడీపీ ఎస్సీ సెల్ నేత బుట్టి అక్కయ్య**

మాచర్ల టౌన్, జూలై 9, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు మేకల (బిక్షం) దాస్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బుట్టి అక్కయ్య హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బుట్టి అక్కయ్య మాట్లాడుతూ.. మేకల (బిక్షం) దాస్ సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.ఎస్సీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి,ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని ఆకాంక్షించారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నర్సరావుపేట క్రైమ్ , జూలై 9 ప్రభాతవార్త :: స్థానిక న్యాయస్థాన భవనాల ఆవరణలో జూలై 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవల సినదిగా న్యాయ సేవా కమిటీ గురువారం ఒక ప్రకటనలో కోరింది. అదాలత్ లో నర్సరావుపేట కోర్టుల పరిధిలో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, కుటుంబ, రెవిన్యూ, ముందస్తు వ్యాజ్యాలను కక్షిదారులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని కమిటీ తెలిపింది. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకొని తమ కేసులను జాతీయ లోక్ అదాలత్లోపరిష్కరించుకోవాల్సిందిగా కమిటీ కోరింది.

## బంగారు పతకం సాధించిన శివసాయి శ్రీకర్

**పూంసే ఈవెంట్లో బంగారం, క్యోరుగి ఈవెంట్లో రజితం సాధించిన ఎస్ఎస్ఎన్ విద్యార్థి**

నకరికల్లు, జూలై 9 ప్రభాతవార్త : స్థానిక శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ (ఎస్ఎస్ ఎన్) కళాశాల సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థి ఎం. శివసాయి శ్రీకర్ ఫస్ట్ జాతీయస్థాయి టైక్వాండో ఓపెన్ ఛాంపియన్షిప్ 2026 లో బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్. సుధీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లా, ప్రొద్దటూరులోని ఇంటర్నేషనల్ హాల్ లో జరిగిన ఫస్ట్ జాతీయస్థాయి టైక్వాండో ఓపెన్ ఛాంపియన్షిప్2026 లో శివసాయి శ్రీకర్ పాల్గొని పూంసే ఈవెంట్లో బంగారు పతకాన్ని, క్యోరుగి ఈవెంట్లో రజితపతకం సాదించాడని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకర్ ను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మరియు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వైస్ ప్రెసిడెంట్ బత్తుల మురళి, జాయింట్ సెక్రెటరీ వూటుకూరి వెంకట అప్పారావు, ట్రెజరర్ తాడేపల్లి వెంకట భావన్నారాయణ, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస సాయి, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ యక్కల మధుసూదనరావు, అధ్యాపక, అధ్యాపకేతార సిబ్బంది, విద్యార్థులు తమ అభినందనలు తెలిపారు.

---

ప్రభుత్వానికి మీడియా ముఖంగా ఒక విన్నపం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2002వ సంవత్సరం నాటి ధరలతో పోలిస్తే ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు, ముఖ్యంగా చికెన్ లాంటి వాటి ధరల్లో చాలా వ్యత్యాసం ఉందన్నారు. కానీ హాస్టల్ విద్యార్థులకు అందించే డైట్ ఛార్జీలు ఆ స్థాయిలో పెరగలేదని ఆయన గుర్తుచేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంవత్సరానికి కనీసం వంద రూపాయల చొప్పున విద్యార్థుల భోజన ఛార్జీలను (మెస్ ఛార్జీలు) పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.పిల్లలకు పౌష్టికాహారం అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకే నేరుగా పిల్లల నుంచే ఫీడ్ బ్యాక్ తీసుకుని వారి తరపున ఈ విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన అన్నారు. ఛార్జీలు పెంచితే విద్యార్థులకు మరింత నాణ్యమైన, మెరుగైన భోజనం అందించడానికి వసతి గృహాల వార్డెన్లకు అవకాశం ఉంటుందని కృష్ణ కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నరసరావుపేటలో ఈ నెల 17న భారీ రుణమేళా

## హాజరుకానున్న కేంద్ర మంత్రి నిర్మల, సీఎం చంద్రబాబు
## స్టేడియంను పరిశీలించిన ఎమ్మెల్యే, కమీషనర్

నరసరావుపేట టౌన్, జూలై 9 ప్రభాతవార్త : ఈనెల 17న నరసరావుపేటలో జరగనున్న భారీ రుణమేళా ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం పరిశీలించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ మేళా



ద్వారా రూ. 2,000 కోట్ల రుణాలను లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 3 వేల మంది లబ్దిదారులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. ఈ సందర్భంగా స్టేడియం పరిశీలన అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ రుణమేళాలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన 20 రకాల పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందించేలా బ్యాంకర్లు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పల్నాడు జిల్లాలో వెనుకబడినతనాన్ని తొలగించేందుకు రైతులు, చిరు వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వివిధ వృత్తుల వారికి ఈ రుణాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఏడు గ్రామాలను ఒక యూనిట్‌గా తీసుకుని సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటికీ రుణాలు అందజేయనున్నట్లు వివరించారు. స్టేడియంలో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో రుణమేళా నిర్వహణ వల్ల క్రీడా మైదానానికి నష్టం కలుగుతుందని స్థానికులు, క్రీడాకారులు, పాదాచారులు ఫిర్యాదు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఫిర్యాదుల మేరకు మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తనతో కలిసి క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో చర్చించామని, క్రీడా ప్రాంగణానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు క్రాంతి కుమార్, అంకమ్మ చౌదరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు సినీ విశిష్ట నటులు గుమ్మడి శతజయంతి వేడుక

తెనాలి మున్సిపాలిటీ జులై9(ప్రభాతవార్త): ప్రముఖ తెలుగు సినీ విశిష్ట నటులు,సాత్వికాభినయంలో దిట్ట, దివంగత డాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు శతజయంతి ప్రారంభ వేడుకలు,గురువారం తెనాలి పట్టణంలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించారు. సభకు శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు,స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు అలాగే ప్రముఖ సినీ నటులు మాజీ పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీమోహన్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రాజమండ్రి లోక్ సభ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ నారా భువనేశ్వరి హాజరయ్యారు. ఆత్మీయ అతిథులుగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ సినీ నటి దేవభక్తుని ప్రభా రమేష్, అతిథులుగా ప్రముఖ రంగస్థలం నటులు రచయిత డాక్టర్ కందిమల్ల సాంబశివరావు అదేవిధంగా ప్రముఖ రచయిత సినీ పాత్రికేయులు డాక్టర్ రెంటాల జయదేవ్ హాజరయ్యారు. ముందుగా కృష్ణ ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ గుడివాడ




వారిచే ఖద్వారబంధాల చంద్రయ్య నాయుడుఖఅనే సాంఘిక నాటికను ప్రదర్శించారు. అనంతరం సభకు అధ్యక్షత వహించిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, స్వర్గీయ డాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు తెలుగు చలనచిత్ర రంగంలో పాత్ర స్వభావాన్ని ఆకలింపు చేసుకొని తనదైన శైలిలో నటించి తెలుగువారి మనసులో చెరగని ముద్ర వేసుకున్న విశిష్ట నటులని, తను చేసే పాత్రను వాటి మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలను, మనస్తత్వాలను పరిశీలించి తనకు అనుకూలంగా పాత్రను మలుచుకొని,సజీవ రూపకల్పన చేయటం గుమ్మడి వెంకటేశ్వరరావు కే చెల్లిందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపసభాపతి రఘురామకృష్ణమరాజు మాట్లాడుతూ, తెలుగు సినీ పరిశ్రమలో తాను ఆరాధించే నటుల్లో సీనియర్ నటులు ఎన్టీఆర్,ఏఎన్నార్,ఎస్వీఆర్ తరువాత ఆ స్థాయిలో తన సాత్విక అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ఒక తండ్రిగా,తాతగా, కుటుంబ పెద్దగా పాత్రల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావును అభిమానించని తెలుగు ప్రేక్షకుడు ఉండడన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గుమ్మడి వెంకటేశ్వరరావు నటుడిగా సాంఘికం పౌరాణికం జానపదం ఏదైనా సరే పాత్రకు పూర్తి న్యాయం చేసే గొప్ప నటుడని ముఖ్యంగా మన ప్రాంతానికి చెందిన విశిష్ట నటుడిగా తెలుగు చలనచిత్ర సీమలో గుమ్మడి లాంటి నటుడిని చూడలేమన్నారు. ప్రముఖ సినీ నటులు మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ, స్వర్గీయ గుమ్మడి తో తాను అనేక చిత్రాల్లో నటించడం జరిగిందని ఆయన సుమారుగా 500 పైగా చిత్రాల్లో నటించి హీరోలతో సమానంగా ప్రజాభిమానాన్ని చోరగున్న గుమ్మడి వెంకటేశ్వరరావు వ్యక్తిగతంగా కళాకారులను ఎంతగానో అభిమానించే వారిని గొప్ప మానవతా మూర్తిగా పరులకు సేవ చేసే దానగుణం కలిగిన విశిష్ట నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు. తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ సినీ నటి ప్రభ మాట్లాడుతూ స్వర్గీయ గుమ్మడి వెంకటేశ్వరరావు తనకు తండ్రి సమానుడని, తనకు ఎన్నో చిత్రాల్లో తండ్రిగా, మన ఇంట్లో మనిషిగా,వయసు పైబడిన పెద్దమనిషి పాత్రలతో తెలుగుదనం ఉట్టిపడే పంచకట్టు తో ప్రేక్షకులను అలరించిన గుమ్మడి వెంకటేశ్వరరావు, తనకన్నా పాత్ర స్వభావాన్ని ప్రదర్శించే నటులని,మన తెనాలి ప్రాంతానికి చెందిన వారంటే ఎంతో అభిమానించే వారిని నటి ప్రభ తెలిపారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన దగ్గుపాటి వెంకటేశ్వరరావు పురందేశ్వరి దంపతులు మరియు నారా భువనేశ్వరి తమ ప్రసంగాల్లో స్వర్గీయ గుమ్మడి వెంకటేశ్వరరావుతో తమకున్న పరిచయం తమ తండ్రి ఎన్టీఆర్ తో గుమ్మడి కి ఉన్న సాన్నిత్యం గురించి వివరించారు. కార్యక్రమ అనంతరం డాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు విశిష్ట కళా పురస్కారాన్ని, అజోవిభో కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణకు ప్రధానం చేశారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

### టీడీపీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు

మంగళగిరి, జూలై 9, ప్రభాతవార్త : ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని టీడీపీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన శైలా కోటేశ్వరమ్మ కు మంజూరైన రూ.1,21,951 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి పత్రాన్ని గురువారం నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎం ఎస్ ఎస్ భవన్ లో పార్టీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు బాధితురాలు కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాలు ఆపదలో ఉన్న వారికి ఎంతో



ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి, నిజమైన అర్హులకు సకాలంలో అందేలా కృషి చేస్తున్న మంత్రి లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టకాలంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు, స్థానిక పార్టీ నేతలకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలం అంకారావు తదితరులు పాల్గొన్నారు.

# డా. అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు నేషనల్ హెల్త్ అథారిటీ గుర్తింపు

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : నరసరావుపేటలోని డా. అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. భారత ప్రభుత్వ నేషనల్ హెల్త్ అథారిటీ (National Health Authority - NHA) ఆధ్వర్యంలో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్



(ABDM) కింద హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ (Health Facility Registry - HFR)లో ఆసుపత్రి అధికారికంగా నమోదు చేయబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా డిజిటల్ ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా తమ ఆసుపత్రికి ఈ గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ద్వారా ఆసుపత్రి డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌లో భాగమై, పారదర్శకమైన, నాణ్యమైన మరియు సాంకేతికత ఆధారిత వైద్య సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న వైద్యులు, సిబ్బంది మరియు ప్రజలందరికీ ఆసుపత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో మరింత ఆధునిక వైద్య సేవలను ప్రజలకు అందించేందుకు కట్టుబడి ఉంటామని డా. అంజిరెడ్డి గ్రూపు చైర్మన్ డా. లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిపాలన అధికారి పరిటాల సత్యనారాయణ పేర్కొన్నారు.

## శానిటేషన్ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ

నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త : పట్టణంలోని 2వ డివిజన్ రామిరెడ్డిపేటలోని శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం శానిటేషన్ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తిన ముఖ్యఅతిథులుగా హాజరై, పారిశుధ్య కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న శానిటేషన్ వర్కర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు.



గుర్తింపు కార్డుల వల్ల కార్మికులకు ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలు సులభంగా అందుతాయని తెలిపారు. కార్మికులకు ఈ సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. కమిషనర్ రమ్య కీర్తిన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ డీఈ రఫీ, శానిటరీ ఇన్స్పెక్టర్ రామకోటయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది, పలువురు నాయకులు క్రాంతి కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 13న వాగ్దేవి కళాశాలలో మెగా జాబ్‌మేళా

నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 13న నరసరావుపేటలో నిర్వహించ నున్న మెగా జాబ్ మేళాను అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు పిలుపు నిచ్చారు. గురువారం నరసరా వుపేట గుంటూరు రోడ్డులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాగ్దేవి డిగ్రీ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త సహకారంతో ఈ నెల 13న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా బ్రోచర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, ఒగూరినాగేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, కె.రామ కోటేశ్వరరావు లు ఉన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలను అనుసంధానం చేసి ఉద్యోగ మేళాలు నిర్వహించడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ




అరుదైన అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. జాబ్ మేళా రోజున తాము స్వయంగా హాజరై అభ్యర్థులను ప్రోత్సహిస్తామ ని తెలిపారు. వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విప్రో, ఫ్లిప్‌కార్ట్, ఫాక్స్‌కాన్, కియా, యాక్సిస్ బ్యాంక్, టాటా ఎలక్ట్రానిక్స్, హెటిరో, బంధన్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ సహా 20కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని 1000కి పైగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, బీ.ఫార్మసీ, పీజీ విద్యార్హత కలిగి 2015 నుంచి 2026 మధ్య ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ మేళాకు హాజరుకావచ్చని వారు తెలిపారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఆర్టీవో అధికారులు

నరసరావుపేట క్రైమ్, జూలై 9 ప్రభాతవార్త : విద్యాసంస్థలు విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాహనాలను నడపాలని ఆర్టీవో శివ నాగేశ్వరరావు స్కూల్ యాజమాన్యాలను ఆదేశించారు. గురువారం పట్టణంలో ఆర్టీవో శివ నాగేశ్వరరావు, ఎంవీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులను తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో బస్సుల ఫిట్‌నెస్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ డోర్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆర్టీవో శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ,




స్కూల్ బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్కూల్ బస్సులను తనిఖీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో అధికారులు స్కూల్ బస్సులో ప్రయాణించే విద్యార్థులకు అత్యవసర సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## ఎంఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఏఎంరెడ్డి కళాశాల

రొంపిచర్ల, జూలై 9 ప్రభాతవార్త: నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాలో బి. ఫార్మసీ, ఎం ఫార్మసీ మొదటి సెమిస్టర్



పరీక్ష ఫలితాలను గురువారం ఏ. ఎం. రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బి ఫార్మసీ మొదటి సెమిస్టర్ లో 72 , ఎం ఫార్మసీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో 100 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను అందరికీ అభినందించారు. కార్యక్రమంలో ఏఎం.రెడ్డి విద్యాసంస్థల గ్లోబల్ సెక్రటరీ అట్లూరి మానస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవ్, పరీక్షా విభాగం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జె.లక్ష్మీ ప్రసన్న అకాడమిక్ డీన్. ఏ. పావని, విభాగాధిపతులు డాక్టర్ సిహెచ్. గోపాలకృష్ణ, సాయి తేజ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నరసరావుపేట ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



నరసరావుపేట టౌన్, జూలై 9 ప్రభాతవార్త : స్థానిక వెంగల్ రెడ్డి కాలనీలోని ఓ పేద ముస్లిం మహిళ కుమార్తెకు వివాహానికి గురువారం నరసరావుపేట ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మీరావాలి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బడే బాబు, పాల్గొని పెళ్లి కుమార్తె తల్లికి రూ. 5000 అందజేశారు. నరసరావుపేట ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అసోసియేషన్ కు పేద ముస్లిం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

సత్తెనపల్లి, జూలై 9, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ కార్యాలయంలో నకరికల్లు మండలం చేజర్ల గ్రామానికి చెందిన మెట్టెల కబయ్య గారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 84వేల రూపాయల విలువగల. చెక్కును అందించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు. శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకుల పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి, జూలై 9, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం సుందరయ్య కాలనీ నందు అనుముల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ . ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నలందా కాలేజ్ వద్ద కారు బోల్తా: త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

సత్తెనపల్లి, జూలై 9, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గం, నలందా కాలేజ్ వద్ద గుంటూరు వైపు వెళ్తున్న ఓ కార్ తిరిగి బోల్తా పడిన ఘటన గురువారం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు ఆర్టీసీ బస్ ఓవర్ టేక్ గా ముందుకు వచ్చినట్లుగా తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న



ఇద్దరికీ గాయాలు. ఒకరు కంకణాలపల్లి అజయ్ గా గుర్తింపు, మరొకరి వివరాలు తెలియల్సి వుంది. గాయాలయినవారిని పట్టణంలోని సంజనా హాస్పిటల్‌కు తరలించారు.

## సిద్ధార్ధ రూమటాలాజీ హాస్పిటల్ ప్రారంభించిన, మాజీ ఎంఎల్‌ఏ డాక్టర్ ఉమ

తెనాలి మున్సిపాలిటీ జులై9(ప్రభాతవార్త): తెనాలి ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలనే ఆలోచనతో ఖసిద్ధార్థ రుమటాలజీ హాస్పిటల్ఖనెలకొల్పిన డాక్టర్ కొడాలి దశరధ్ బాబు ని అభినందిస్తున్నానని మాజీ శాసనసభ్యురాలు, డాక్టర్ గోగినేని ఉమ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కొత్తపేట లో డాక్టర్ సిద్ధార్థ రుమటాలజీ హాస్పిటల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెనాలి పట్టణంలో గతంలో ప్రజల కోసం అప్పటి వైద్యులు, డాక్టర్ దక్షిణామూర్తి డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి, డాక్టర్ చదలవాడ కృష్ణయ్య, డాక్టర్ కొత్త రవీంద్రబాబు, డాక్టర్



గోగినేని హరిప్రసాద్, డాక్టర్ లక్ష్మీప్రసాద్ లాంటి పలువురు వైద్యులు పేద ప్రజల కోసం రాత్రనక, పగలనక వైద్య సేవలు అందించారని నేడు అదే కోవలో డాక్టర్ కొడాలు దశరధ్ బాబు కూడా ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించాలని జనరల్ మెడిసిన్ లో ఎండి చేసి రుమటాలజీ వైద్యునిగా మన తెనాలి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇక్కడ వైద్యశాల ఏర్పాటు చేస్తున్నందుకు అభినందిస్తున్నానన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గుంటూరు విజయవాడ హైదరాబాద్ వెళ్లే పరిస్థితి నుండి లేకుండా, మన తెనాలి పట్టణంలోనే వైద్యశాలను ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలకు ఉపయోగపడాలనే మంచి ఆలోచనతో హాస్పటల్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ కొడాలి దశరధ్ బాబు అభినందనీయులన్నారు. అనంతరం సిద్ధార్థ రుమటాలజీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ కొడాలి దశరథ్ బాబు మాట్లాడుతూ, జనరల్ మెడిసిన్ మరియు రుమటాలజీ (కీళ్లవాతం) మరియు ఇన్ఫెక్షిసియస్ సంబంధిత వ్యాధులకు, తెనాలి పట్టణంలో మొట్టమొదటిసారిగా మా హాస్పటల్ నందు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో కలవని, ప్రధానంగా కీళ్లవాతం, కాళ్లవాపులు, వైరల్ ఇన్ఫెక్షన్స్, విషజ్వరాలు, షుగర్, బిపి, థైరాయిడ్, పెరాలసిస్ గుండె మరియు లివర్ కిడ్నీ మొదలగు అన్ని వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందుబాటులో కలదు అన్నారు.

## అమరావతి ప్రాంత గర్భిణీలకు ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ

అమరావతి, జులై9(ప్రభాతవార్త): అమరావతి ప్రాంత గర్భిణీలకు ప్రతినెల క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గుడిపూడి సాగర్ బాబు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జన చైతన్య సమితి



ఆధ్వర్యంలో మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ దేవిరెడ్డి కిరణ్మయి సహకారముతో గర్భిణీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ బాబు మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా డాక్టర్ ద్వారా పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సూచనలతో మందులు వాడాలని అన్నారు. గర్భిణీలు వివిధ వైద్య పరీక్షలకు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ఆమర్లపూడి వంశీకృష్ణ, గుడిపూడి విశాల్, దాసరి హోసిని దయానా తదితరులు ఉన్నారు.

## వృద్ధ ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్న టిడిపి జిల్లా నాయకులు రమేష్

పెదకూరపాడు, జూలై 9,(ప్రభాతవార్త): జన చైతన్య సమితి చేస్తున్న సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన అమ్మ ఆశ్రమం (ఒంటరి నిరుపేదల వృద్ధుల గృహం) ప్రారంభోత్సవాన్ని గురువారం టిడిపి జిల్లా నాయకులు అర్తిమల రమేష్, భాష్యం ఆంజనేయులు, గుడిపూడి రాజులతో కలిసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బారావు తన ప్రసంగం కొనసాగిస్తూ ఎదుటివారికి సహాయం చేయాలన్న సంకల్పం ఉంటే ఎంతటి కార్యాన్ని అయినా సాధించవచ్చున్నారు. టిడిపి జిల్లా నాయకులు ఆర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ సంపాదనలో ఎంతో కొంత హెచ్చించి ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడే మనిషి జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ దేవి రెడ్డి కిరణ్మయి మాట్లాడుతూ




వృద్ధుల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, ఎంఎస్ఎమ్ఈ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ గుడిపూడి చిన్నరాజు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపిపి గల్లా బాబురావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ముంతాజ్, మోదుగుల చంద్రశేఖర్, నాదెండ్ల కల్పన, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెనసాగర్, మండల టిడిపి నేతలు నెల్లూరి మల్లికార్జున్, ఆంధ్ర ప్రసాద్, షేక్ అజ్మల్ల, సరిపూడి కృష్ణకుమారి, కావూరి సుజాత, ఆంధ్ర కొండలరావు, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ రఫీ, రాయపాటి మహంకాళి, షేక్ షబ్బీర్, బలుసుపాటి సాంబశివరావు, జంగాల ప్రసాద్, జన చైతన్య సమితి ప్రతినిధులు తుళ్లూరు సాంబశివరావు, ఒంటి పులి అంకమ్మరావు, షేక్ లియాకత్ ఆలీ, షేక్ సుభాని, హుస్సేన్ నగరం మాజీ సర్పంచ్ మాగులూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ ఆధారిత పంటల బీమా పై అవగాహన

పెదకూరపాడు, జూలై 9,(ప్రభాతవార్త): పెదకూరపాడు గ్రామంలో రైతు సేవ కేంద్రం 2 నందు వాతావరణ ఆధారిత పంటల బీమా పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ఏరియా మేనేజర్ అనిష్ మాట్లాడుతూ ప్రతి సాగు చేయు రైతులందరూ వాతావరణ ఆధారిత పంటల బీమా లో నమోదు చేయించుకోవాలని అందుకు గాను దగ్గర్లోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా కంపెనీ ప్రతినిధి వద్ద ప్రతి పంటకు ఎకరాకు ప్రీమియం రూ 1900/ చొప్పున చెల్లించి, ఇ పంటసాగు ధ్రువీకరణ పత్రం స్థానిక రైతు సేవ కేంద్రం నుండి పొంది, పట్టాదారు పాస్ బుక్, ఆధార్, మొబైల్



నంబర్ తో సంప్రదించి గడువు తేది 15/07/2026 లోగా నమోదు చేసుకోవాలని సూచించారు. వాతావరణం లో మార్పులు అయిన అధిక వర్షపాతం, అల్ప వర్షపాతం శాతీయ, పూత కాపు దశలు లో నిబంధనలు అనుసరించి క్లెయిమ్ సెటిల్ అవుతుందని కంపెనీ ప్రతినిధి పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ శ్రీ సుబ్బారావు అన్నారు. 2025 ఖరీఫ్ లో ప్రతి పంట కు ఇన్సూరెన్స్ చేసుకొన్న రైతుల సందేహాలను నివృత్తి చేసినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో వలన వాతావరణం లో మార్పులు ఉండే అవకాశం ఉన్నందున ఆసక్తి కలిగిన రైతు తను సాగు చేయు ప్రతి లో కొంత విస్తీర్ణం అయిన పంటల బీమా చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా 11 మండలాల ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ సిబ్బంది, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సొలస గ్రామంలో దాడికి సంబంధించి కేసు నమోదు

యడ్లపాడు, జులై 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని సొలస గ్రామంలో జరిగిన దాడికి సంబంధించి కేసు నమోదు చేయటం జరిగిందని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గువ్వల శ్రీనివాసరావు ఉదయం తన వ్యవసాయ భూమికి వెళ్లేందుకు ఉన్న పాత డ్రైనేజీ కాలువపై సిమెంట్ కల్వర్టు ఏర్పాటు చేస్తున్న సమయంలో నిందితులు గువ్వల భూలక్ష్మి ౖ, గువ్వల గోపీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ దూషించి పనులను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అదే రోజు రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో నిందితులు గువ్వల భూలక్ష్మి ౖ, గువ్వల గోపీ, గువ్వల నాగార్జున కుమార్, గువ్వల హరి, కనిగిరి కార్తీక్ ఫిర్యాదుదారుడు శ్రీనివాసరావు నివాసంలోకి అక్రమంగా ప్రవేశించి ఫిర్యాదుదారుడిని ఇంటి బయటకు లాక్కెళ్లి చేతులు, కాళ్లతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డుకునేందుకు వచ్చిన ఫిర్యాదుదారుడి భార్యను తోసివేసి దూషించినట్లు తెలిపారు.ఇంటి బయట ఉన్న గువ్వల హనుమంతరావు, గువ్వల నాగేశ్వరరావు, గువ్వల ప్రసాద్ కూడా దాడిలో పాల్గొని ఫిర్యాదుదారుడిపై దాడి చేసి మళ్లీ కల్వర్టు ఏర్పాటు చేస్తే ప్రాణహాని కలిగిస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దాడిలో గాయపడిన ఫిర్యాదుదారుడు స్థానికంగా చికిత్స పొందిన అనంతరం పోలీసులను ఆశ్రయించగా ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి సంఘటనపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## తప్పులు లేకుండా చూడండి...అర్హులైన ఓటరును నమోదు చేయండి

**-ఆర్డీవో శ్రీరమణి**

కొల్లిపర,జూలై 9 ప్రభాతవార్త: ఎక్కడా తప్పులు లేకుండా చూడాలని...అర్హులైన ప్రతి ఓటరును నమోదు అయ్యేలా బీఎల్ఓలు చూడాలని ఆర్డీవో శ్రీరమణి చెప్పారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్ఓలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.తహశీల్దార్ సిద్దార్ధ,ఎంపీడీఓ విజయలక్ష్మితో కలసి మ్యాపింగ్ డిజిటలైజేషన్ పనుల పురోగతిని బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ



శ్రీరమణి మాట్లాడుతూ సర్ ప్రక్రియ తగిన సమయంలో పూర్తి చేస్తూ ఓటరు నమోదు జరగాలన్నారు.సమావేశంలో సర్ ప్రక్రియ సూపర్‌వైజర్లు రాజేష్,మనోహర్‌రెడ్డి,డిప్యూటి ఎంపీడీవోలు భార్గవ్,దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఓటు హక్కు కల్పించటమే సర్ ప్రక్రియ ఉద్దేశ్యం

కొల్లిపర,జూలై 9 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించటమే సర్ ప్రక్రియ ఉద్ధేశమని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్థ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ సర్ ప్రక్రియకు రాజకీయ నాయకులు కూడా సహకరించాలని చెబుతూ ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎటువంటి పొరపాట్లు జరిగిన తన



దృష్టికి తీసుకురావాలని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి,సర్ ప్రక్రియ సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి,డిప్యూటి ఎంపీడీవోలు భార్గవ్,దానయ్య,ఆర్ఐ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులను అవసరమైన మోతాదులో వాడాలి

పొన్నూరు, జూలై 9,ప్రభాతవార్త: రైతులు రసాయన ఎరువులను అవసరమైన మోతాదులో మాత్రమే వినియోగిస్తూ, సేంద్రియ పద్ధతులను కూడా అనుసరించాలని ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని సుద్దపల్లి రైతు సేవా కేంద్రంలో రైతు అవగాహనా సదస్సు జరిగింది. సదస్సులో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో పండే పంటలను సాగు చేయడం



ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ తోటకూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాల రాక ఆలస్యమవుతుందన్నారు. వాతావరణ పరిస్థితులకు తట్టుకునే విధంగా వ్యవసాయ పద్ధతులను అనుసరించాలన్నారు. పీఎండిఎస్ వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల పంటసాగు వినియోగం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ రైతులకు ఏపిఎఐఎంఎస్ యాప్ గురించి వివరించారు. రైతులు యాప్ ద్వారానే ఎరువులను పొందాల్సి ఉంటుందన్నారు. ఖరీఫ్ 2026 నుండి యూరియా, డిఏపి ఎరువుల పంపిణీ యాప్ ద్వారా నిర్వహించబడుతుందన్నారు. రైతులు తమ పంట వివరాలను సమీప రైతు సేవా కేంద్రంలో ధృవీకరించుకోవాలన్నారు. చేబ్రోలు వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని మాట్లాడుతూ కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులను పొందాలన్నారు. కౌలు రైతు కార్డులున్నవారు యాప్ ద్వారా ఎరువులు పొందే అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి కౌలు రైతు సీసీఆర్సీ కార్డులు పొందాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాపు హాస్టల్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

పొన్నూరు, జూలై 9,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన, గుంటూరుకు దూర ప్రాంతల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్న కాపు విద్యార్థులకు కాపు హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని కాపునాయకులు కోరారు. స్థానిక కార్యాలయంలో అందుకు సంబంధించిన వివరాలను వారు ఆవిష్కరించారు. 2026-27విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీటెక్, పీజీ,ఎంబీఎ,పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు గుంటూరు కాపు హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎంబిఎ, ఎంసిఎ, సిఎ, సిఏటి తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులేన



న్నారు. యూపీఎస్సీ, సివిల్ సర్వీసెస్, ఏపీపీఎస్సీ,టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్, ఎస్ఎస్‌సి, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి తదితర పోటీ, ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కూడా హాస్టల్‌లో ప్రవేశానికి అర్హులని చెప్పారు. ప్రవేశాలు కాపు, తెలగ, బలిజ, తూర్పుకాపు, మున్నూరు కాపు సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయని చెప్పారు. సౌకర్యవంతమైన వసతి, నాణ్యమైన భోజన సౌకర్యం,24గంటల గ్రంథాలయ సౌకర్యం, క్రమబద్ధమైన స్టడీ అవర్స్, ఆధునిక జిమ్ సౌకర్యం, పోటీ పరీక్షలకు అనుకూలమైన ప్రశాంత విద్యా వాతావరణం, ఉన్నత విద్య, పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు సెల్ నెం.8686555999 సంప్రదించవచ్చన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కాపు యువజన నాయకులు కాపు హాస్టల్ కార్యదర్శి బాలెశెట్టి విజయకుమార్, ఆకుల రామమోహనరావు, దేగల వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, వట్టిప్రోలు రంగారావు, ఆకుల చిన వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## సమన్వయంతో పనిచేద్దాం...! సత్ఫలితాలు సాధిద్దాం..!!

పొన్నూరు, జూలై 9,ప్రభాతవార్త: సమన్వయంతో పనిచేసి...స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో సత్ఫలితాలు సాధిద్దామని సర్వశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఇడుపులపాటి పద్మావతి అన్నారు. తెలుగు అధికారులు పొన్నూరు మండల, పట్టణ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను, వార్డులలో జరుగుతున్న ఇంటింటి సర్వేని అధికారులు వేర్వేరుగా సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. సర్వేలో బిఎల్వోలు చేస్తున్న



తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేశారు. ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎన్యూమరేషన్ తక్కువ స్థాయిలో ఉందో గుర్తించి సంబంధిత బిఎల్వోలతో మాట్లాడారు. తక్కువ శాతం నమోదు అయ్యేందుకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే వేగవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం అధికారులు తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమయ్యారు. బిఎల్వోలు చేస్తున్న తప్పులు...తక్కువ శాతం నమోదు అవుతున్న గల కారణాలు...తదితర విషయాలపై అధికారులు చర్చించి ప్రతి బిఎల్వోకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి కొండా వీర వెంకట సత్యనారాయణ, తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖరరావు తదితరులున్నారు.

## నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సభ్యుడు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి**

పొన్నూరు, జూలై 9,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సభ్యుడు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి పొన్నూరు పార్టీ నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అండె దిలీప్ గురువారం మర్యాద పూర్వకంగా వంశీచంద్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దివంగత జక్కా శ్రీనివాస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. జక్కా శ్రీనివాసరావుకు కాంగ్రెస్ పార్టీతో విడదీయలేని సంబంధం ఉందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సమయంలో కూడా జక్కా శ్రీనివాసరావు పాల్గొని ఆయనతో నడిచారని గుర్తు చేశారు.



## ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయండి: మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జులై9(ప్రభాతవార్త): పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు సూచించారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి మరియు తెనాలి అర్బన్ ప్రత్యేక అధికారి షేక్ సలీం భాష, 28వ వార్డులో సచివాలయ పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు తో కలిసి పరిశీలించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ లో తలెత్తుతున్న సమస్యల గురించి బిఎల్ఓ లను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఓటరు జాబితా సవరణ పై



చెప్పిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రత్యేక అధికారి షేక్ సలీం భాష మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ఓటర్ల నుండి తగు సమాచారాన్ని సేకరించి ఓటరు జాబితా సవరణను పూర్తిచేయాలని సూచించారు. ఓటర్ ల నుండి సవరణకు సంబంధించిన పత్రాలను తీసుకున్న వెంటనే ఏ రోజుకు ఆ రోజు ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. బిఎల్ఓ లకు సహకారం అందించేందుకు ఏర్పాటుచేసిన నగర దీపికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఇతర సిబ్బంది కూడా వాటర్ సవరణ జాబితా త్వరితగతిన పూర్తి చేసేందుకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ, సూపర్వైజర్లు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బిఎల్ఓ లకు అందుబాటులో ఉండి సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పట్టణంలో గురువారం ఆయా ప్రాంతాలలో పర్యటించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బిఎల్వోలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేటలో గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు

అచ్చంపేట, జూలై 9 (ప్రభాతవార్త): పల్నాడు జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాల, బీసీ వెల్ఫేర్ వసతి గృహాలను గురువారం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు సందర్శించారు. వైద్యాధికారులు డాక్టర్ జె. రాములు నాయక్, డాక్టర్ జి. పూజిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని వంటశాలలు, స్టోర్ రూమ్‌లను పరిశీలించిన వైద్యాధికారులు ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, వంట చేసే వారు ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున విద్యార్థులు తప్పనిసరిగా కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత



పాటించాలని వైద్యాధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పి. వెంకటరావు, గురుకులం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, హెచ్‌డబ్ల్యూఓ సంగీత, కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, ఎంఎల్‌హెచ్‌పీ కీర్తన, ఏఎన్ఎంలు జోస్ మేరీ, వెంకట రమణ, ఆశా కార్యకర్తలు రాజకుమారి, శిరీష తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని వైద్యాధికారులు సూచించారు.

## గోగులమూడి జడ్పీ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష

పెదనందిపాడు జులై 9 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం గోగులమూడి జడ్పీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష సందర్శించారు. క్లాస్ రూములు పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు తో మాట్లాడుతూ ఎస్.ఎంసి.చైర్మన్, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల్ని కలుపుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సి.హెచ్.రమేష్ బాబు పి. జాకబ్,ఎస్.ఎంసి. చైర్మన్ జె.వెంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు



నరేంద్ర,లావు వీరభద్రరావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కాదు.. భవిష్యత్ కావాలి

యడ్లపాడు, జూలై 9, ప్రభాతవార్త : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఆరోగ్యం, మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలనే లక్ష్యంతో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎడ్లపాడులో ఎస్ఎఫ్ఐ – డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ కాదు.. భవిష్యత్ కావాలి" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకూరి సృజన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని




సూచించారు. పాఠశాలలు విద్యతో పాటు విలువలను పెంపొందించే కేంద్రాలుగా ఉండాలని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా గర్ల్స్ కన్వీనర్ కారుచోల నవిత మాట్లాడుతూ ఇటీవల యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని అన్నారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, విజ్ఞానం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ గోడపత్రికను పరిశీలింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, సుఖవ్యాధులపై అవగాహన కార్యక్రమం

యడ్లపాడు, జులై 9, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం పర్యవేక్షణలో మండలం తిమ్మాపురం గ్రామంలో "దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో "మొబిలైజ్ ఎయిడ్స్ సురక్ష" ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఐఈసీ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ ఎం హనుమంతరావు పాల్గొని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖవ్యాధులు,




మరియు హెపటైటిస్ బి వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను ఆయన గ్రామస్తులకు సవివరంగా తెలియజేశారు. అవగాహన సదస్సు అనంతరం ప్రజలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనంత లక్ష్మి ౖ, జోనల్ సూపర్ వైజర్ బి. నాగేశ్వరరావు, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ వంశీ, ఆశా కార్యకర్త ప్రమీల, అంగన్వాడీ టీచర్ శాంతకుమారి, క్లస్టర్ లింక్ వర్కర్ కె. ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాన్ని అకస్మిక తనిఖీ నిర్వహించిన ఫుడ్ కమిషన్ మెంబర్

యడ్లపాడు, జులై 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని 23 నంబరు చౌక ధరల దుకాణాన్ని ఫుడ్ కమిషన్ మెంబర్ కృష్ణ కిరణ్ గురువారం అకస్మిక తనిఖీ నిర్వహించారు. దుకాణంలోని రికార్డులు, స్టాక్ వివరాలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత మందికి పంపిణీ



జరిగింది అనే విషయాలపై అరా తీసారు. దుకాణంలోని తూనికలకు సంబంధించి కాటా ఉండవల్సిన అధికారిక సీలు సరిగా లేకపోవటంతో కాటాను తీసుకు పోవటం జరిగిందన్నారు. అయనతోపాటు తూనికలు కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు వద్దు ...గురుకులాలే ముద్దు : కేసన శంకరరావు

తాడేపల్లి, జూలై 9, ప్రభాతవార్త : సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తూ ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు చెల్లించే డైట్ చార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించడాన్ని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక



ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక కారణాలతో వచ్చే ఏడాది నుండి అమలు చేద్దామని ఆర్థిక శాఖ అధికారులు అన్నప్పటికీ, సంక్షేమానికి పెద్ద పీట వేసే సీఎం చంద్రబాబు నాయుడు అలా కాదు వెంటనే అమలు జరపాలనడం, పేదలు బడుగుల అభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల పలు సమస్యలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితకు,శాఖ ముఖ్య కార్యదర్శి,సి ఎస్,సి ఎం లకు సంఘం తరఫున పలు విజ్ఞాపన పత్రాల నిచ్చామన్నారు.ప్రైవేటు భవనాల స్థానంలో పక్కా ప్రభుత్వ భవనాలు నిర్మించి,అన్ని మౌలిక వసతులతో ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా చూడాలని కోరామన్నారు. 70 ఏళ్లకు పైబడి ఆర కొర వసతులతో ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు నానా అగచాట్లు పడ్డారని,ఇకపై నూతన హాస్టళ్ల నిర్మాణాల నాపి, పూర్తిగా గురుకులాల వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. మా సంఘవిజ్ఞాపనను మన్నించి, స్వయంగా సీఎం గారే ఇకపై గురుకులాల వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషదాయకమన్నారు. సంక్షేమ శాఖకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించేందుకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందన్నారు. మెరుగైన వసతులు అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా, బయోడైవర్సిటీ పార్కుల తరహాలో హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు మెయింటెనెన్స్ గ్రాంటుగా రూ:100 కోట్లు కేటాయించడాన్ని అభినందిస్తున్నామన్నారు. అన్ని పోటీ పరీక్షలకు నైపుణ్య శిక్షణ ఇచ్చేలా, స్టడీ సర్కిళ్లు, సివిల్ కోచింగ్ సెంటర్లు మరిన్ని నెలకొల్పి పేద బడుగు విద్యార్థులకు మరింత అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితకు ఈ సందర్భంగా శంకరరావు ధన్యవాదాలు తెలిపారు.

## తెనాలిలో ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం: ప్రయాణికులు ఎక్కుతుండగానే బస్సు కదిలించిన వైనం

తెనాలి జులై9(ప్రభాతవార్త): ప్రయాణికులు సరిగా ఎక్కకముందే బస్సును కదిలించి ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటన తెనాలిలో కలకలం రేపింది.స్థానికుల కథనం ప్రకారం, గురువారం సాయంత్రం సుమారు 6:10 గంటలకు తెనాలి నుంచి శివాజీ చౌక్ మీదుగా కొల్లిపర వెళ్లే తిశ 29 ౖ 1767 నంబర్ గల ఆర్టీసీ బస్సు శివాజీ చౌక్ వద్ద ఆగింది. ప్రయాణికులు బస్సులోకి ఎక్కుతుండగానే, కొందరు ఫుట్‌బోర్డ్‌పై వేలాడుతుండగానే డ్రైవర్ ఎటువంటి హెచ్చరిక లేకుండా బస్సును ముందుకు



పోనిచ్చాడు.ఈ ఘటనను స్థానికులు వీడియో తీసి అభ్యంతరం వ్యక్తం చేశారు. వీడియోలో బస్సు డోర్ వద్ద ప్రయాణికులు వేలాడుతుండగా బస్సు రోడ్డుపై వేగంగా వెళ్లిపోవడం కనిపించింది.కండక్టర్ కూడా ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా, బస్సుకి రైట్ చెప్పాడని కొందరు ప్రయాణికులు ఆరోపించారు.ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని,కావున ఆర్టిసి అధికారులు తక్షణమే డ్రైవర్ కండక్టర్ లపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి

కాకుమాను జూన్ 9( ప్రభాత వార్త) మండల కేంద్రం కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సమావేశం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి కె ఎఫ్ కెన్నెడీ గురువారం తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ ఐ బి. హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని,విద్య పైనే దృష్టి పెట్టి మంచి మార్కులతో పాస్ అయ్యి పెద్ద ఉద్యోగం సంపాదించుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. ఈవ్ టీజింగ్ వంటి సమస్యలు ఉంటే మొదట మీ ఉపాధ్యాయులకు, తర్వాత మా పోలీస్ కార్యాలయానికి ఫోన్ ద్వారా కానీ,స్వయం గా కానీ వచ్చి తెలియజేయవచ్చని



విద్యార్థులకు తెలియజేశారు.సెల్ ఫోన్లు అధికంగా వాడకూడదన్నారు. తను చదువులో సాధారణ విద్యార్థి గా ఉండి, ఇప్పుడు ఆఫీసర్ ను అయ్యానని,తనను స్ఫూర్తి గా తీసుకోవాలని ఎస్ ఐ తెలిపారు. స్పెషల్ ఆఫీసర్,డిప్యూటీ డైరెక్టర్ గ్రౌండ్ వాటర్ ఇన్చార్జి బి . వందనం పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం 10 వ తరగతి లో 588 మార్కులు వచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు ను ,ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి క్రమశిక్షణ తో మెలగాలని కెన్నెడీ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జి బి వి . భాస్కరరావు ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం: ఎంఎల్సి ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ జులై9(ప్రభాతవార్త): పేదల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్టు, శాశమమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.మానవత్వమే ధ్యేయంగా,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్న ఎంఎల్సి ఆలపాటి. తెనాలి పట్టణానికి చెందిన కొత్రా రవీంద్రనాథ్ వైద్య చికిత్స కోసం, తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి



సహాయనిధి లెటర్ అఫ్ క్రెడిట్ నుంచి రూ. 4,76,208/ మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి, గురువారం బాధితకుటుంబ సభ్యులకు రు.4,76,208/ ల చెక్కును అందజేసిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయిపై సమాచారం ఇస్తే నగదు బహుమతి: 2టౌన్ సీఐ రవీంద్ర బాబు

తెనాలి జులై9(ప్రభాతవార్త): తెనాలి పట్టణంలో గంజాయి విక్రయాలు,వినియోగంపై తగు విశ్వసనీయ సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి వారికి నగదు బహుమతి అందజేస్తామని టూ టౌన్ సిఐ రవీంద్రబాబు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి సేవించడం లేదా రవాణా చేయటం విక్రయించటం లాంటి నేరాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా మహిళలు యువతులను వేధించే వారిపై రౌడీ షీట్ తెరచి కఠినంగా వ్యవహరిస్తామని, శాంతి భద్రతలు కాపాడే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. టూ



టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా,నేరరహిత ప్రాంతంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యం అన్నారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా: డైరెక్టర్ జాకీర్ హుస్సేన్

తెనాలి జులై9(ప్రభాతవార్త): జులై 11వ తేదీన ఉదయం 9 గంటలకు విజయవాడలోని ఇస్లాం పేట ముసాఫిర్ ఖానా ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జాబ్ మేళా లో మైనార్టీ యువత పాల్గొనాలని,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అధ్యక్షతన జాబ్ మేళా నిర్వహించబడుతుందని, ఇందులో సుమారు 65 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారన్నారు. పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ డిప్లమా చదివిన వారు అర్హులు ఆసక్తి కలవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని దరఖాస్తులు నమోదు చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందవలసిందిగా కోరుచున్నామన్నారు.ఈ యొక్క జాబ్ మేళా ముస్లిం క్రిస్టియన్ సిక్కులు, బౌద్ధులు జైనులు పార్సిలకు అవకాశం కలదని,కావున ఈ జాబ్ మేళా లో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందవలసిందిగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ జాకీర్ హుస్సేన్ తెలియజేశారు.




10-7Pg5_10-7Pg5.qxd 09/Jul/26 11:22 PM Page 1



# భారత్ ఆర్థికవ్యవస్థపై విదేశీ ఇన్వెస్టర్లకు ఎంతో నమ్మకం

## భారత్ ఎన్ఐఐఎఫ్‌లో ఆసీస్ పెన్షన్‌ఫండ్ రూ.3వేల కోట్ల పెట్టుబడులు: మెల్‌బోర్న్ సదస్సులో ప్రధానిమోడీ



**మెల్‌బోర్న్,జులై 9:** భారత్‌లో విదేశీ పెట్టుబడుల ప్రవాహం మరోసారి ఊపందుకుంది. ఆస్ట్రేలియా లోని అతిపెద్ద పెన్షన్ ఫండ్ ఆస్ట్రేలియన్ సూపర్ భారతదేశంలో రూ.3,311 కోట్లు అదనంగా పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టు బడిని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ఎన్ఐఐఎఫ్‌లో పెట్టనుంది. ఈ నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ స్వాగతిస్తూ, భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ పెట్టుబడిదారుల విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడి భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాల రంగం, సంస్కర ణలపై అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఉంచు తున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఇండియా-ఆస్ట్రేలియా సిఇఒ ఫోరమ్‌లో మోడీ ఈవ్యాఖ్యలుచేసారు. మెల్‌బోర్న్‌లో జరిగిన ఇండియా-ఆస్ట్రేలియా సిఇఒ ఫోరమ్ సదస్సులో ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని ఆల్బనీస్‌తోకలిసి ప్రధాని పాల్గొని భారత్‌లోని పెట్టుబడుల అవకా శాలను వివరించారు. భారత్‌ఆస్ట్రేలియా మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే కీలక అడుగుగా పెన్షన్‌ఫండ్ పెట్టుబడిఅని ప్రధాని మోడీ అభివర్ణించారు. ఎన్ఐఐఎఫ్‌లో ఆస్ట్రేలియన్ సూపర్ ప్రకటించిన కొత్త 500 మిలియన్ల పెట్టు బడితో భారతదేశంలో తమ పెట్టుబడులను మరింత విస్తరించనుంది. ఈ తాజా పెట్టుబడితో భారత ఆస్తి రంగంలో ఆస్ట్రేలియన్ సూపర్ మొత్తం పెట్టుబడి 3.3 బిలియన్లడాలర్లకు చేరనుంది. ప్రస్తుతం ఈ సంస్థ భారత్‌లో మౌలిక సదుపా యాలు, ఈక్విటీలు, ప్రైవేట్ మార్కెట్లలో ఇప్పటికే సుమారు 2.8 బిలియన్లు పెట్టుబడి పెట్టింది. ఆస్ట్రేలియన్ సిఇఒ పాల్ ష్రోడర్ మాట్లాడుతూ, ప్రధాని మోడీకి వ్యాపారం, పెట్టుబడులపై లోతైన అవగాహన ఉందని అన్నారు. ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు స్థిరమైన విధానాలు, దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలపై స్పష్టమైన దృష్టిని కలిగి ఉన్నారు.

వ్యాపార సంస్థలతో ఆయన వ్యవహరించే తీరు మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంది. భారత్-ఆస్ట్రేలియా ప్రజల మధ్య ఉన్న బలమైన సంబంధాలు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలకు దారి తీస్తాయని ష్రోడర్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియన్ సూపర్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ షాన్ మాన్యుయెల్ మాట్లాడుతూ, భారత్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతం లభిస్తుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి. రోడ్లు, రైల్వేలు, ఇంధనం, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ప్రాజెక్టులకు నిధులు అందుబాటులోకి రావడం ద్వారా భారత్-ఆస్ట్రేలియా ఆర్థిక భాగస్వామ్యం మరింత బలపడతాయని ఇరుదేశాలప్రధానులు వెల్లడించారు.

**రక్షణ, సముద్ర భద్రతపై ప్రత్యేక దృష్టి**

శుద్ధిచేసిన యురేనియంను భారత్‌కు సరఫరాచేసే ఒప్పందంతోపాటు ఇంధనభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రెండుదేశాలు అవగాహనకు వచ్చాయి. ఇరు దేశాలు సంయుక్త రక్షణ, భద్రతా సహకార ప్రకటనను ఆమోదించాయి.దీని ద్వారా రక్షణ పరిశ్రమల్లో భాగస్వామ్యం, ఉమ్మడి ఆవిష్కరణలు, సమాచార మార్పిడి, విపత్తుల సమయంలో మానవతా సహాయం, సహాయక చర్యల్లో సహకారం మరింత బలోపేతం కానుంది. అలాగే సముద్ర భద్రత సహకార రోడ్‌మ్యాప్‌పై అంగీకారం కుదిరింది. భారత తీర రక్షక దళం, ఆస్ట్రేలియా మారిటైమ్ బోర్డర్ కమాండ్ మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదిరింది. ఇంధన భద్రతపై ఇరు దేశాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఆస్ట్రేలియా నుంచి భారత్‌కు యురేనియం సరఫరా జరిగేలా పౌర అణు ఒప్పందం కింద పరిపాలనా ఏర్పాటుపై అంగీకారం కుదిరింది. దీని ద్వారా భారత్ ఇంధన వనరులు మరింత విస్తరించడంతో పాటు శక్తి భద్రత బలోపేతం కానుంది.


**మెల్‌బోర్న్ సూపర్‌హిట్**

మెల్‌బోర్న్‌లో ఇండియా ఆసీస్ సిఇఒల ఫోరమ్ సదస్సుతోపాటు ప్రవాసభారతీయుల సమావేశంలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ మెల్‌బోర్న్ సభ సూపర్‌హిట్ అని బ్లాక్‌బస్టర్ అని వ్యాఖ్యానించారు. భారతీయులు ఏదేశంలో ఉన్నా ఆ దేశ ప్రగతికి దోహదపడుతూ భారత ప్రతిష్టను ఇనుమడింపచేస్తా రన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తా ప్రపంచానికి చాటిచెప్పామని,

ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా భారత్ ఉపేక్షించ బోదని సందేశం పంపించగలిగామన్నారు. అలాగే మేకిన్ ఇండియా ఇపుడు ప్రపంచ వ్యాప్తం కావడం భారత్‌కు గర్వకారణంగా నిలిచిందని మోడీ పేర్కొన్నారు.

## ఇంధన భద్రతపై ఆస్ట్రేలియా భారత్‌ల ఒప్పందం

**మెల్‌బోర్న్,జులై 9:** భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య ఇంధన భద్రతకు సంబంధించి ప్రధానఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం వల్ల ఆస్ట్రేలియా నుంచి శాంతియుత అవసరాల కోసం భారత్‌కు యురేనియం ఎగుమతులకు మార్గం సుగమమైంది. ఇంధన రంగంలో రెండు దేశాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అడుగుగా దీనిని భావిస్తున్నారు. ఆస్ట్రేలియాలో జరిగిన వార్షిక ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశం తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ సంయుక్తంగా ఈ విషయాన్ని ప్రకటించారు. అణుశక్తి రంగంలో కీలక ఒప్పందం కుదిరిందని, దీనివల్ల ఆస్ట్రేలియా నుంచి భారత్‌కు యురేనియం సరఫరాకు మార్గం ఏర్పడుతుందని మోడీ తెలిపారు. ఇది దేశ స్వచ్ఛ ఇంధన లక్ష్యాలకు కొత్త ఊతం ఇస్తుందని చెప్పారు. రెండు దేశాలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఇంధన వాణిజ్యం, సరఫరా వ్యవస్థ బలోపేతం, స్వచ్ఛ ఇంధన వినియోగం పెంపుపై కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించాయి. 2015లో కుదిరిన అణు సహకార ఒప్పందం కింద యురేనియం ఎగుమతులకు అవసరమైన పరిపాలనా ప్రక్రియలను కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చే యురేనియం పూర్తిగా శాంతియుత అవసరాలకే వినియోగిస్తామని స్పష్టం చేశాయి. దీనిపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ భద్రతా నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరా, ధరలపై ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశాయి. అయినా ఇంధన సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు కొనసాగిస్తామని వెల్లడించాయి. ద్రవీకృత సహజ వాయువు సరఫరాలో ఆస్ట్రేలియా, ద్రవ ఇంధనాలు, పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాలో భారత్ కీలక భాగస్వాములని రెండు దేశాలు గుర్తించాయి. పునరుత్పాదక ఇంధనం, తక్కువ కాలుష్య ఇంధనాలు, పెట్టుబడులు, ప్రాంతీయ సహకారాన్ని మరింత పెంచాలని నిర్ణయించాయి. బొగ్గు, డీజిల్, సహజ వాయువు వంటి ఇంధనాల సరఫరా స్థిరంగా కొనసాగేలా కలిసి పనిచేస్తామని స్పష్టంచేశాయి. భారత్ ప్రారంభించిన గ్లోబల్ బయోఫ్యూయెల్స్ అలయన్స్ కార్యక్రమాన్ని కూడా ఆస్ట్రేలియా స్వాగతించింది.



# ఆ ఉత్పత్తులకు సుంకాలుండవ్!

## మోడీ పర్యటనకు ముందే న్యూజిలాండ్ కీలక ప్రకటన

**వెల్లింగ్టన్, జులై 9:** భారత ప్రధాని నరేంద్ర మోడీ న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లడానికి ముందే ఆ దేశ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ కీలక ప్రకటన చేశారు. భారత్‌కు న్యూజిలాండ్ ఎగుమతి చేస్తున్న వస్తువుల్లో 57 శాతం ఉత్పత్తులపై ఇకపై ఎలాంటి సుంకాలు ఉండబోవని చెప్పారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన తొలిరోజు నుంచే ఇది అమలులోకి వస్తుందన్నారు. ఈ చారిత్రక ఒప్పందం ద్వారా భారత మార్కెట్‌లో న్యూజిలాండ్ ఉత్పత్తులకు విస్తృత ప్రవేశం లభిస్తుందని, ఇది న్యూజిలాండ్ వ్యాపారులకు ఊతమిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టుచేశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న ప్రధాని మోడీ.. ఈ నెల 10,11 తేదీల్లో న్యూజిలాండ్‌లో పర్యటించనున్నారు. దాదాపు గత 40 యేళ్లలో భారత ప్రధాని అక్కడ పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా అక్లాండ్‌లో ఏర్పాటు చేయనున్న సమావేశంలో వాణిజ్య ఒప్పందాలు, అభివృద్ధి, తదితర అంశాలపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. వాణిజ్యం, రక్షణ, పరస్పర సహకారం తదితర అంశాలపై ప్రధాని మోడీ దృష్టిపెట్టనున్నారు. అంతేకాకుండా అక్కడి వ్యాపారవేత్తలు, క్రీడాకారుల తోనూ మోడీ సమావేశం కానున్నారు.

# నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌లో హనీమూన్ బోగీ

## టిటిఇ సస్పెన్షన్‌కు దారితీసిన అత్యుత్సాహం



**ముంబయి,జులై 9:** ఎసి రైలు బోగీని హనీమూన్ సూట్‌లా అలంకరించి కొత్త జంటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దృశ్యాల విడియోలు హల్‌చల్ చేసినవైనం సంబంధిత టిటిఇ సస్పెన్షన్‌కు దారితీసింది. బెలూన్లు, పూలమాలలు, గులాబీ రేకులు, ఐ లవ్ యూ బోర్డులతో అలంకరించిన రైలు క్యాబిన్‌ను చూసిన నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేయడంతో పాటు రైల్వే భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నెల 6న బల్లార్షా-ముంబై నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. జల్నాకు చెందిన ఓ నూతన వధూవరుల కోసం రైల్లోని ఎసి కూపేను ముందుగానే బుక్ చేశారు. అదే సమయంలో 'రహత్ రూమ్ డెకరేషన్' అనే ఈవెంట్ డెకరేషన్ సంస్థకు చెందిన సిబ్బంది రైలులోకి వెళ్లి క్యాబిన్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. కొత్త దంపతులు ఔరంగాబాద్ నుంచి కారులో జల్నా రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడి నుంచి రైలులో ప్రయాణం ప్రారంభించారు. ఆన్‌లైన్ ద్వారా డెకరేషన్ సేవలను బుక్ చేసుకున్నట్లు తెలుస్తోంది. రైలు క్యాబిన్‌ను హనీమూన్ సూట్‌ను తలపించేలా తీర్చిదిద్దడంతో ఆ దృశ్యాలు క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వీడియో వైరల్ కావడంతో రైల్వే అధికారులపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. అనుమతి లేకుండా బయటి వ్యక్తులు రైలులోకి ఎలా ప్రవేశించారు? భద్రతా నిబంధనలు ఎలా ఉల్లంఘించారనే ప్రశ్నలు తలెత్తాయి. విషయం రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి చేరడంతో అధికారులు వెంటనే విచారణ ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో బయటి వ్యక్తులను అనుమతి లేకుండా రైలులోకి అనుమతించడం, ప్రయాణికుల కంపార్ట్‌మెంట్‌లో భారీగా అలంకరణలు చేయడం రైల్వే నిబంధనలకు విరుద్ధమని అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించారనే ఆరోపణలతో సంబంధిత టిటిఇ గిరీష్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ శాఖాపరమైన విచారణకు ఆదేశించారు.



# రాయ్‌గఢ్‌లో కుండపోత కొట్టుకుపోయిన గ్యాస్ సిలిండర్లు

**రాయ్‌గడ్,జులై 9:** మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వరదల కారణంగా పన్వేల్ తాలూకాలోని హెచ్‌పిసిఎల్ పాతాళగంగా ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ నీటమునిగింది. దీంతో నింపినవి, ఖాళీవి కలిపి సుమారు 3,000 సిలిండర్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయి పాతాళగంగా నదిలోకి చేరాయి. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కిషన్ జవాలే ప్రజలను అప్రమత్తం చేశారు. నదిలో లేదా ఒడ్డున కొట్టుకొచ్చిన సిలిండర్లు కనిపించినా వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాకొద్దని సూచించారు. ఇంటికి తీసుకెళ్లొద్దని హెచ్చరించారు. వాటిలోగ్యాస్ ఉందో లేదో, అవి సురక్షితస్థితిలో ఉన్నాయో లేదో తెలి యదని వెల్లడించారు. వాటినితెరవడం లేదా వినియోగించడం ప్రమాదకరమని పేర్కొన్నారు. వరదల్లో కొట్టుకుపోయిన సిలిండర్లనుగుర్తించి తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నదిలో లేదా పరిసరప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్లు కనిపిస్తే వెంటనే అధికారులకు సమా చారం అందించాలని ప్రజలను కోరారు.

# ఢిల్లీలో భారీ వర్షం

**న్యూఢిల్లీ,జులై 9:** ఉత్తర భారతదేశంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో జన జీవనం స్తంభించిపోతున్నది. గురువారం తెల్లవారు జామున ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షాలకు రోడ్లు చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ఢిల్లీలోని పలు ప్రాంతాలకు ఇప్పటికే ఐఎండీ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు, మెరుపులతోకూడిన వర్షాలు పడే అవ కాశం ఉందని హెచ్చరించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంకారణంగా న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, మునీర్కా, ఇతర ప్రాంతాలతో సహా నగరంలోని కొన్ని ప్రాంతాలలో నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్కు అంతరాయంఏర్పడింది. వర్షాల నేప థ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశంలో కురుస్తున్న వర్షాలపై సమీక్షించారు. మంగళవారం కేరళలోని వయనాడ్‌లో శిథిలాలు కూలిపోయి పలువురు చనిపోవడం, జమ్మూలోని దోడాలో ఆకస్మిక వరదలు, మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి భారీ వర్షాల వల్ల తలెత్తిన పరిస్థితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.


# జననీరాజనం మధ్య ఖమైనీ అంత్యక్రియలు



**టెహ్రాన్,జులై 9:** ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు సూర్యాస్తమయంలోపు పూర్తిచేసారు. అంత్యక్రియలకు లక్షలాది మంది తరలివచ్చారు. ఈ ఉదయమే అంత్యక్రియలు పూర్తి కావాల్సి ఉండగా సాయంత్రానికి వాయిదా పడ్డాయి. ఖమేనీ పార్థివదేహం ఖమేనీ స్వస్థలమైన ఈశాన్య ఇరాన్‌లోని మష్హద్ నగరానికి చేరుకుంది ఇరాక్‌లోని పవిత్ర నగరాలు నజఫ్, కర్బలా దగ్గర నిర్వహించిన అంతిమయాత్రల్లో లక్షలాది మంది పాల్గొనడంతో అంత్యక్రియల కార్యక్రమం ఆలస్యమైంది. తొలుత గురువారం ఉదయమే అంత్యక్రియలు పూర్తి కావాల్సి ఉండగా భారీ జనసందోహం కారణంగా అంత్యక్రియలను సాయంత్రానికి వాయిదా వేశారు. ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ విడుదల చేసిన దృశ్యాల్లో మహాన్ ఎయిర్ విమానం ద్వారా ఖమేనీ భౌతికకాయం మష్హద్ విమానాశ్రయానికి చేరుకున్నట్లు కనిపించింది. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రకారం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు (అనగా భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4:30 గంటలకు) అంత్యక్రియలు పూర్తిచేసారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఫిబ్రవరి 28న ఖమేనీ మరణించారు. మూడు నెలల తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. భీకరమైన యుద్ధం కారణంగా వాయిదా పడ్డాయి. ప్రస్తుతం అంత్యక్రియల్లో భాగంగా ముందుగా ఇరాక్‌లోని నజఫ్, కర్బలా నగరాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన భౌతికకాయాన్ని విమానంలో మష్హద్‌కు తరలించారు.

ఈ సాయంత్రంతో అన్ని కార్యక్రమాలు పూర్తి కానున్నాయి. టెహ్రాన్‌తో పాటు పలు నగరాల్లో జరిగిన అంతిమయాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఖమేనీకి నివాళులర్పించారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కాపాడిన నాయకుడిగా.. అమెరికా-ఇజ్రాయెల్ విధానాలకు వ్యతిరేకంగా నిలిచిన నేతగా ఆయనను కొనియాడారు.టెహ్రాన్‌కు చెందిన 60 యేళ్ల హుస్సేన్ అక్బరీ మాట్లాడుతూ ప్రపంచానికి మేము అణచివేతకు తలవంచబోమని, మా నాయకుడి రక్తానికి ప్రతీకారం తీర్చుకుంటామని నిరూపించడమే మా లక్ష్యం అని అన్నారు.

## అమెరికా బాంబులేసిన ఖమేనీ కాంపౌండ్ దృశ్యాలు.. షేర్ చేసిన ఇరాన్



**టెహ్రాన్, జులై 9:** అమెరికా-ఇరాన్ యుద్ధం ప్రారంభమైన రోజునే అప్పటి సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మృతి చెందారు. టెహ్రాన్‌లోని కాంపౌండ్‌లో ఆయనతోపాటు ఇతర కీలక నేతల లక్ష్యంగా ఆ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఖమేనీని గురువారం సమాధి చేయనున్న నేపథ్యంలో దాడుల్లో దెబ్బతిన్న ఆ భవనం దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా షేర్ చేసింది. 35 సెకన్ల నిడివి గల ఆ విడియోలో.. అత్యంత దారుణంగా భవనం దెబ్బతిన్న దృశ్యాలు కన్పించాయి. ఖమేనీ అంతిమయాత్ర వారం రోజులు సాగింది. ఇరాన్, ఇరాక్‌లలోని వివిధ నగరాల మీదుగా ఈ అంతిమయాత్ర సాగింది. ఈ మార్గాల్లో భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ నేతకు అంతిమ వీడ్కోలు పలికారు. ఖమేనీ పార్థివదేహాన్ని ఇరాన్‌లోని ఆయన సొంత పట్టణమైన మషహద్‌లో గురువారు ఖననం చేశారు. ఈ క్రమంలో ఈ పట్టణానికి చేరుకోవడానికి ఉపయోగించే రెండు వంతెనలు అమెరికా దాడుల్లో ధ్వంసమయ్యాయి. మరోవైపు దాడుల నేపథ్యంలో టెహ్రాన్- మషహద్ మధ్య రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. అంత్యక్రియల కార్యక్రమానికి ఆటంకం కలిగించేందుకే యుఎస్ ఈ దాడులు చేసిందని ఐఆర్‌జిసి ఆరోపించింది. ఇవి ఇలాగే కొనసాగితే.. తమ నుంచి వచ్చే భీకరంగా ఉంటుందని హెచ్చరించింది.

# భారత్‌కు తిరిగి వస్తున్న అపురూప ఖళాఖండాలు



**మెల్‌బోర్న్,జులై 9:** ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ప్రధానిమోడీకి ఆదేశ ప్రధాని ఆంటోని అల్బనీస్ అద్భుత రిటర్న్ గిఫ్టులు ఇచ్చారు. భారత్‌కు చెందిన అపురూపమైన చారిత్రక విగ్రహాలు, పూజా సామాగ్రిని వెనక్కి ఇచ్చేసింది ఆస్ట్రేలియా. అవి త్వరలోనే తిరిగి స్వదేశానికి చేరుకోనున్నాయి. తమిళనాడులోని అతి పురాతన ఆలయాలకు చెందిన ఈ అరుదైన సాంస్కృతిక సంపదను భారత్‌కు తిరిగి అప్పగించడానికి ఆస్ట్రేలియా అంగీకరించింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను కూడా పూర్తి చేసింది. ఇందులో భద్రకాళి అమ్మవారి రూపంతో కూడిన లోహపు త్రిశూలం, పవిత్ర రాతి నంది విగ్రహం, షణ్ముఖ కార్తికేయుడి రాతి విగ్రహం ఉన్నాయి. దీంతో దేశ పురాతన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించే దిశగా, చట్టవిరుద్ధ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఓ ముందడుగు పడినట్టయింది. భారతీయ శిల్పకళా వైభవానికి, అపార సాంస్కృతిక చరిత్రకు నిదర్శనమైన ఈ కళాఖండాలు చోళులు, విజయనగర రాజుల కాలం నాటివి. తిరిగా రాబోతున్న ఈ కళాఖండాలలో తమిళనాడులోని తిరువారూర్ జిల్లా, కొల్లుమాంగుడిలో కొలువై ఉన్న శ్రీ కాశీవిశ్వనాథస్వామి ఆలయానికి చెందిన రెండు ముఖ్యమైన లోహ, రాతి శిల్పాలు ఉన్నాయి. అందులో మొదటిది త్రిశూలం. దీని పైభాగంలో ఉగ్రరూపంలో ఉన్న భద్రకాళి అమ్మవారి ప్రతిమ అత్యంత కళాత్మకంగా చెక్కారు కళాకారులు. శైవ శాక్తేయ సంప్రదాయాల ప్రకారం ఈ త్రిశూలం దుష్టశిక్షణ, దైవిక శక్తి, రక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. ఇది దాదాపు 13వ శతాబ్దం నుంచి 16వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్నారు. అదే కాశీవిశ్వనాథస్వామి ఆలయానికి చెందిన మరో అరుదైన రాతి శిల్పం నంది విగ్రహం. పరమశివుడి వాహనమైన ఈ నందిని తమిళ శైవ శిల్ప సంప్రదాయంలో అత్యంత సహజసిద్ధంగా తీర్చిదిద్దారు. మెడలో గంటలు, అందమైన పూలదండలతో ప్రశాంత వదనంతో పడుకుని ఉన్న భంగిమలో ఉన్న ఈ నంది శిల్పం చోళుల నాటి శిల్పకళా శైలిని కలిగి ఉంది. శైవ క్షేత్రాల్లో మహాశివుడి గర్భగుడికి అభిముఖంగా కనిపించే నంది విగ్రహం నిస్వార్థ భక్తి, బలం, ధర్మానికి ప్రతీక. వీటితో పాటు తంజావూరు జిల్లా మానంబాడిలో కొలువైన ప్రసిద్ధ నాగనాథస్వామి దేవాలయానికి చెందిన ఆరు తలల కార్తికేయుడి రాతి విగ్రహం కూడా త్వరలోనే భారత్‌కు రానుంది. 11వ శతాబ్దంలో మొదటి రాజేంద్ర చోళుడి కాలంలో నిర్మితమైన ఈ ఆలయంలో కార్తికేయుడి ఈ ఆరు ముఖాల రూపం అపారమైన దివ్య జ్ఞానం, శౌర్యాం, రక్షణను సూచిస్తుంది. 12 చేతుల్లో విభిన్న ఆయుధాలను ధరించి, పక్కనే వాహనమైన నెమలితో కూడి ఉన్న ఈ ఐతిహాసిక శిల్పం చోళుల కాలపు శిల్పకళా ప్రాభవానికి అద్దం పడుతోంది.

# సంక్షిప్త వార్తలు

## అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలి



**వాషింగ్టన్, జులై 9:** హెచ్-1బి వీసా దుర్వినియోగాలకు పాల్పడే వారిపై అమెరికా చేపట్టిన చర్యలపై అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ స్పందించారు. అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలని పునరుద్ఘాటించారు. వీసా మోసాలకు పాల్పడే వారిపై అమెరికా కార్మిక శాఖ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని, విచారణ నిమిత్తం కొంతమందికి నోటీసులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. విస్కా న్సిన్‌లో జరిగిన ఓకార్యక్రమంలో వాన్స్ మాట్లాడుతూ.. 'అత్యున్నత ప్రతిభ కలిగిన శాస్త్రవేత్తలు, వైద్యులు, సాంకేతిక నిపుణులు అమెరి కాలో పనిచేసేందుకు వీలుగా హెచ్-1బి వీసాను రూపొందించాం. కానీ, కొన్ని పెద్ద కంపెనీలు, వ్యక్తులు ఈ వీసా విధానాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను నియమించుకుని అమెరికా కార్మికు ఉపాధిని దెబ్బతీస్తున్నారు.వీసా దుర్వినియోగం చేసేవారిని ఇకపై ఉపేక్షించబోం. అలాంటి వారికి అమెరికాలోకి ప్రవేశం ఉండదు అని స్పష్టం చేశారు.

## స్పౌజ్ బెనిఫిట్స్‌కు స్వలింగ సంపర్కులు అనర్హులు

**ముంబై:** స్వలింగ సంపర్కుల జంట పెట్టుకున్న అభ్యర్థనను ఆదాయపన్ను శాఖ కొట్టిపారేసింది. వివాహ చట్టం ప్రకారం కానుకలపై ఇచ్చే ఆదాయపన్ను మినహాయింపును తమకు కూడా కల్పించాలని కోరుతూ ఓ స్వలింగ సంపర్కుల జంట బాంబే హైకోర్టును ఆశ్రయించింది. ఆదాయపన్ను శాఖలోని సెక్షన్ 56(2)(ఎక్స్) కింద కలిగే బెనిఫిట్స్ తమకు కూడా ఇవ్వాలని కోరుతూ సేమ్‌సెక్స్ జంట కోరింది. పాయో అశిహో, వివేక్‌దివాన్ అనే జంట ఈపిటీషన్ వేసింది. తమకు పన్ను మినహాయింపు ఇవ్వక పోవడం అనైతికమని స్వలింగ సంపర్కుల జంట వాదించింది. స్వలింగ సంపర్కుల జంట పెట్టుకున్న అభ్యర్థనను ఆదాయపన్ను శాఖ వ్యతిరేకించింది. పెళ్లి కానుకలపై జీవితభాగస్వాములు మినహాయింపు కోరడం చట్టం ప్రకారం వర్తిస్తుందని, కానీ పాయో, వివేక్‌లు దంపతులు కారు అని, వాళ్లు కేవలం స్వలింగ సంపర్క భాగస్వాములు మాత్రమే అని, వారికి ఆదాయపన్ను శాఖ చట్టాలు వర్తించవన్నారు.

## కరూర్ బాధితులకు ఉద్యోగాలు



**చెన్నై,జులై 9:** తమిళనాడు సిఎం విజయ్ శుక్రవారం కరూర్‌లో పర్యటించను న్నారు. 2025, సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో సుమారు 41 మంది మృతిచెందిన విషయంతెలిసిందే. టీవీకే ప్రచార సభకు హాజ రైనజనం నటుడు విజయ్‌ను చూసేందుకు ఎగబడ్డారు. అయితే కరూర్ తొక్కిసలాటకు చెందిన సుమారు 32 మంది బాధిత కుటుంబాలకు రేపు సీఎం విజయ్ ప్రభుత్వ ఉద్యోగ అపాయింట్ మెంట్ ఆర్డర్లను అందజేయను న్నారు. ఈపర్యటన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్ధిదారులకుకూడా ఆయన సాయం చేయనున్నారు.

## 300కుపైగా ఫైవ్‌స్టార్ హోటళ్లకు టోకరా

**న్యూఢిల్లీ,జులై 9:** దేశవ్యాప్తంగా గత మూడు దశాబ్దాలుగా 300కుపైగాలగ్జరీ హోటళ్లను బురిడీ కొట్టించిన తమిళనాడుకు చెందిన 69 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ గుర్తింపులతో ఫైవ్‌స్టార్ హోటళ్లలో బస చేసి, బిల్లులు చెల్లించకుండా పరారయ్యేవాడని పోలీసులు తెలిపారు. నిందితుడిని బింగ్సన్ జాన్‌గా గుర్తించారు. విదేశీ టూరిస్ట్ గైడ్, ఇంగ్లీష్ టీచర్, యోగా ట్రైనర్ వంటి వేర్వేరు గుర్తింపులతో ఫైవ్‌స్టార్ హోటళ్లలో గదులు బుక్ చేసుకుని, పలురోజులు అక్కడే ఉంటూ హోటల్ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకునేవాడు. అనంతరం బిల్లు చెల్లించకుండా అక్కడి నుంచి వెళ్లిపోయేవాడు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ హయత్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకున్న జాన్, అక్కడ రెండు రోజుల పాటు బస చేసి రూ.63,755 విలువైన బిల్లు చెల్లించకుండా వెళ్లిపోయాడు. సుమారు రూ.1.48 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌ను కూడా తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.హోటల్ యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో యాంటీ క్రైమ్ అండ్ సైబర్ యూనిట్, టెలీబాంధా పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. మొబైల్ ఫోన్ కాల్ డేటా, పత్రాలు, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించి ఒడిశాలోని భువనేశ్వర్‌లో అతడి ఆచూకీని గుర్తించారు. రాయ్‌పూర్ పోలీసుల ప్రత్యేక బృందం 72 గంటల్లోనే అతడిని అదుపులోకి తీసుకుని, "ఆఫీస్ పని కోసం" తీసుకెళ్లానని చెప్పిన దొంగిలించిన ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకుంది.




భారత్ టెక్స్-2026లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక పెవిలియన్

## 14 నుంచి న్యూఢిల్లీలో భారత్ టెక్స్-2026

### ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ చేనేత, జౌళి, వస్త్ర పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జూలై 14నుంచి 17 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే భారత్ టెక్స్-2026లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పెవిలియన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని చేనేత, జౌళి, అపారెల్, గార్మెంట్ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను, ఎగుమతి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పనుంది. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ హాల్ నంబర్-9, స్టాల్ నంబర్-95లో ప్రత్యేక పెవిలియన్‌ను ఏర్పాటు చేసింది. గత రెండు ఎడిషన్లలో విజయవంతంగా పాల్గొన్న అనుభవంతో ఈసారి మరింత విస్తృత స్థాయిలో రాష్ట్ర టెక్స్‌టైల్ రంగాన్ని ఆవిష్కరించనుంది. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని చాంపియన్, ఆస్పిరేషనల్ జిల్లాలకు చెందిన 40 మంది పారిశ్రామికవేత్తలు, ఎగుమతిదారులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారు. వీరికి అంతర్జాతీయ కొనుగోలుదారులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యే అవకాశం లభించడంతో పాటు కొత్త వ్యాపార భాగస్వామ్యాలు, ఎగుమతి అవకాశాలు, ప్రపంచ మార్కెట్లపై అవగాహన పెంపొందే అవకాశం కలగనుంది. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆలోచనల మేరకు చేనేత ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మరింత గుర్తింపు తీసుకురావడం, నేతన్నలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడం, పారిశ్రామికవేత్తలకు కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

## ఐదుగురు సీనియర్ అధికారులకు ఐఎఎస్ హోదా

**విజయవాడ,జులై9, ప్రభాతవార్తప్రతినిధి:** నాన్‌స్టేట్ సివిల్ సర్వీసెస్ కోటాలో ఐదుగురు సీనియర్ అధికారులకు ఐఎఎస్ హోదా కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి డీవోపీటీ అండర్ సెక్రటరీ కవిత ఇప్పటికే నోటిఫికేషన్ జారీచేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన పి.గోపినాథ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన జి.బాలకృష్ణ, రాష్ట్ర పన్నుల శాఖకు చెందిన ఎం.జయకృష్ణ, పరిశ్రమల శాఖకు చెందిన ఎ.ఎ.ఎల్.పద్మావతి, జైళ్ల శాఖకు చెందిన ఎం.వరప్రసాద్ ఐఎఎస్‌కు ఎంపిక అయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి డీవోపీటీ పంపించింది. 2023-24, 2024-25కు సంబంధించి నాన్‌స్టేట్ సివిల్ సర్వీసెస్ కోటాలో ఆరు ఐఎఎస్ పోస్టులు ఖాళీ ఉండగా ప్రభుత్వం ఐదు పోస్టులను భర్తీ చేసింది. ఆరు పోస్టులకు 69మంది సీనియర్ అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో సర్వీస్ ట్రాక్ బాగున్న 29 మంది అధికారులను ఎంపిక చేసిన ప్రభుత్వం, పేర్లను యుపీఎస్సీకి పంపించింది. డిసెంబరు 29,30 తేదీల్లో వారికి ఇంటర్వ్యూలను నిర్వహించింది. స్టేట్ సివిల్‌సర్వీసెస్ కోటాలో సీనియర్ రెవెన్యూ అధికారి గేదెల శ్రీను కుమార్ ఐఎఎస్‌కు ఎంపిక అయ్యారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక నోటిఫికేషన్ డీవోపీటీ జారీ చేసింది. ఆమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ కూడా ఉత్తర్వు జారీ చేశారు.

## తెలంగాణ మంత్రి సీతక్కకు సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ మంత్రి సీతక్క పుట్టినరోజు సందర్భంగా ఏపీ సీఎం చంద్ర బాబు ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు. ప్రజాసేవలో మీరు మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో ఉండాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను అని తన సందేశంలో పేర్కొన్నారు. ఎక్స్ వేదికపైనే మంత్రి నారా లోకేశ్ కూడా సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెను అణగారిన వర్గాల గొంతుకగా అభివర్ణిస్తూ, ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడుతూ లోకేశ్ ట్వీట్ చేశారు.

## కాపులూ.. కాంగ్రెస్‌తో కలవండి ముఖ్యమంత్రిని చేస్తాం

### కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు కాపులు ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి కాలేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ అన్నారు. సుమారు 20శాతం జనాభా కలిగి, ఓటర్లలో అత్యధిక శాతం ఉన్న కాపు సామాజిక వర్గం రాజకీయంగా తీవ్ర నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైందన్నారు. జగన్, చంద్రబాబు ఇరువురూ కాపులను ముఖ్యమంత్రిగా అంగీకరించరని, వారు లేదా వారి వారసులను మాత్రమే ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేసుకుంటారని తెలిపారు. కాపు సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే, ముఖ్యమంత్రి అవుతారని చింతా మోహన్ పేర్కొన్నారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా కావాలని కోరుతున్నారని, వారు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే, తప్పకుండా అధికారంలోకి రాగానే రాజ్యాంగ సవరణ చేసి, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇస్తామన్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో జయలలితకు ఒక న్యాయం?జగన్‌కు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. జగన్‌కు మోడీ మద్దతు ఉందన్నారు. అందుకే కేసులు విచారణ ఆలస్యం అవుతోందన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో రైతుల భాగస్వామ్యమే లక్ష్యం

### 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్



**విజయవాడ,జులై 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని రైతులు న్యాచురల్ ఫార్మింగ్ విధానంలో పెద్ద ఎత్తున సాగుకు సిద్ధమయ్యేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్యాచరణ రూపొందించాయని, 2035 నాటికి మన రాష్ట్రంలో 60 లక్షలకు పైగా రైతుల ప్రకృతి వ్యవసాయంలో భాగస్వామ్యం లక్ష్యంగా పనిచేస్తున్నామని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ సేద్యం సాగు పెంపుపై వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరి బి.రాజశేఖర్, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫైయింగ్ అథారిటి ఛైర్మన్ శ్రావణ్ దత్ లతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలోని అంశాలను ఆయన ఏపీ సచివాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యంపై రైతుల ఆసక్తిని పెంచి వారికి లాభార్జన కలిగించటంతో పాటు పర్యావరణ హితానికి మన వంతు సహకారం అందించడం, అలాగే భూమి తల్లిని రసాయన ఎరువుల నుండి కాపాడటమే లక్ష్యంగా 2016లో అడుగులు వేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు, 20 లక్షల ఎకరాల్లో, 8168 గ్రామాల్లో నేచరల్ ఫార్మింగ్ చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. 2035 నాటికి 60 లక్షల మంది రైతులు, 20 లక్షల కుటుంబాలు ప్రకృతి సేద్యంలో భాగస్వామ్యం అయ్యేలా కృషి చేస్తున్నామన్నారు.

ఇప్పటి వరకు రూ.1560 కోట్లు ప్రకృతి సేద్యం పెంపుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించాయన్నారు. వీటిలో 1250 కోట్లు కేంద్ర ప్రభుత్వం, రూ.310 కోట్లు వివిధ సేవా దృక్పదం ఉన్న దాతలు సమకూర్చారని వివరించారు. ఇక రాబోయే 5 సంవత్సరాల్లో వ్యయం రూ.3800 కోట్లు గా అంచనా వేయడం జరిగిందన్నారు. 40 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం వైపు మళ్లేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి సేద్యం సాగును పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి రక్షణను ఇవ్వాలన్న దృక్పదంతో 202627 ఆర్థిక సంవత్సరానికి రూ.321 కోట్లను కేటాయించాలన్న ప్రతిపాదన చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.100 కోట్లు కేంద్రం విడుదల చేసిందన్నారు. క్యాబినెట్ ఆమోదం అనంతరం బ్యాలెన్స్ నిధులు రాష్ట్రానికి అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిధుల విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖను సైతం కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. ఇప్పటికే అందిన రూ.100 కోట్ల నిధులతో 9170 గ్రామ పంచాయితీల్లో కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫైడ్ ఛైర్మన్ దత్ నేషనల్ ఫార్మింగ్ సర్టిఫికెట్ తీసుకోవడంలో రైతులు మరింత చైతన్యం కావాలని పిలుపునిచ్చారని ఈ సందర్భంగా లంకా దినకర్ తెలిపారు. కావున ప్రకృతి సేద్యాన్ని చేస్తున్న రైతులు అందరూ సర్టిఫికేషన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకాశం డెయిరీని మళ్లీ పునఃపారంభించాలని వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరి బి.రాజశేఖర్‌ను కోరడం జరిగిందన్నారు. 2019-24 మధ్య గత ప్రభుత్వం అమూల్‌కు కట్టబెట్టాలని చూడటంతో మేము సమర్థవంతంగా అడ్డుకోవడం జరిగిందని చైర్మన్ లంకా దినకర్ ఈసందర్భంగా గుర్తుచేశారు.

# నాణ్యమైన వైద్యవిద్యకు పటిష్ట చర్యలు

### 2026-27 రెండో త్రైమాసికంలో బడ్జెట్ వినియోగంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష



**విజయవాడ.జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అతి కీలకమైన ప్రొఫెసర్ల పోస్టుల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉండడంతో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపును పరిశీలించాల్సిన అవసరం ఏర్పడిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జాతీయ వైద్య సంఘం (ఎన్ఎంసీ) ప్రమాణాల మేరకు ఒక ప్రొఫెసర్ పోస్టుకు మూడు పీజీ సీట్లను కేటాయించడం జరుగుతోంది. ప్రైవేటు వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు 70 సంవత్సరాలుగా ఉండడంతో ప్రొఫెసర్ల లభ్యత పెరిగి పీజీ సీట్లు ఎక్కువగా పొందడం జరుగుతోంది. రాష్ట్రంలోని 17ప్రభుత్వ వైద్య కళాశాలల్లో దాదాపు 800 ప్రొఫెసర్ల పోస్టులకుగాను 200 ఖాళీగా ఉంటుండడంతో దీని ప్రభావం వైద్య విద్య ప్రమాణాలపై పడడంతోపాటు పీజీ సీట్లను కోల్పోయే పరిస్థితి ఎదురవుతోంది. మరీ ముఖ్యంగా 16 సూపర్ స్పెషాల్టీ విభాగాల్లో 159 ప్రొఫెసర్ల పోస్టులకుగాను 106 (66శాతం) ఖాళీలు ఉండడంపై మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. నిబంధనల ప్రకారం పదోన్నతుల ద్వారా ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. వివిధ విభా గాల్లో పదోన్నతికి అర్హులైన వారు లేకపోవడంతో ఖాళీలు పేరుకుపోతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరిం చేందుకు ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపు అంశాన్ని ప్రభుత్వం పరిశీలించేందుకు సమగ్ర ప్రతిపాదనను రూపొందించాలని డాక్టర్ విష్ణువర్ధన్‌ను మంత్రి సత్య కుమార్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో 2026- 27 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో బడ్జెట్, కేంద్ర సాయం వినియోగ తీరుపై ఉన్నతాధికారులతో సమగ్రంగా మూడు గంటలకుపైగా మంత్రి సమీక్షించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు అతి కీలకమైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సవర్థులైన వైద్యుల అవసరం ఉన్నందున రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య విద్య అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశిం చారు.

గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అదనంగా 230 ఎంబీబీఎస్, 250 పీజీ సీట్లలో ప్రవేశాలు కల్పించినట్లు విశ్వవిద్యాలయం అధికారులు మంత్రికి తెలిపారు. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం 75శాతం హాజరు ఉన్న వైద్య విద్యార్థులు మాత్రమే వార్షిక పరీక్షలకు అర్హులని, ఈ విషయంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని మంత్రి స్పష్టంచేశారు. విద్యార్థుల హాజరు నమోదుకు ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరం మొత్తం వార్షిక బడ్జెట్ కేటాయింపు రూ.18,216 కోట్లు కాగా మొదటి త్రైమాసికం (ఏప్రిల్- జూన్)లో రూ. 4,130 కోట్ల వ్యయం (22.72 శాతం) జరిగినట్లు సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. ప్రతిపాదిత మొత్తం కేంద్ర సాయం రూ.2,308 కోట్లు కాగా జూన్ వరకు రూ.357 కోట్ల(15 శాతానికిపైగా )ను వినియోగించినట్లు అదికారులు తెలిపారు. మొత్తం వ్యయం సరళి కొంతమేరకు బాగానే ఉన్నా కేంద్ర సాయాన్ని తక్కువ మోతాదులో వాడుకోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకుగల కారణాలను ఆయన అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ స్మరణ్ రాజ్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువరన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్య, విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు



భూమి హక్కుదారులకు పట్టాదారు పుస్తకాలు పంపిణి చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జులై 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల్ని పరిష్కరించి, ప్రజలకు వారి ఆస్తిపై పక్కాగా హక్కు కల్పించే లక్ష్యంతో పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం రూరల్ మండలం గోకవరం గ్రామంలో 'మీ భూమి మీ హక్కు'కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు గతో కలిసి పాల్గొని రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. అనం తరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కష్టపడుతున్నా రన్నారు. గతంలో సర్వే రాళ్లపై, పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ రెడ్డి తన బొమ్మలేసుకున్నారన్నారు. గత ఐదేళ్ల రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్థం చేశారు. కూటమి వచ్చాక వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేసి. నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజల్ని కాపాడేలా చర్యలు తీసుకున్నామన్నారు.

బందరు నార్త్ మండలంలోని ఐదు గ్రామాల్లో సుమారు 1966 మందికి, సౌత్ మండలంలో నెలకుర్రులో 851 మంది మొత్తంగా 2817 మందికి చెందిన భూములు రీ సర్వే చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిం చామన్నారు. ప్రణాళికా బద్ధంగా మచిలీపట్నం నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## 29 గ్రామాల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ

### అమరావతి రైతు జెఎసి కీలక నిర్ణయం

**విజయవాడ,జులై9, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం, సీఆర్డీఏ అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చేం దుకు అమరావతి రైతు జేఏసీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి పరిధిలోని మొత్తం 29 గ్రామాల ప్రతినిధులతో ఒక ప్రత్యేక అభివృద్ధికమిటీని త్వరలోనే ఏర్పాటు చేయాలని జేఏసీ నేతలు తీర్మానించారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం విడివిడిగా సీఆర్డీఏ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, దీనివల్ల అసలైన రైతుల ఉమ్మడి సమస్యలు పక్కదారి పడుతున్నాయని జేఏసీ అభిప్రాయపడింది. అందుకే అందరి తరఫున మాట్లాడేలా ఒక అధికారిక కమిటీని తేవాలని నిర్ణయించింది.

# జీరుపాలెంలో భూపోరాటం

26యేళ్ల క్రితం మోసపూరితంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని డిమాండ్, రంగంలోకి దిగిన తహసీల్దార్, ఎస్ఐ

### న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించిన గ్రామస్థులు





**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జులై 9 ప్రభాతవార్త :** నాయకులమని చెప్పుకుంటూ 26 ఏళ్ల క్రితం ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారిపై శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండలంలో జీరుపాలేం, జగన్నాథపురం గ్రామస్థులు తిరుగుబాటు చేశారు. గ్రామస్తులను మోసం చేసి పొందిన అక్రమ పట్టాలను వెంటనే రద్దు చేసి, జీరుపాలేం పంచాయతీలో ఇళ్ల లేని నిరుపేదలున్నారని వారికి ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వివాదాస్పద భూముల వద్ద సుమారు 400 మంది గ్రామస్థులు గురువారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అసలు ఏం జరిగిందంటే గత 2000 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో, అప్పటి ఎచ్చెర్ల ఎమ్మెల్యే కావలి ప్రతిభాభారతి హయాంలో జీరుపాలేం పంచాయతీకి చెందిన 720 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను మంజూరు చేశారు. అయితే ఆ సమయంలో జీరుపాలేంలో మిగిలిన మరో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామంలో పెద్దలుగా చలామణి అవుతున్న ఐదుగురు వ్యక్తులు తమ పేర్లపై దొంగచాటుగా పట్టాలు చేయించుకున్నారు. నాడు నమ్మించి.. నేడు వంచించి అప్పట్లో దీనిపై గ్రామస్థులు సదరు పెద్దలను నిలదీయగా పట్టాలు మా పేరున ఉన్నప్పటికీ, ఈ భూమి గ్రామస్థులందరికీ చెందుతుంది అని నమ్మబలికారు. అమాయక గ్రామస్థులు వారి మాటలను నమ్మారు. కానీ, ఇటీవల ఆ 20 ఎకరాల భూమిని సదరు పట్టాదారులు సొంత లాభం కోసం చదును చేయడంతో అసలు రంగు బయటపడింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు వారి పనులను అడ్డుకున్నారు.

**ఉద్రిక్తంగా మారిన ఆందోళన - అధికారుల ఎంట్రీ:** తమకు జరిగిన అన్యాయంపై గురువారం గ్రామస్థులంతా ఏకమై సదరు వివాదాస్పద భూముల వద్ద భారీ ఆందోళన చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రణస్థలం తహసీల్దార్ ఎస్. కిరణ్‌కుమార్, ఎస్ఐ చిరంజీవి తమ సిబ్బందితో కలిసివెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామ పెద్దలునాడు దొంగచాటుగా పొందిన పట్టాలను వెంటనే రద్దు చేయాలని, గ్రామంలో ఇళ్లస్థలాలులేని అర్హులైన నిరుపేదలకు ఆ భూమిని ఇళ్లస్థలాలుకు కేటాయించాలని గ్రామస్థులంతా అధికారులను ముక్తకంఠంతో కోరారు.

**హామీతో సద్దుమణిగిన వివాదం:** గ్రామస్థుల విన తిని, వారి ఆవేదనను ఆలకించిన తహసీల్దార్, ఎస్ఐ స్పందిస్తూ ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, చట్టప్రకారం తగిన న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. అధికారుల నుంచి సానుకూల స్పందన రావడంతో గ్రామస్థులు తమ ఆందోళనను విరమించారు.

జాతీయ రహదారిపై విషాదం


## కారు ఢీకొని మహిళ మృతి, భర్తకు తీవ్రగాయాలు

**పూతలపట్టు, జులై 9 ప్రభాతవార్త:** చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిపై పి కొత్తకోట బస్టాండ్ సమీపంలో గురువారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోటుగనుమ గ్రామానికి చెందిన కృష్ణయ్య, లలితమ్మ దంపతులు తిరుపతి నుంచి వచ్చి పి కొత్తకోట వద్ద బస్సు ఉదయం 9:45 నిమిషాలకు దిగి జాతీయ రహదారి దాటుతుండగా వేగంగా వచ్చిన ఓ కారు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లలితమ్మ తీవ్ర గాయాలపాలై ఘటన స్థలంలోనే మృతి చెందారు. కృష్ణయ్యకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తిమ్మయ్య ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి సంబంధించిన వివ రాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బిసి గృహ విద్యుత్ వినియోగదారులకు శుభవార్త

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ పథకం కింద బిసి గృహ విద్యుత్ వినియోగదారులకు ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర సబ్సిడీకి అదనంగా రూ.20 వేల ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. నెలకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ వినియోగం కలిగిన 27.2 లక్షలమంది వెనుకబడిన వర్గాల వినియోగదారులకు వారికి ప్రయోజనం చేకూర్చనుంది. ఇందుకుగానూ రూ.5,445.7 కోట్లు వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

## గురువు సన్నిధిలో అక్షరాభ్యాసం, చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట: ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగిన సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 9 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురువు దక్షిణామూర్తి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయటం వారి భవిష్యత్తుకు బంగారు బాట అని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. దేవాదాయశాఖ ఆదేశాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు పట్టణంలోని చిన్నారులకు 'సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను' గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు. పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా తల్లిదండ్రులు తమ బిడ్డలను అక్షరాలు దిద్దించుటకు హాజరయ్యారు. సామూహిక అక్షరాభ్యాసం సందర్భగా ఆలయ ప్రధానార్చకులుడాక్టర్‌స్వామినాధన్ గురుకుల్ పూజలు నిర్వహించారు. చదువుల గురువు దక్షిణామూర్తి సన్నిధిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం తన పూర్వజన్మ సుకృతమన్నారు. విద్యారంభాన్ని దైవ సన్ని ధానంలో నిర్వహించటం మన భారతీయ సంస్కృతిలో విశిష్టమైన సంప్రదాయం అన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు ఇది మార్గద ర్శకం అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులచే ఆయన అక్షరాలు దిద్దించారు. తరువాత వారి తల్లిదండ్రులతో మమేకమయ్యారు.

**ప్రభుత్వ బడుల్లో చేర్పించండి:** ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో 16కాళ్ళమండపం వద్ద ఎంఎల్ఏ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం నిరుపేదల విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ బడుల్లోనే ఈ ఏడాది సత్ఫలితాలు వచ్చాయన్నారు. ఈ ఏడాది ప్రైవేటు నుంచి సుమారు లక్షమందికి పైగా ప్రభుత్వ బడుల్లో చేరటం ప్రతి తల్లిదండ్రి గుర్తించాలని పిలుపు నిచ్చారు. అర్హత కల్గిన ఉపాధ్యాయుల్ని నియమించాము. యూనిఫారం, పుస్తకాలు, బస్సు సదుపాయాలు కల్పించామన్నారు. కాబట్టి ప్రతి తల్లిదండ్రి తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ స్వామి అమ్మవార్ల ప్రసా దాలను అందించారు. వేదపండితులచే ప్రత్యేకా శీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు కోలా వైశాలి, కె.నాగరాజు, జి.గోపినాథ్, డిలక్ష్మమ్మ, శైలజలు పాల్గొన్నారు.

### విద్యుత్ సంస్థల్లో 62 సంవత్సరాల సర్వీస్ అమలుపై

## అధ్యయనానికి ఆరుగురు సభ్యుల కమిటీ

### 15రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఎపిపిసిసి సమావేశంలో నిర్ణయం

**విజయవాడ, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వుల అమలును ఎపి విద్యుత్ సంస్థల్లో పరిశీలించేందుకు ఆరుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ (ఎపిపిసిసి) నిర్ణయించింది. కమిటీ సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎపిపిసిసి చైర్మన్ కె. విజయానంద్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఎపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్, డిస్కంల సిఎండిలు శివశంకర్ లోతేటి, పృథ్వీతేజ్ ఇమ్మడి, ఎపి జెన్‌కో ఇన్‌చార్జ్ ఎండి, సిపిడిసిఎల్ సిఎండి పి. పుల్లారెడ్డితో పాటు సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. 62 సంవత్సరాల సర్వీస్ అమలు వల్ల విద్యుత్ సంస్థలపై, తద్వారా వినియగదారులపై పడే ఆర్థిక భారం, విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొనే పరిస్థితులు, ప్రధానంగా క్షేత్రస్థాయిలో లైన్‌మెన్‌లు ఎదుర్కొనే పరిస్థితులు, పరిపాలనా పరమైన అంశాలు తదితర విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు.

కమిటీ నివేదిక ఆధారంగా ఈ అంశంపై తదుపరి నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ కమిటీలో ఎపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్, ఎపి జెన్‌కో ఎండి, సిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, డిస్కంల సిఎండిలు శివశంకర్ లోతేటి, పృథ్వీతేజ్ ఇమ్మడి, లీగల్ అడ్వైజర్ శివారావు సభ్యులుగా వ్యవహరిస్తారు.

# జనసేన సైనికులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: డి.సిఎం పవన్



**విజయవాడ,జులై 9,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన సైనికులు బాధ్యతయుతంగా ప్రజా సమస్యలపై పనిచేయాలని ఏపీ డిప్యూటీ సీఎం, జెనసేన వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ అన్నారు.క్షేత్ర స్థాయి నుంచి పార్టీ నిర్మాణాత్మకంగా పనిచే యాలన్నారు.పార్టీ నిర్మాణాన్ని బలీయంగా నిలి పేందుకు అన్ని దళల్లో మనం తీసుకున్న కార్య వరణ పక్షపుదాంగా అమలు చేయాలన్నారు.సర్ ప్రక్రియకు మద్దతును ఇవ్వాలి మన ఓటర్ల వివరాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రత్యర్థులు కుట్రలు తిప్పి కొట్టాలన్నారు. కచ్చితమైన ఓటరును కాపాడుకోవాలన్నారు.పార్టీ నిర్మాణంతో పాటు,పదవుల పక్కాతో ఐక్యంగా వ్యవహరించా లాలన్నారు.నగరంలోని ఒక ప్రముఖ హోటల్ సభా ప్రాంగణంలో జనసేన పార్టీ కీలక సమా వేశం జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఏర్పాటైంది.ఈ సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజ రయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.ఈ సమావేశం ప్రారంభంలో . పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ మనలను లక్ష్యంగా చేసుకుని సాగే దుష్ప్ర చారాలను బలియమైన రీతిలో తిప్పికొట్టాల న్నారు. రావణ్ అంశంపై చట్టం వాస్తవాలను బట్టబయలు చేస్తుందన్నారు.యూట్యూబ్ ఛానళ్ల పేరుతో జర్నలిస్టులుగా చెప్పుకుని కొందరు, ఎవలిస్టులుగా మరికొందరు, కులమతాల సభల పేరిట ఇంకొందరు ఇటీవలి కాలంలో ఇష్టారా జ్యంగా మాట్లాడుతున్నారు. వారిపై కేసులు నమోదు చేస్తే భావప్రకటనపైనా, వాక్ స్వాతంత్ర్య హక్కు అనే వాదనల్ని తెరపైకి తెస్తున్నారు. ఇలాంటి వారిలో ఎక్కువమంది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతు న్నారు. ఇలాంటి చర్యలకు చట్టపరంగానే అడ్డుకోవటంతో పాటు వారి వాదనల్ని తిప్పికొ ట్టాలన్నారు, ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం ఇవ్వడంతో పాటు, పార్టీ శ్రేణులు ప్రజల్లో మరింత చురుగ్గా ఉండేలా కార్యాచరణ పవన్ నిర్దేశించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జనసేనాని పార్టీ వర్గాలను ఆదేశించారు. ఇం దులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు ప్రాంతాల్లో నిర్వహించనున్న జనగళం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా సమస్యలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీకి చెందిన ఒక మంత్రి, నలుగురు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరయ్యేలా కార్యచరణ ఉండాలన్నారు.జనగళంతో పాటు మరికొన్ని ప్రజా కార్యక్రమాల బాధ్యతలనూ పార్టీ నేతలకు సూచించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యక్రమాలపై పర్యవేక్షణ పెంచాలని దిశానిర్దేశం చేసారు. నియోజకవర్గాలలో సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి.. ఓట్లు మిస్ కాకుండా చూసేలా పవన్ సూచనలు చేసారు. ప్రజా సంక్షేమ పథకాలను విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్లాలన్నారు. గత రెండేళ్లలో పల్లె పండుగ వంటి కార్యక్రమాల ద్వారా రూ.16,695 కోట్ల ఉపాధి నిధులు వినియోగించామని. 7 వేల కి.మీ. సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500పశువుల నీటితొట్లెలు నిర్మించామన్నారు. స్వచ్ఛ గ్రామం, ఆరోగ్య గ్రామం లక్ష్య సాధన దిశగా పారిశుధ్య సేవలతో పరిశుభ్ర వాతావరణం అందించాం. పల్లె పండుగ విజయాలను స్ఫూర్తిగా కొనసాగిస్తూ రైతు పంట సకాలంలో మార్కెట్‌కు చేరుస్తున్నాం. లక్ష ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగుకు సంకల్పం చాం. 2025లో ఐదు జాతీయ పంచాయతీ అవార్డులు సాధించి దేశంలో రెండో స్థానంలో నిలిచామన్నారు.

## ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పనుల్లో ఏపికి రెండో ర్యాంకు

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పనుల్లో ఏపీకి రెండో ర్యాంకు లభించింది. రోడ్ల నాణ్యత విషయంలో ఏపీ మంచి ప్రమాణాలు పాటిస్తోందని కితాబు లభి చింది. నిరంతర సమీక్ష, క్షేత్రస్థాయిలో నాణ్యత పరిశీలన వల్ల ఏపీకీ ర్యాంకు దక్కింది. కొన్ని రోడ్ల నాణ్య తను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. వైఎస్సార్సీపీ హయాంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ 19వ ర్యాంకులో ఉంది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పనుల్లో ఏపీకి రెండో ర్యాంకు రావడం పట్ల "ఎక్స్" వేదికగా హర్షం వ్యక్తం చేసారు.అధికారులను అభినందించారు.

## 14 అసంపూర్తి వంతెనల వినియోగానికి నిధులు మంజూరు

**విజయవాడ,జులై 9,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకాలంగా అసంపూర్తిగా నిలిచిపోయిన 14 వంతెనలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీటి నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడానికి రూ.90.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు నిధుల విడుదలకు పరిపాలన ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## సమస్యలు పరిష్కారం కోసం 14న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**చిత్తూరు, జులై 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్ళ కాలం గడచిపోయినా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి నెరవేరలేదని ఫ్యాప్టో నాయకులు ధ్వజమెత్తారు. ఈ పరిస్థితుల్లో ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని నిర్ణయించి ఈ నెల 14వ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన, పికెటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో నేతలు పేర్కొన్నారు. చిత్తూరులోని జిల్లా ఎన్జీఓ భవనంలో గురువారం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎఫ్యాప్టో నాయకులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఫ్యాప్టో చైర్మన్ మణిగండన్, సెక్రటరీ జనరల్ ముక్తర్ అహ్మద్, నరోత్తమ్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, జగదీష్, చెంగల్రాయమందడి, చిట్టిబాబు, చలపతి, ముక్తా రహమత్, ఎస్పీ భాషా, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## 72 అడుగుల మట్టి మహా గణపతిని ఏర్పాటుకు భూమిపూజ

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 72 అడుగుల భారీ మట్టి మహా గణపతిని ఏర్పాటు చేసేందుకు భూమిపూజ నిర్వహించారు. దూండి గణేశ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ ఏడాది విజయవాడలో ప్రతిష్ఠించనున్న పర్యావరణహిత పంచముఖ మట్టి మహా గణపతి విగ్రహా నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విగ్రహా నమూనాను ఆవిష్కరించారు. భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణ కూడా కలిసి నడవాల్సిన అవసరం ఉందని ఎంపీ తెలిపారు.ప్రతి సంవత్సరంలాగే దూండి గణేశ సేవా సమితి ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి మహా గణపతి విగ్రహా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



## స్టాల్స్ సందర్శించిన ఎం.రాజేశ్వరి

**నెల్లూరు, జూలై 9, ప్రభాతవార్త-కలెక్టరేట్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఎం రాజేశ్వరి, వారి బృందం ఎన్ఆర్ఎల్ఎం కార్యక్ర మాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శనలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించి ప్రశంచారు. ప్రదర్శించిన ఉత్పత్తులు ఉదయగిరి ఉడెన్ కట్లరీ, చెక్కనగిషీలు, వాటి ప్యాకింగ్ అద్భుతంగా, ఉన్నాయని ప్రశంచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి. నాగరాజకుమారి, వివిధ రకాల మహిళా వ్యాపారవేత్తలు, డిఆర్డిఎ సిబ్బంది పాల్గొన్నారు.



## చిరువ్యాపారులకు విపిఆర్ ఆర్థిక చేయూత

### ఉచితంగా తోపుడు బండ్ల పంపిణీ

**కోవూరు (నెల్లూరు),జులై 9, ప్రభాతవార్త :** స్వశక్తితో జీవనం సాగించే ఒంటరి మహిళలు, వృద్ధ చిరువ్యాపారుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వీపీఆర్ ఫౌండేషన్ ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి చిరువ్యాపారాలు చేసుకుంటున్న ఒంటరి మహిళలు, వృద్ధులు ఉపాధి కోసం అద్దెకు తోపుడు బండ్లు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.

## 9 మండలాలకు 6వేల క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలు

### మిగిలిన మండలాల్లో కన్పించని సబ్సిడీ విత్తనాల జాడ

**చిత్తూరు, జులై 9 ప్రభాతవార్త:** రైతులకు ఖరీఫ్ పంటలు సాగు చేసుకోవడానికి సీజన్ ప్రారంభానికి ముందు పంపిణీ చేయాల్సిన సబ్సిడీ వేరుసెనగ విత్తనాల జాడ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలన్నర రోజులు గడుస్తున్నప్పటికీ కన్పించకపోవడంతో జిల్లా రైతాంగం సబ్సిడీ వేరుసెనగ విత్తనాల కోసం అల్లాడుతున్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో సైతం సాధారణ వర్షపాతం నమోదు అయి వుంటే జులై 15 నాటికి రైతులు వేరుసెనగ విత్తనాలను తమ పొలాల్లో విత్తి పూర్తి చేయాల్సివుంది. అయితే ఎల్‌నినో ప్రభావంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆశించిన వర్షపాతం నమోదు కాకపోవడంతో జులై నెలాఖరు నాటి వరకు వేరుసెనగ విత్తనాలను పొలాల్లో విత్తవచ్చునని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు భరోసా ఇస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు జిల్లాలోని వేరుసెనగ సాగు చేసే రైతులకు పంపిణీ చేయడానికి వ్యవసాయశాఖ 27,225 క్వింటాళ్ళ సబ్సిడీ విత్తనాలను కేటాయించింది. అయితే గత నెలన్నర రోజుల నుండి జిల్లాలోని కేవలం 9 మండలాలకు మాత్రమే 6 వేల క్వింటాళ్ళ సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు మాత్రమే వచ్చాయి. మిగిలిన మండలాల్లోని రైతులు సబ్సిడీ వేరుసెనగ విత్తనాల కోసం కష్టకష్టాలు పడుతున్నారు. అయితే ప్రభుత్వం కుప్పం, పలమనేరు మండలాల పరిధిలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లి, బైరెడ్డిపల్లి, వి.కోట, పలమనేరు మండలాలతో పాటు జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలోని ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం మండలాలకు మాత్రమే 6 వేల వేరుసెనగ సబ్సిడీ విత్తనాలను సరఫరా చేసింది. మిగిలిన మండలాల్లో ఇప్పటి వరకు సబ్సిడీ వేరుసెనగ విత్తనాల జాడ కన్పించడం లేదు.

## అన్న క్యాంటిన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్త :** అన్న క్యాంటిన్‌ను ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా ఆకస్మిక తనిఖీ చేసారు. విజయవాడ కృష్ణలంకలో ఉన్న క్యాంటిన్‌ను గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తనిఖీ చేసి క్యాంటిన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, భోజనం వడ్డించే విధానం, లబ్దిదారులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆహార నాణ్యత, రుచి పై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటిన్‌లలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలన్నారు. ఆహారం రుచికరంగా ఉండటంతోపాటు, నాణ్యత విషయంలో రాజీపడే ప్రశ్నేలేదన్నారు. రాష్ట్రప్రభుత్వం సామాన్య ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఈక్యాంటిన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గొల్లవానిగుంటలో రాష్ట్ర అంధుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**తిరుపతి క్రీడ, జూలై 9 ప్రభాతవార్త:** తిరుపతిలోని గొల్లవాని గుంటలో బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర బ్లైండ్ క్రికెట్ టోర్నమెంట్‌కు టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌తో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ బ్లైండ్ క్రికెట్ క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ జాతీయ పతాకాన్ని అంతర్జాతీయ వేదికలపై రెపరెపలాడిస్తున్న గొప్ప క్రీడాకారులని కొనియాడారు. గతంలో బ్లైండ్ క్రికెట్‌కు తగిన గుర్తింపు లేకపోయినా, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి, బ్లైండ్ క్రికెట్ సంఘం ప్రతినిధులు రవీంద్రబాబు, శరత్ బాబు తదితరులను అభినందిస్తూ, సాధారణ క్రికెటర్లకు ఇచ్చే గౌరవంతోనే బ్లైండ్ క్రికెటర్లను కూడా గౌరవించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ టోర్నమెంట్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 8 పురుషుల జట్లు నుండి 118 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. 12వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరుగుతున్న ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు దివ్యాంగ క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్లైండ్ క్రికెటర్ల ప్రతినిధులు, స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో దివ్యాంగులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో టికెట్ లేకుండా దర్శన సౌకర్యం ఉండేదని, అదే విధానాన్ని తిరిగి అమలు చేయాలని పనబాక లక్ష్మిని కోరగా, ఆమె దీనిపై సానుకూలంగా స్పందిస్తూ తిరిగి అమలులో తెచ్చేందుకు ప్రయత్నిస్తానని తెలియజేశారు.

రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా తిరుపతిని రాష్ట్రంలోనే ప్రముఖ క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు రవి నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏఎస్పి ఆర్ల శ్రీనివాస్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోటా వాసు, ఆంధ్రప్రదేశ్ బ్లైండ్ క్రికెటర్ అసోసియేషన్ సభ్యులు, తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శశిధర్, కోచులు, బ్లైండ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# విమాన సర్వీసులు పెంచాలి

### ఎడ్వయిజరీ కమిటీ ప్రతిపాదన



విమానాశ్రయ ఎడ్వయిజరీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న యంపి బాలశౌరి

## దుబాయ్, శ్రీలంకకు సర్వీసులు ఏర్పాటు చేయాలి

**గన్నవరం(కృష్ణా), జులై 9, ప్రభాతవార్త :** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశీయ, అంతర్జాతీయ విమానసర్వీసులు మరిన్ని ఏర్పాటు చేయాలని విమానాశ్రయ అడ్వయిజరీ కమిటీలో ప్రతిపాదించారు. గన్నవరం విమానాశ్రయ అడ్వయిజరీ కమిటీ సమావేశం గురువారం విమానాశ్రయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో చైర్మన్, బందరు యంపి వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కోచైర్మన్ విజయవాడ యంపి కేశినేని చిన్ని, వైస్‌చైర్మన్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌లు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈసందర్బంగా బాలశౌరి మాట్లాడుతూ నూతన టెర్మినల్ భవనం దసరానాటికి పూర్తిచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఇక్కడి నుండి సింగపూర్, షార్జాకు ఉన్న సర్వీసులకు అదనంగా శ్రీలంకకు నేరుగా విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కమీటిలో ప్రతిపాదించినట్లు తెలిపారు. దుబాయ్‌కి ఎమిరేట్స్ విమానసర్వీసు ప్రారంభం అయితే అమెరికా, యూరప్, ఆఫ్రికా దేశాలకు కనెక్టివిటీ ఉంటుందన్నారు. ఈవిషయాన్ని ఇప్పటికే కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్ళినట్లు బాలశౌరి వివరించారు. వారణాసి, ముంబాయి, కోల్‌కత్తా, కొచ్చిన్, గోవా, తదితర నగరాలకు ఇక్కడి నుండి విమాన సర్వీసులు ప్రారంభించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. గన్నవరం విమానాశ్రయం నుండి విజయవాడ పశ్చిమ బైపాస్‌కు ఏడు కిలోమీటర్ల మేర నాలుగలేన్ల రహదారి నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమవుతుందని యంపి తెలిపారు. కోచైర్మన్ కేశినేని చిన్ని మాట్లాడుతూ విమానాశ్రయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కమిటీలో చర్చించినట్లు తెలిపారు. ఇక్కడి నుండి కొచ్చిన్, అహ్మదాబాద్‌తోపాటు దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. వైస్‌చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణకు భూములు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించాలి ్స ఉందన్నారు. నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించినప్పటికీ ఇంకా కొందరు రైతులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నా రన్నారు. ఎమిరేట్స్ వంటి అంతర్జాతీయ విమానయాన సంస్థలు సర్వీసులు ప్రారంభిస్తే విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఉపయుక్తంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




**విజయవాడ, జులై 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల విద్య, వైద్యం ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖల మంత్రి డా.డోలా. శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం అమరావతి సచివాలయంలో విబిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు. ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమర్థవంతంగా పనిచేసే సంరక్షణ ఆర్థిక వ్యవస్థను రూపొందించడం అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా మంత్రి డా. స్వామి హాజరయ్యారు. ఈ వర్క్ షాప్‌లో... పేదరిక నిర్మూలన, ఆకలి లేని స్థితి, మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, తగిన పని మరియు ఆర్థిక వృద్ధి, అసమానతను తగ్గించడం, సుస్థిర నగరాలు మరియు సమాజాలు, శాంతి, న్యాయం మరియు బలమైన సంస్థలు, లక్ష్యాల సాధన కోసం భాగస్వామ్యం అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రజల విద్య, వైద్యం ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. పి 4 తో రాష్ట్రంలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. వీజీ బీ రామ్ జీ నుంచి యువతకు నైపుణ్య శిక్షణ వంటి వాటితో అందరికీ ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ కార్యాలయాల ద్వారా కౌసల్యం కార్యక్రమంతో గ్రామాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి నైపుణ్య శిక్షణ ఇచ్చిన అనంతరం వారికి వర్క్ ఫ్రాం హోం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. రాష్ట్రం అన్ని రంగాల్లో వృద్ధి సాధించాలి. వృద్ధులకు సైబర్ క్రైమ్స్ మోసాల పట్ల అవగాహన కల్పించాలి. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ వర్క్ షాప్ లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో హైటెన్షన్

### టిడిపి, వైసిపి నేతల చర్యలతో ఉద్రిక్తత

### మాజీ ఎంపీ గోరంట్ల, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి అరెస్ట్

**అనంతపురం క్రైమ్ జూలై 9 ప్రభాతవార్త:** నువ్వా.. నేనా.. అంటూ టిడిపి, వైసిపి నేతల ఆరోపణలు, ప్రత్యారోపణలతో అనంతపురం జిల్లా రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. ఎప్పుడు, ఏమి జరుగుతుందోనని నగరమంతా ఉత్కంఠతో అట్టుడికింది. మడకశిర తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాప్తాడు వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిల మధ్య బిగ్ వార్ జరుగుతోంది. ఇందులో భాగంగానే వైసీపీ నేత పై టీడీపీ నేత ఎమ్మెస్ రాజు అక్రమాస్తుల నిరూపణ కోసం గురువారం డెడ్ లైన్ విధించగా ఉదయం నుండి ఉద్రిక్తతకు దారి తీసింది. పూర్తి వివరాల మేరకు సుమారు పక్షం రోజులుగా ఒకరిపై ఒకరు చేసుకున్న ఘాటైన విమర్శలు, ప్రతి విమర్శలతో, పదునైన వ్యాఖ్యానాలు, మాటలు తూటాల్లా పేలాయి. మీడియా సమావేశాలే వేదికగా చేసుకున్న ఇరు పార్టీల నేతల మధ్య సాగిన ఆరోపణలు చివరకు వ్యక్తిగత దూషణల దాకా దారితీసింది. ఈ నేపథ్యంలో తొలుత కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తన అనుచరులతో సర్ మీటింగ్ కోసం ప్రత్యేక బస్సుల్లో అనంతపురం నగరానికి వస్తున్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య తో వైసిపి నాయకులు కార్యకర్తలు తమ బస్సులను అడ్డగించి తమపై దాడికి ప్రయత్నించారంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆ పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేశారు. ఇందుకు కౌంటర్ గా మరిసటి రోజే ప్రకాష్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. తాను తన వాహనంలో ప్రయాణిస్తుండగా బుక్కరాయ సముద్రం సమీపంలో సురేంద్రబాబు తన ఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కు సంబంధించిన టిప్పర్ తో తనను హత్య చేసేందుకు పెద్దగా కుట్ర పన్నారని, తన వాహన డ్రైవర్ చాకచక్యంతో కుట్ర నుండి తప్పించుకున్నామని ఘాటుగా ఆరోపించారు. ఎమ్మెస్ రాజు ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే అక్రమాస్తులు కూడగట్టారని, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు చేసారు. ఈ కుట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రొద్భలంతోనే ఇదంతా జరిగిందని విమర్శించారు. ఎందుకు స్పందించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ లు రీ కౌంటర్ ఇచ్చారు. జిల్లాలో ఈ వ్యవహారంతో శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు. నగరంలోని శ్రీ నగర్ కాలనీలో ఎమ్మెల్యే ఎమ్మెఎస్ రాజు ఇంటి వద్ద, అలాగే ఆ సమీపంలోనే వున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నివాసం వద్ద పోలీసు అధికారులు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మరో వైపు పోలీసులు ప్రకాష్ రెడ్డి నివాసంలో తనిఖీలు చేపట్టారు. మారణ ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముందుగానే ఏర్పాటు చేసుకున్న రాళ్ల కుప్పలను అక్కడి నుండి తొలగించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడే ఉన్న ప్రకాష్ రెడ్డి తండ్రి, కొందరు వైసిపి శ్రేణులు మహిళా నాయకురాళ్లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు అక్కడికి చేరడంతో పరిస్థితిని అదుపు చేయడం కోసం పోలీసులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని, అతన్ని కలిసేందుకు వచ్చిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను అరెస్టు చేశారు. పోలీసు సిబ్బంది ఇద్దరినీ బలవంతంగా పోలీసు జీపులు ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తుననినాదాలు చేస్తూ పోలీసులను అడ్డుకోవడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. ఉద్రిక్త పరిస్థితుల నడుమ అతి కష్టంపై పోలీసులు వాహనంలో ఎక్కించుకొని స్టేషన్ కు తరలించారు. దీంతో ఉదయం నుండి కొన్ని గంటలపాటు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. దీంతో పోలీసులు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు.

# విజయవాడలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను గురువారం ఉదయం విజయవాడ యంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్‌లు ప్రారంభించారు. విజయవాడలోని పడమట కోనేరు బసవయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 9వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్బంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనటం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు, యువత ప్రతిరోజూ గంటసేపైనా తమకిష్టమైన ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలలో పాల్గొనటం వల్ల పేరుప్రఖ్యాతులు వస్తాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగవసతి కల్పిస్తుం దన్నారు. క్రీడలలో రాణించి దేశానికి పేరుతీసు కు రావాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రం లోని వివిధ జిల్లాల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.



రాష్ట్రషస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవం సందర్బంగా క్రీడాకారులతో మాట్లాడుతున్న యంపి కేశినేని చిన్ని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ తదితరులు

10-07pg10_10-07pg10.qxd 09/Jul/26 11:57 PM Page 1



# జెయింట్ల జోరు.. క్వార్టర్ ఫైనల్ హోరు

ప్రపంచాన్ని ఊపేస్తున్న సాకర్ వరల్డ్ కప్ కీలక దశకు చేరుకుంది. లీగ్ దశలో పోటీపడ్డ 48 జట్లలో కేవలం 8 జట్లే మిగిలాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, రన్నరప్ ఫ్రాన్స్‌తో పాటు యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్, బెల్జియం, మొరాకో, నార్వే, ఇంగ్లాండ్ జట్లు క్వార్టర్ ఫైనల్ పోరుకు సిద్ధమయ్యాయి. ఫ్రాన్స్, మొరాకో మ్యాచ్‌తో కీలక దశ ఆరంభం కానుంది. 11న అర్ధరాత్రి స్పెయిన్‌తో బెల్జియం, 12 తెల్లవారుజామున నార్వేతో ఇంగ్లాండ్, 12 ఉదయం అర్జెంటీనాతో స్విట్జర్లాండ్ తలపడనున్నాయి




* కప్ వేటలో దిగ్గజాల ఢీ
* క్వార్టర్ ఫైనల్ కిక్‌ఆఫ్
* విజేతకే సెమీస్ టికెట్
* విజయం వైపు స్టార్స్ రన్
* మెస్సీ, ఎంబాపె, హాలాండ్ ఫైట్

(వార్త క్రీడా విభాగం)

సాకర్ ప్రపంచకప్ లీగ్ దశలో 48 జట్లు పోటీపడితే అందులో నుంచి 32 జట్లు రౌండ్ ఆఫ్ 32కు చేరాయి. అక్కడి నుంచి 16 జట్లు ప్రిక్వార్టర్స్‌కు చేరుకున్నాయి. ఇప్పుడు క్వార్టర్‌ఫైనల్లో 8జట్లు అమీతుమీకి సిద్ధమవుతున్నాయి.సాకర్ ప్రపంచకప్‌పై భారీ అంచనాలు పెట్టుకున్న పెద్ద జట్లలో చాలావరకు నిష్క్రమించాయి.జర్మనీ, పోర్చుగల్,నెదర్లాండ్స్, క్రొయేషియా జట్లు ప్రిక్వార్టర్స్‌లోనే ఆటను ముగించాయి.

డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన అర్జెంటీనా తమ స్థాయికి తగ్గట్లే వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఆ జట్టు స్టార్ ఆటగాడు లియోనల్ మెస్సీ 5 మ్యాచ్‌ల్లో 8 గోల్స్‌తో గోల్డెన్ బూట్ రేసులో దూసుకుపోతున్నాడు. 2022 ఫిఫా రన్నరప్ ఫ్రాన్స్ కూడా తమ స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శిస్తూ వస్తోంది. ముఖ్యంగా ఆ జట్టు యువ సంచలనం కైలియన్ ఎంబాపె 5మ్యాచ్‌ల్లో ఏడు గోల్స్‌తో మెస్సీకి సవాల్ విసురుతున్నాడు. నార్వే ఆటగాడు ఎర్లింగ్ హాలండ్, స్పెయిన్ ఆటగాడు లామినే యమాల్ తమ జట్ల విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. మరోవైపు స్పెయిన్, ఇంగ్లండ్‌తో పాటు బెల్జియం తమ స్థాయి ఆటతీరుతో క్వార్టర్స్‌లో అడుగుపెట్టాయి. ఇక ఎవరూ ఊహించని రీతిలో మొరాకో, నార్వే, స్విట్జర్లాండ్ కూడా ప్రిక్వార్టర్స్‌లో అదరగొట్టి క్వార్టర్స్‌లో ప్రవేశించాయి.

### ఫ్రాన్స్ వర్సెస్ మొరాకో

ఫ్రాన్స్- మొరాకో పోరుతో క్వార్టర్స్ సమరం ఆరంభం కానుంది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన ఫ్రాన్స్‌ను ఆపడం మొరాకోకు సవాలే. ఆడిన అయిదు మ్యాచ్‌ల్లోనూ ఫ్రాన్స్ విజయం సాధించింది. నాకౌట్ తొలి మ్యాచ్‌లో స్వీడన్‌ను చిత్తు చేసిన ఆ జట్టు.. జర్మనీని ఇంటిముఖం పట్టించిన పరాగ్వేపై ప్రిక్వార్టర్స్‌లో కాస్త కష్టపడి నెగ్గింది. ఇక మొరాకోను తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. గొప్ప ఫామ్‌లో ఉంది.తొలి నాకౌట్ మ్యాచ్‌లో బలమైన నెదర్లాండ్స్‌ను మట్టికరిపించిన మొరాకో.. తర్వాత కెనడాపై ఘనంగా గెలిచింది. ఏడు గోల్స్‌తో గోల్డెన్ బూట్ రేసులో మెస్సీతో పోటీ పడుతున్న ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు కిలియన్ ఎంబాపె క్వార్టర్స్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తాడన్నది ఆసక్తికరంగా మారింది.

### స్పెయిన్ వర్సెస్ బెల్జియం

బలమైన ఆటగాళ్లతో కూడిన ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. స్పెయిన్ ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు కట్టుదిట్టమైన రక్షణతో ఆకట్టుకోగా, బెల్జియం అమెరికాపై 4-1తో విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. స్పెయిన్ సమష్టి ఆటపై ఆధారపడుతుండగా, బెల్జియం జట్టు అటాకింగ్ గేమ్ మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది.

### నార్వే వర్సెస్ ఇంగ్లాండ్

ఎర్లింగ్ హాలండ్ నేతృత్వంలోని నార్వే, ఇంగ్లాండ్‌ను ఢీకొననుంది. స్టార్ స్ట్రైకర్ ఎర్లింగ్ హాలాండ్ అద్భుత ఫామ్‌తో నార్వే తొలిసారిగా ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకోగా.. జూడ్ బెల్లింగ్‌హామ్, హ్యారీ కేన్ నేతృత్వంలోని ఇంగ్లాండ్‌డ్ అనుభవాన్ని నమ్ముకుని బరిలోకి దిగుతోంది. బ్రెజిల్‌పై నార్వే సాధించిన విజయం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచగా, మెక్సికోపై ఇంగ్లండ్ విజయంతో నాకౌట్ దశలో తన బలాన్ని చాటుకుంది. హాలాండ్-కేన్ మధ్య గోల్స్ పోటీ మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారింది.

### అర్జెంటీనా వర్సెస్ స్విట్జర్లాండ్

లియోనెల్ మెస్సీ మ్యాజిక్‌తో అదరగొడుతున్న అర్జెంటీనా... స్విట్జర్లాండ్‌తో తలపడనుంది. ప్రిక్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించే దశనుంచి మూడో గోల్స్‌తో అదరగొట్టి ఈజిప్ట్‌పై 3-2 తేడాతో గెలుపుతో క్వార్టర్స్‌కు వచ్చింది. కొలంబియాను పెనాల్టీ షూటౌట్‌లో ఓడించి స్విట్జర్లాండ్ తొలిసారి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. స్విట్జర్లాండ్ కట్టుదిట్టమైన రక్షణతో ప్రత్యర్థికి గట్టి సవాల్ విసరాలని చూస్తోంది. ఈ మ్యాచ్ ఆసక్తి రేపుతోంది.



## వింబుల్డన్ ఫైనల్లో ముచోవా, నోస్కోవా

**లండన్, జులై 9:** వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్ ఆల్ చెక్ రిపబ్లిక్ పోరుగా మారింది. చెక్ రిపబ్లిక్ టెన్నిస్ స్టార్స్ కరోలినా ముచోవా, లిండా నోస్కోవా ఫైనల్లో ప్రవేశించారు. మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో ఏడోసీడ్ కోకో గాఫ్‌పై కరోలినా ముచోవా మూడు సెట్ల పోరులో చెమటోడ్చి నెగ్గగా, రెండో సెమీఫైనల్లో లిండా నోస్కోవా అలవోకగా మార్టా కోస్ట్యూక్‌పై గెలుపొందింది.

మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో ఏడో సీడ్, అమెరికా టీనేజ్ సంచలనం కోకో గాఫ్‌ను మూడు సెట్ల పోరులో ముచోవా ఓడించింది. తొలి సెట్‌ను ముచోవా రెండుసార్లు గాఫ్ సర్వీసును కొల్లగొట్టి 6-2తో అలవోకగా నెగ్గి శుభారంభం చేసింది. అయితే తొలిసారి వింబుల్డన్ సెమీఫైనల్ ఆడిన కోకోగాఫ్ ఆ వెంటనే పుంజుకుంది. బలమైన సర్వీసులతో విరుచుకుపడుతూ ఏస్‌లు సంధించింది. ముచోవా సర్వీసును మూడుసార్లు బ్రేక్ చేసి రెండో సెట్‌ను 6-1తో ముగించి సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే మూడో సెట్‌లో ఇరువురు కొదమ సింహాల్లా తలపడ్డారు.ఎవరి సర్వీసులు వారు నిలబెట్టుకోవడంతో సెట్ ట్రైబ్రేకర్ వరకు కొనసాగింది. రెండు సార్లు గేమ్ పాయింట్లను కాచుకుని ముచోవా చివరకు 12-10తో గెలుపొంది ఫైనల్ చేరింది. రెండో గ్రాండ్ స్లామ్ ఫైనల్ చేరడం ముచోవాకు ఇది రెండోసారి. కాగా ఇప్పటివరకు గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో క్వార్టర్ ఫైనల్ దాటని లిండా నోస్కోవా.. ఈ సారి ఏకంగా ఫైనల్ చేరింది. రెండో సెమీఫైనల్లో 12వ సీడ్ కోస్ట్యూక్‌పై వరుస సెట్లలో 6-4, 6-4తో అలవోకగా గెలుపొందింది.



## వైభవ్ మూడోసారీ

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్య వంశీ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు.మరోసారి తక్కువ రన్స్‌కే పరిమితమయ్యాడు. రెండో టీ20లాగే జోఫ్రా ఆర్చర్ షార్ట్ పిచ్ బంతికి వైభవ్ దొరికిపోయాడు. తొలి ఓవర్‌లో ఆర్చర్‌ను ఆచితూచి ఆడిన వైభవ్.. రెండో ఓవర్ వేసిన జోష్ టంగ్ బౌలింగ్‌లో వరుసగా ఫోర్, సిక్స్ బాది రిథమ్ అందుకున్నాడు. కానీ తర్వాత ఓవర్‌లో ఆర్చర్ వేసిన షార్ట్‌లెంగ్త్ బంతికి భారీ షాట్ ఆడబోయి వైభవ్ ఔటయ్యాడు. బంతి బ్యాట్ టాప్‌ఎడ్జ్ తీసుకుని గాల్లోకి లేవగా సామ్ కుర్రాన్ క్యాచ్ అందుకున్నాడు. దీంతో 10 బంతుల్లో ఒక ఫోర్, సిక్స్‌తో కేవలం 15 పరుగులు చేసి వైభవ్ ఔటయ్యాడు. వైభవ్ సూర్యవంశీ గత రెండు మ్యాచ్‌లలో 14, 13 పరుగులు నమోదు చేశాడు. మొత్తంగా తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో మొదటి మూడు మ్యాచ్‌లలో 42 పరుగులు చేశాడు.

## శ్రేయాస్ కెప్టెన్ ఇన్నింగ్స్



**బ్రిస్టల్, జులై 9:** అయిదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బ్రిస్టల్‌లో జరిగిన నాలుగో టీ20మ్యాచ్‌లోనూ టీమిండియా టాప్ ఆర్డర్ తడబడింది. ఓపెనర్లు అభిషేక్(16), వైభవ్(15), ఫస్ట్‌డౌన్ ఇషాన్ కిషన్(4) విఫలమైనా శ్రేయాస్ అయ్యర్(49 బంతుల్లో 80 నాటౌట్; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 158 రన్స్ చేయగలిగింది.టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 48 రన్స్‌కే 3 కీలక వికెట్లు కోల్పోయి మరోసారి తడబడింది. ఈ దశలో కెప్టెన్ శ్రేయాస్ సమయోచితంగా ఆడుతూ శివమ్ దూబే(22)తో కలిసి వంద మార్కు దాటించాడు. నాలుగో వికెట్‌కు 53 రన్స్ జోడించి ఆదుకున్నాడు.ఆ తర్వాత కూడా ఒక వైపు తిలక్ వర్మ(11), వాషింగ్టన్ సుందర్(5), అక్షర్ పటేల్(1) రూపంలో వికెట్లు పడుతున్నా... శ్రేయాస్ అయ్యర్ ధాటిగా ఆడుతూ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. చివరివరకు అజేయంగా నిలుస్తూ భారత్ స్కోరును 150 మార్కు దాటించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆర్చర్, జోష్ టాంగ్ చెరో రెండు వికెట్లు.. విల్ జాక్స్, అదిల్ రషీద్ చెరో వికెట్ పడగొట్టారు.

## విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతు

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి,జులై 9:** రెండు సెషన్లలో నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. గ్లోబల్ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, రూపాయి స్థిరత్వం, తొలి త్రైమాసిక ఫలితాల సీజన్‌పై సానుకూల అంచనాలు మార్కెట్‌కు ఊతమిచ్చాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 238.22పాయింట్లు పెరిగి 76,741.82వద్దముగిస్తే ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 80.75 పాయింట్లు లేదా 0.34 శాతం లాభపడి 23,962.80వద్ద స్థిరపడింది.దీంతో నిఫ్టీ 23,950 మార్క్‌ను అధిగమించింది. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో నిఫ్టీ 2.25 శాతం, సెన్సెక్స్ 2.28 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సూచీ 1.41 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.69 శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్‌లో కొనుగోళ్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది.

బీఎస్‌ఈలో 2,896షేర్లు లాభాల్లో ముగియగా, 1,342 షేర్లు మాత్రమే నష్టపోయాయి. 190 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. పీఎస్‌యూ బ్యాంకులు, కన్స్యూమర్ డ్యూరబుల్స్‌కు డిమాండ్ సెక్టార్ల వారీగా చూస్తే ప్రభుత్వ రంగ బ్యాంకులు, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లు మంచి లాభాలు నమోదు చేశాయి.ఐటీ,ఆటో రంగ షేర్లు మాత్రం ఒత్తిడిలో కొనసాగాయి. నిఫ్టీ లాభాలకు ప్రధానంగా సన్ ఫార్మాస్యూటికల్స్ 2.78, భారతి ఎయిర్‌టెల్ 2.49, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్0.83 శాతం చొప్పున మద్దతునిచ్చాయి. రూపాయి,కమోడిటీలువిదేశీ మారక ద్రవ్య మార్కెట్లో రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలహీనపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.41 వద్ద కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ డెలివరీ బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 44 సెంట్లు లేదా 0.56 శాతం పెరిగి 78.46 డాలర్లకు చేరుకుంది.

భారత 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ యీల్డ్ 6.75 శాతం వద్ద కొనసాగగా, ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 గోల్డ్ ఫ్యూచర్స్ 0.51శాతం పెరిగి 10గ్రాములకు రూ.1,44,449వద్ద ట్రేడయ్యాయి. టిసిఎస్ షేరు స్వల్పంగా 0.07శాతం లాభపడింది. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ షేరు 5.77శాతం క్షీణించింది.ప్రీమియర్ ఎనర్జీస్. ఫీనిక్స్ మిల్స్ షేరు 3.34శాతం లాభపడ్డాయి. ఇతర కంపెనీలుఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ నుంచి రూ.558.29 కోట్ల సౌర పీవీ మాడ్యూల్స్ సరఫరా ఆర్డర్ లభించడంతో ఇన్‌సొలేషన్ ఎనర్జీ షేరు 11.80 శాతం ఎగిసింది. ఈ అండ్ సీ గ్లోబల్ 2.47 శాతం పెరిగింది. డెలివరీ షేరు 2.67 శాతం లాభపడింది. యునో మిండా షేరు 2.22 శాతం పెరిగింది. సోలెక్స్ ఎనర్జీ 2.21 శాతం, రాజేష్ పవర్ సర్వీసెస్ 3.76 శాతం పెరిగింది. ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ 1.40 శాతం లాభపడింది. ఇక ఐపిఒల పరంగాచూస్తే కుసుమ్‌గర్ ఐపీఓకు మంచి స్పందన లభించింది.1.14 కోట్ల షేర్ల ఆఫర్‌కు 14.57 కోట్ల షేర్లకు బిడ్లు రావడంతో ఈ ఇష్యూ 12.71 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపీఓ జూలై 10న ముగియనుంది. ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.398 నుంచి రూ.419గా నిర్ణయించారు.లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా ఐపీఓకు మాత్రం మందగించిన స్పందన లభించింది.


2.55 కోట్ల షేర్ల ఆఫర్‌కు వ్యతిరేకంగా కేవలం 38.67 లక్షల షేర్లకు మాత్రమే బిడ్లు వచ్చాయి. దీంతో ఈ ఇష్యూ 0.15 రెట్లు మాత్రమే సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపీఓ జూలై 13న ముగియనుండగా, ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.203 నుంచి రూ.214గా నిర్ణయించారు.

## 98శాతం వెనక్కివచ్చిన రూ.2వేల కరెన్సీనోట్లు: ఆర్బీఐ

**ముంబయి,జులై 9:** దేశంలో చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో దాదాపు 98.47 శాతం వెనక్కి వచ్చినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) వెల్లడించింది. దాదాపు మూడేళ్ల క్రితం ఈ నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన ఆర్బీఐ, తాజాగా ప్రస్తుతపరిస్థితిపై గణాంకాలను విడుదల చేసింది.కరెన్సీ నిర్వహణలో భాగంగా 2023 మే 19న రూ.2000 నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో మార్కెట్‌లో మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఉన్నాయి. తాజా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి చెలామణిలో ఉన్న నోట్ల విలువ కేవలం రూ.5,451 కోట్లకు తగ్గిందని ఆర్బీఐ తెలిపింది. రూ.2000 నోట్లను మార్చుకునేందుకు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో ఇప్పటికీ సౌకర్యం అందుబాటులో ఉంది. నోట్లను ఉపసంహరించుకున్నప్పటికీ, అవి చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని (లీగల్ టెండర్) ఆర్బీఐ మరోసారి స్పష్టం చేసింది.





## టిసిఎస్ నికరలాభం రూ.13,349 కోట్లు

**ముంబయి,జులై 9:** దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ(టీసీఎస్) తొలి త్రైమాసికంలో నికర లాభం 4.6 శాతం పెరిగి రూ.13,349 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదేకాలంలో కంపెనీ రూ.12,760 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. కంపెనీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. తొలి త్రైమాసికంలో ఆదాయం 13.9 శాతం వృద్ధితో రూ.72,275 కోట్లకు చేరుకోగా, గత ఏడాది ఇదే కాలంలో అది రూ.63,437 కోట్లుగా ఉంది. వరుస త్రైమాసిక ప్రాతిపదికన ఆదాయం 2.2 శాతం పెరిగింది.స్థిరకరెన్సీ ప్రాతిపదికన ఆదాయం 0.4శాతం వృద్ధిని నమోదు చేసింది. టీసీఎస్ ఆదాయం అంచనాలను మించి నమోదవగా, నికర లాభం మాత్రం స్వల్పంగా అంచనాలకు దిగువన నిలిచింది. అంచనాల ప్రకారం కంపెనీ ఆదాయం రూ.71,862 కోట్లు, నికర లాభం రూ.13,394 కోట్లుగా ఉంటుందని భావించారు.ప్రపంచ ఆర్థికఅనిశ్చితులు,ఏఐ ప్రభావం కారణంగా ఈ త్రైమాసికం సవాళ్లతో కూడుకున్నప్పటికీ కంపెనీ పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని పేర్కొంటున్నారు. ఎస్‌కెఎఫ్ సంస్థతో 80 కోట్ల డాలర్ల మెగా ఒప్పందం, సర్వీస్‌నౌ తో బహుళ మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆర్డర్ బుక్ 9.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## రూ.12వేల కోట్ల టార్గెట్‌తో ఎస్‌బిఐ ఫండ్స్ ఐపీఓ

**ముంబయి,జులై 9:**ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ అనుబంధంగా ఉన్న ఎస్‌బిఐ ఫండ్స్ ఐపిఒకు వస్తోంది. జూలై 14 నుంచి సబ్‌స్క్రిప్షన్లు ప్రారంభం కానున్నాయి.రూ.11,693 కోట్ల విలువైన ఈ ఐపీఓకు కంపెనీ ఒక్కో షేరుకు రూ.545 నుంచి 574 వరకు ధరల శ్రేణిని నిర్ణయించింది. ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో జరగనుండగా, ముఖ విలువ రూ.1 గల గరిష్ఠంగా 20.37 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు.



2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది.ప్రైస్‌బ్యాండ్ గరిష్ఠ స్థాయి ప్రకారం కంపెనీ మార్కెట్ విలువ రూ.1.17 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉంది.ఎస్‌బీఐ వాటాదారులకు ప్రత్యేక కోటాఈ ఐపీఓలో అర్హత కలిగిన ఎస్‌బీఐ వాటాదారుల కోసం మొత్తం ఇష్యూలో సుమారు 1.306 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రత్యేకంగా కేటాయించారు. గరిష్ఠ ధర ప్రకారం ఈ రిజర్వేషన్ విలువ దాదాపు రూ.750కోట్లుగా ఉంటుంది.అయితే రిటైల్ ఇన్వెస్టర్లకు కొన్ని ఐపీఓల్లో ఇచ్చే విధంగా ఎస్‌బీఐ వాటాదారులకు ఎలాంటి ధర రాయితీ ఉండదు.వారు నిర్ణయించిన ప్రైస్ బ్యాండ్ పరిధిలోనే బిడ్ చేయాల్సి ఉంటుంది. అర్హత కలిగిన ఎస్‌బీఐ ఉద్యోగుల కోసం రూ.170 కోట్ల విలువైన షేర్లను రిజర్వ్ చేయగా,వారికి ఒక్కోషేరుపైరూ.54చొప్పున డిస్కౌంట్ అందించనున్నారు.ఎస్‌బీఐఫండ్స్ మేనేజ్‌మెంట్ ఉద్యోగుల కోసం 2,70,271 ఈక్విటీ షేర్లు,అర్హత కలిగిన ఎస్‌బీఐ ఉద్యోగుల కోసం సుమారు 29.9 లక్షల ఈక్విటీ షేర్లను ప్రత్యేకంగా కేటాయించారు.

## అధునాతన ఫీచర్లతో నిస్సాన్ టెక్టాన్



**ముంబయి,జులై 9:** మిడ్‌సైజ్ ఎస్‌యూవీ విభాగంలో పోటీని మరింత పెంచుతూ నిస్సాన్ భారత్‌లో టెక్టన్ కొత్త మోడల్ విడుదల చేసింది. 2023లో కిక్స్ నిలిపివేసిన తర్వాత నిస్సాన్ నుంచి వస్తున్న తొలి మిడ్‌సైజ్ ఎస్‌యూవీ ఇదే. మార్కెట్‌లో ఇప్పటికే ఉన్న ఎస్‌యువి మోడళ్లకు ఇది పోటీ ఇవ్వనుంది. టెక్టన్‌లో రెండు టర్బో పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్లు ఉన్నాయి. 1.0 లీటర్ ఇంజిన్ 100 బీహెచ్‌పీ శక్తి, 166 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనికి 6 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఇచ్చారు. లీటర్‌కు 19.4 కిలోమీటర్ల మైలేజ్ వస్తుందని కంపెనీ చెబుతోంది. 1.3లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 163 బీహెచ్‌పీ శక్తి, 280 ఎన్‌ఎం టార్క్‌ను అందిస్తుంది.ఈ వేరియంట్‌లో 6స్పీడ్ మాన్యువల్, డీసీటీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉన్నాయి. దీని మైలేజ్ లీటర్‌కు 18.5 కిలోమీటర్లుగా ప్రకటించింది. డిజైన్ పరంగా టెక్టన్‌కు బలమైన లుక్ ఇచ్చారు. ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, కనెక్టెడ్ డీఆర్‌ఎల్స్, 18 అంగుళాల అలాయ్ వీల్స్, కనెక్టెడ్ ఎల్‌ఈడీ టెయిల్‌ల్యాంప్‌లు ఆకట్టుకుంటాయి. లోపల 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను అందించారు.

## ఎంఎఫ్‌లోకి ఆనంద్‌రాఠీ వెల్త్

**ముంబై, జులై 9:** వెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆనంద్ రాఠీ వెల్త్ లిమిటెడ్ తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభంలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. అధిక ఆదాయం కారణంగా కంపెనీ లాభాలు దాదాపు 60శాతం పెరిగాయి.ఇదే సమయంలో, మ్యూచువల్ ఫండ్ వ్యాపారంలోకి ప్రవేశించేందుకు సెబీకి దరఖాస్తు చేయాలని నిర్ణయించింది. కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం మార్చి త్రైమాసికంలోని రూ.102 కోట్ల నుంచి జూన్ త్రైమాసికంలో రూ.163 కోట్లకు చేరి 59.7 శాతం పెరిగింది.

అదే కాలంలో మొత్తం ఆదాయం రూ.344 కోట్ల నుంచి రూ.422 కోట్లకు పెరిగి 22.6 శాతం వృద్ధిని ఆనంద్ రాఠీ వెల్త్ లిమిటెడ్ నమోదు చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14